అక్టోబర్ - 2021
DECCAN LAND, HYDERABAD
110
₹30

# దక్కన్ ల్యాండ్

సామాజిక రాజకీయ మాసపత్రిక





- అంతర్జాతీయ పట్టణీకరణ
- జద్దుర్ల జినశాసనం క్రీ.శ.1127
- ప్రాచీన సంస్కృతికి ప్రతిబింబం చేనేత
- ప్రకృతివరణంకు దారితీసిన పరిస్థితులు



# చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ

హైదరాబాద్ (Regd. 720/1982)

## బాలచెలిమి

పిల్లల వికాస పత్రిక

### తెలంగాణ బడి పిల్లల కథలు







పిల్లలకు అత్యంత ఆనందానిచ్చేది ఆట బొమ్మలు, కథల పుస్తకాలే. పాఠ్యపుస్తకాలు అందించే జ్ఞానానికి సమాంతరంగా మరెంతో లోకజ్ఞానాన్ని అందించేది బాల సాహిత్యమే. పుస్తకాలు పిల్లల ఆలోచనా నైపుణ్యాలను పెంచుతాయి. వారి ఊహలకు ప్రాణం పోస్తాయి. వారిలో సృజనాత్మకతను పెంచుతాయి. చరిత్ర, సంస్కృతి, కళలు, సైన్స్, మానవ స్వభావాలు, జంతు స్వభావాలు, ఆరోగ్య సంబంధిత అంశాలు – ఒకటేమిటి ప్రాథమిక విజ్ఞానఖని బాలసాహిత్యం. పిల్లలలో నైతికతను, ఆధ్యాత్మికతను, సక్రమమైన ప్రవర్తనను, మంచి చెడుల అవగాహనను పెంచే బాధ్యతను బాల సాహిత్యమే నెరవేర్చగలదు.

ఇవి అచ్చంగా మన పిల్లలు రాసిన కథలు, స్వచ్ఛమైన కథలు. **'చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ'** తెలంగాణలోని ఉమ్మడి 10 జిల్లాల **"బడి పిల్లల కథలు"** సంకలనాలుగా అందమైన బొమ్మలతో వెలువరించింది.







10 పుస్తకాల సెట్ ధర రూ. 330 • తగ్గింపు ధర రూ. 300







**ప్రతులకు**

అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు.
మరియు
'భూపతి సదన్' 3-6-716,
స్ట్రీట్ నెం. 12,
హిమాయత్‌నగర్,
హైదరాబాద్-500029
ఫోన్ : 9030 6262 88

*email: edit.chelimi@gmail.com*
*website : www.balachelimi.com*













## చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రచురించిన ఇతర పుస్తకాలు






## హుమాయూన్ సమాధి

హుమాయూన్ సమాధి ఢిల్లీ మొఘల్ నిర్మాణానికి పర్యాయ పదంగా మారిన గొప్ప రాజవంశ సమాధులలో మొదటిది. ఇది ఢిల్లీలోని తూర్పు నిజాముద్దీన్ ప్రాంతంలో ఉంది. తాజ్ మహల్ నిర్మాణానికి ముందు ఇదే భారతదేశంలోని అత్యున్నత స్థాయి కట్టడం. ఈ సమాధి 27.04 హెక్టార్లలో ఉంది. హుమయూన్ సమాధి 1560లో వారి మరణాంతరం, అతని భార్య హమీదా బేగం ఆదేశానుసారం నిర్మాణం జరిగింది. హుమయూన్ కుమారుడు గొప్ప చక్రవర్తి అక్బర్ యొక్క పోషకత్వంతో, పెర్షియన్, భారతీయ హస్తకళాకారులు ఇస్లామిక్ ప్రపంచంలో ఇంతకు ముందు నిర్మించిన సమాధి కంటే చాలా గొప్పగా, తోట-సమాధిని నిర్మించడానికి కలిసి పనిచేశారు. 1562లో నిర్మాణపు పనులు ప్రారంభమయ్యాయి. దీని ఆర్కిటెక్ట్ సయ్యద్ ముహమ్మద్ ఇబ్న్ మిరాక్ గియాసుద్దీన్, తండ్రి మీరక్ గియాసుద్దీన్. వీరిని 'ఇరాక్' నుండి రప్పించారు.

TELANGANA
RESOURCE CENTRE

"**CHANDRAM**" 3-6-712/2, St.No. 12, Himayatnagar, Hyderabad - 500 029.
Fax: 040-27635644Mobile: 9030626288
E-mail: desk.deccan@gmail.com    website : www.deccanland.com







## లైబ్రరీలో దాచుకోదగిన పత్రిక

దక్కన్‌ల్యాండ్ పత్రిక అద్భుతంగా ఉంది. మీరు అందించే వ్యాసాలు చాలా విలువైనవి. లైబ్రరీలో దాచుకోదగిన పత్రిక. నా వ్యక్తిగత కారణాల వల్ల అన్ని వ్యాసాలు చదవలేక పోయాను. ప్రకృతి గురించి, వారసత్వ సంపద గురించి మీరు అందిస్తున్న సమాచారం భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయోగకరమైనది. వాటిని కాపాడేందుకు చేస్తున్న మీ ప్రయత్నాలకు ధన్యవాదాలు

– **ఉపేంద్ర అప్పరసు, ఫిల్మ్, (బి.అజిత్‌నాగ్ అసోసియేట్)**

❖ ❖ ❖

## నిబద్ధతతో వస్తున్న దక్కన్‌ల్యాండ్

దక్కన్‌ల్యాండ్ పత్రిక అత్యంత స్వాగతించదగినది. చాలా పత్రికలు, న్యూస్ పేపర్లు మందకొడిగా ఉన్నాయి. అటువంటి సమయంలో దక్కన్‌ల్యాండ్ పత్రిక ప్రతి నెల చివరి రోజున సాఫ్ట్ వెర్షన్‌లో మరియు మొదటి వారంలో హార్డ్ వెర్షన్‌తో చేతిలో ఉంటుంది. పత్రికలలో ఒక కొత్త డాన్‌లాగా ఉంటుంది. ఇది మీయొక్క నిబద్ధత మరియు మీ సిబ్బంది ప్రయత్నాలను తెలుపుతుంది.

– **డా. జి. లచ్చయ్య,**
**విశ్రాంత ప్రధానోపాధ్యాయులు**

❖ ❖ ❖

## దళితజాతికి దారిదీపం

75 ఏండ్ల స్వాతంత్ర్య భారతంలో ఏ ప్రధాని, ఏ ముఖ్యమంత్రి, ఏ రాజకీయ పార్టీకి రాని ఆలోచన తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వచ్చి 'దళిత బంధు' పథకాన్ని ప్రవేశపెట్టారు. దళిత కుటుంబాలకు 10 లక్షల చొప్పున ఆర్థిక మద్దతును ఇస్తున్న కేసీఆర్ సార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. దళితులు ఈ ఆర్థిక మద్దతుతో స్వయం ఉపాధి పొంది ఆర్థిక స్వాతంత్ర్యంతో, ఆత్మగౌరవంతో నిలబడగలరు. ఈ పథకం నిరుపేద దళితుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుంది. ఈ పథకం యొక్క సమగ్ర సమాచారాన్ని అందించిన రచయిత కట్టా ప్రభాకర్‌కు మంరియు దక్కన్‌ల్యాండ్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు.

– **కృపాకర్ మాదిగ, హుజూరాబాద్**

❖ ❖ ❖

## దక్కన్ ల్యాండ్‌కు ధన్యవాదాలు

సంపాదకులు వేదకుమార్‌గారు దక్కన్ ల్యాండ్ పత్రికలో అనేక విలువైన వ్యాసాలు ప్రచురిస్తున్నారు. మంగారి రాజేందర్ వ్యాసంలో తెల్పినట్లు కోర్టు తీర్పుల్లో ఉర్దూ కవితా చరణాలు ఉదహరించడం అభిలషణీయమే. తెలుగు కవిత్వం కూడా కోర్టు తీర్పుల్లో చేరితే మరింత సంతోషంగా ఉంటుంది. అటువంటి రోజులు వస్తాయని ఆశిద్దాం. దక్కన్ ల్యాండ్ పత్రికను ప్రతి నెల క్రమం తప్పకుండా ప్రచురిస్తున్నందుకు నిజంగా ధన్యవాదాలు. తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాలపై అవగాహన కల్పించడానికి వేదకుమార్ గారు గతంలో అనేక సమావేశాలు నిర్వహించారు. ఈ ప్రాంత ప్రజల ప్రాథమిక, మానవ హక్కులను కాపాడడానికి వారు నిజమైన హీరోలాగా పనిచేస్తున్నారు. పర్యావరణం, వారసత్వ కట్టడాలు, చెరువుల గురించి టీఆర్‌సీ వేదికమీద అనేక చర్చలు, సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు.

– **దామోదర్ రెడ్డి,**

❖ ❖ ❖

## విలువైన వ్యాసాలు

అంతరించి పోతున్న చేతి వృత్తులను ప్రతినెల తెలియజేస్తున్న దక్కన్‌ల్యాండ్ పత్రికకు ధన్యవాదాలు. ఈ మాసం 'కళతప్పుతున్న కంసాలి బతుకులు'తో స్వర్ణకారుల చరిత్ర, వారి ఆర్థిక స్థితిగతులపై సమగ్ర సమాచారం అందించినందుకు కృతజ్ఞతలు. పంచ వృత్తులు (మను–కమ్మరి, మయ–వడ్రంగి, త్వష్ట–కంచరి, శిల్పి–శిల్పకార, విశ్వజ్ఞ–స్వర్ణకార) వారు గ్రామంలో ఒక స్థలంలో ఈ ఐదు వృత్తులనూ చేస్తూ గ్రామానికి కావల్సిన వస్తువులను సమకూర్చేవారు. ఆ స్థలాన్నే విశ్వకర్మశాల అని ఆ రోజుల్లో వ్యవహరించే వాళ్ళు. క్రమేణా ఆ పేరు కాస్తా 'కర్మశాల'గా మారి, 'కమశాల'గా మారి, 'కంసాల'కులం పేరుగా, ఆ కులంలో పుట్టిన వారిని 'కంసాలి'గా పిలవడం జరిగింది. ఇలా ఎన్నో మాకు తెలియని విషయాలు తెలియచేసిన దక్కన్ ల్యాండ్ పత్రికకు ప్రత్యేక ధన్యవాదాలు.

– **వేణుకుమార్, స్వర్ణకారుడు, అల్వాల్** ద

## పరిశోధకులకు శుభవార్త

### దక్కన్ ల్యాండ్‌కు ISSN ఆమోదం

**దక్కన్ ల్యాండ్ మాసపత్రిక** ISSN (International Standard Serial Number) **ఆమోదం పొందినదని తెలియజేయడానికి సంతోషిస్తున్నాం. మా** ISSN **2581-3188. ప్రముఖ, ఔత్సాహిక, పరిశోధకులు తమ పరిశోధనాత్మక, విశ్లేషణాత్మక రచనలను ప్రచురింప జేసి వినియోగించుకోవడం ద్వారా ప్రాచుర్యం చేసుకోవడానికి ఈ సదవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరుతున్నాం.**

**రచయితలు తమ రచనలను పంపవలసిన చిరునామా :**
**"చంద్రం"** 3-6-712/2, St.No. 12, Himayatnagar,
Hyderabad - 500 029 Telangana.
**సంప్రదించవల్సిన ఆఫీస్ ఫోన్ : 9030626288**
E-mail: desk.deccan@gmail.com
website: www.deccanland.com

– **ఎడిటర్**

ISSN 2581-3188

విషయసూచిక


# దక్కన్ ల్యాండ్

సామాజిక, రాజకీయ మాసపత్రిక

సంపుటి: 10 సంచిక: 2 పేజీలు: 60

అక్టోబర్ - 2021



సంపాదకులు

**మణికొండ వేదకుమార్**

9848044713

editordeccan@gmail.com

సహాయ సంపాదకులు

**కట్టా ప్రభాకర్**

సర్క్యులేషన్

**హెచ్. మోహన్‌లాల్**

వాణిజ్య ప్రకటనలు

**సయ్యద్ ఖైజర్ భాష**

9030626288

ఫొటోగ్రాఫర్

**టి.స్వామి**

8374995555

కవర్‌పేజీ

**హుమాయూన్ సమాధి**

layout & composing @

CHARITHA IMPRESSIONS

printed @ DECCAN PRESS

ఆజామాబాద్, హైదరాబాద్-500 020.

కార్యాలయ చిరునామా

TELANGANA RESOURCE CENTRE

DECCAN LAND

"CHANDRAM" 3-6-712/2, St.No. 12,

Himayatnagar, Hyderabad - 500 029

TELANGANA

Mobile: 9030626288

Fax: 040-27635644

E-mail: desk.deccan@gmail.com

website : www.deccanland.com



**కృతజ్ఞతలు**

దక్కన్ ల్యాండ్ మాసపత్రికకు సలహాలు, సూచనలు అందించిన వివిధ రంగాల నిపుణులకు మా కృతజ్ఞతలు.


# లోపలి పేజీల్లో...




చిందుల ఎల్లమ్మ ........ వి. పద్మ ........ 6

'ఆరోగ్యదాయ నగరం'....... (ఎడిటోరియల్) ........ ఎం. వేదకుమార్ ........ 7

కాంటెస్ట్ పోటీలో భూదాన్ పోచంపల్లి ........ దక్కన్ న్యూస్ ........ 9

తారే జమీన్ పర్ 'ఇరామ్ మంజిల్' ........ పరవస్తు లోకేశ్వర్ ........ 11

జడ్డర్ల జినశాసనం (క్రీ.శ.1127)........ ఈమని శివనాగిరెడ్డి ........ 13

పిట్ట కొంచెం - కూత ఘనం @ డ్రోన్ టెక్నాలజీ ........ పుట్టా పెద్ద ఓబులేసు ........ 16

హుమాయూన్ సమాధి ........ సువేగా ........ 20

అంతర్జాతీయ పట్టణీకరణ ........ ఎన్.కె. పటేల్ ........ 27

ప్రాచీన సంస్కృతికి ప్రతిబింబం చేనేత ........ సువేగా ........ 35

పిల్లలు పుట్టలేదని చెట్లను పెంచుకుంది ........ డెస్క్ ........ 39

తప్పెటగుళ్ళు - నీలబోను సత్యం ........ తెల్లారి గిరీశం ........ 41

కొలిపాక తీర్థం భాగ్యనగరమా, శాపగ్రస్త పురమా? ........ శ్రీరామోజు హరగోపాల్ ........ 43

కేసులు నిలవాలని పెట్టరు ........ మంగారి రాజేందర్ (జింబో) ........ 47

ప్రకృతివరణంకు దారితీసిన పరిస్థితులు ........ డా॥ లచ్చయ్య గాండ్ల ........ 49

సిరి ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం ........ డా॥ ఖాదర్‌వలి ........ 53

నిర్ణయం (కథ) ........ బాలచెలిమి ........ 57


'దక్కన్ ల్యాండ్'లో అచ్చవుతున్న రచనలలో వ్యక్తమవుతున్న అభిప్రాయాలన్నింటితో సంపాదకులకు ఏకీభావం ఉండాల్సిన అవసరం లేదు. 'దక్కన్ ల్యాండ్'ను పర్యావరణ, వారసత్వ సంపద, జీవవైవిధ్య అభిప్రాయ వేదికగా, రాజకీయార్థిక, సామాజిక విశ్లేషణావేదికగా తీర్చిదిద్దాలన్నదే మా సంకల్పం. అందుకు అనుగుణంగానే అన్ని రకాల అభిప్రాయాలకు, భిన్నాభిప్రాయాలకూ స్థానం కల్పించాలన్నది మా ఉద్దేశం. వివిధ రంగాల్లో నిపుణుల రచనలను అందించడం ద్వారా ఆయా అంశాలపై, పరిష్కార మార్గాలపై పాఠకుల్లో అవగాహన పెంపొందించడమే **'దక్కన్ ల్యాండ్'** లక్ష్యం.

# చిందుల ఎల్లమ్మ

శ్రమ నుంచి పుట్టిన ఏ కళారూపమైనా మట్టి పరిమళాలు వెదజల్లుతుంది. అణచివేతకు గురైన సామాజిక వర్గాల జీవితాల నుంచి జనించే కళారూపాలేవైనా శ్రమను మరిపించేలా చేస్తాయి. ఇలాంటి కళారూపాలు ఎన్ని ఒడిదుడుకుల సునామీలొచ్చినా తట్టుకుని నిలబడతాయి. పునాదిలో మార్పు రానంతకాలం, శ్రమజీవుల జీవితాల్లో వెలుగులు పరుచుకోనంత కాలం అలాంటి కళలు సజీవంగానే ఉంటాయి. అలా సజీవంగా ఉన్న కళారూపాల్లో 'చిందు భాగవతం' కూడా ఒకటి.

ఇన్ని సంవత్సరాలుగా ఒక కళారూపం స్థిరపడటాన్ని చూస్తే అది సామాజిక, సాంస్కృతిక జీవితంలో వేళ్లూనుకున్న విషయాన్ని గమనిస్తే ఆ కళారూపానికి సమాజంలో వివిధ కులాల, వర్గాల ప్రజల ఆమోదం ఉందని అర్థం.



చారిత్రకంగా చూస్తే 'చిందు' అనేది తొలినాళ్లలో ఒక సంబురం, పండుగ.'చిందు' అనే పేరు ఈ అర్థాన్నే వ్యక్తం చేస్తుంది. చిందులేయడం అనే వ్యక్తీకరణ అనాదిగా వ్యవహారంలో ఉంది. అది సంతోషంగా ఉన్నప్పుడు మనిషి చేసే క్రియ చిందుతొక్కడం మనిషి హావభావాల వ్యక్తీకరణ. అంతేకాదు.. మనిషి దేహభాష కూడా.

పంట కోతల సమయంలో వంటను ఇంటికి తెచ్చుకుంటున్న సంబురంలో ఆ శ్రమజీవులంతా కలిసి ఆడతారు, పాడతారు. ఈ రకమైన పండుగ వేడుక ప్రతీ నాగరికతలో, ప్రతీ సముదాయంలో ఉంటుంది. బహుశ 'చిందు'కు అక్కడే ఒక వ్యవస్థీకృత రూపం ఏర్పడి అది కొనసాగడానికి ప్రాతిపదిక ఏర్పడి ఉంటుంది. ప్రాతిపదికలు, పునాది అంశాలు ఏం ఉన్నా, ఏమైనా చిందు భాగవతం పల్లె నుంచి ప్రపంచానికి ఎదగడానికి మాత్రం చిందుల ఎల్లమ్మ కృషి ఎనలేనిది. ఈ కృషి వెనుక వ్యక్తిగత జీవితాన్నే ఫణంగా పెట్టిన వైనమిది.

గత్తరొస్తే ఊర్లకు ఊర్లే గడగడలాడిపోయేవి. అలాంటి గత్తరొచ్చిన కాలంలో ఊరిడిసి పోయి, తిరిగి వచ్చేటప్పుడు పుట్టి, బతికిబట్ట కట్టిన సంతానంలో ఎల్లమ్మ రెండోది. ఆదిలాబాద్ జిల్లా బాసరలో జన్మించిన చిందుల ఎల్లమ్మ అసలు పేరు సరస్వతి, ఎల్లమ్మ నాలుగో యేట ఆమె తండ్రికి చూపుపోయింది. అప్పుడే మొక్కుల్లో భాగంగా సరస్వతికి ఎల్లమ్మగా నామకరణం చేసి జోగిణిగా మార్చారు. అప్పటి నుంచి పులింట్లో సరస్వతి కాస్త ఎల్లమ్మగా మారింది.

నాలుగేళ్ల వయసులో ముఖానికి రంగు అద్దుకుంది ఎల్లమ్మ. తొలిసారి బాలకృష్ణ వేషం వేసింది. తెరవెనుక ఉన్నవాళ్లు పాటపాడితే తెరముందు ఎల్లమ్మను వదిలి ఆడమని ప్రోత్సహించేవారు. అలా అభినయంలో అడుగులేయడం మొదలైంది. నాలుగేళ్లలోనే ప్రావీణ్యత సాధించింది. ఆ తరువాతి కాలంలో రంభ వేషం వేసింది.

'మీ కాలు పడితే మంచిదంత, సల్లదనమంట. మీరొచ్చి బాగోతం ఆడితే అనపడ్తదట. పంటలు పండుతాయట. సిందులోల్లూ మీరు రావాలె' అని పిలుచుకునే సామాజిక స్థితి ఆ రోజుల్లో ఉండేది. నిజామాబాద్ జిల్లాలోని మద్నూరు, దెగ్లూరు నుంచి మహారాష్ట్ర దాకా వెళ్లి ప్రదర్శనలు ఇచ్చేవారు. ఇలా ఎప్పుడంటే అప్పుడే, ఎక్కడంటే అక్కడికి తిరుగుతూ బాగోతాలు ఆడుతుండేవారు. 'యాడ వానాకాలం వస్తే అన్నే ఉంటుంటిమి. యా ఎవరు సస్తే ఆన్నే బొందపెడుతుంటిమి. ఎవరికైనా లగ్గం కరారైతే ఆన్నే చేస్తుంటిమి. గోసనాయినా, మా సిందోల్ల బతుకులు' అని ఎల్లమ్మ వాపోయిన సందర్భాలెన్నో.

ఇన్ని ప్రతికూల పరిస్థితుల నడుమ కూడా చిందుబాగోతం బతుకుదెరువే కాదు, ఒక సామాజిక వర్గ జీవిత చిత్రమని, దాన్ని కాపాడాలని చివరికంటా తపన పడిన చిందుల ఎల్లమ్మకు తన 15వ యేట మేనత్త కొడుకు సైదులుతో వివాహం జరిగింది. కానీ నిరంతరం ప్రదర్శనల్లోనే తలమునకలుగా ఉండే ఎల్లమ్మ జీవిత సహచరుడికి సరైన సమయాన్ని మానసికంగానూ, శారీరకంగానూ అంత దగ్గర కాలేకపోతున్నానని మథనపడింది. అతనికి కావాల్సిన అవసరాల్ని తీర్చలేకపుతున్నానని దిగులుపడింది. కానీ వైవాహిక జీవితం కన్నా చిందు కళమీదే ధ్యాస ఎక్కువ కలిగిన ఎల్లమ్మ చాలా పెద్ద మనసే చేసుకున్నారు. మనువాడిని మగడికి చెల్లి రామవ్వనిచ్చి మారు మనువు చేసింది. అప్పటికీ 20, 22 ఏళ్ల ప్రాయం ఎల్లమ్మది. ఇక చిందు బాగోతమే తన లోకమనుకుంది. బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం ఇలా జీవితంలోని దశలన్నీ చిందు ప్రదర్శనలతోనే దాటేసింది. భర్త, చెల్లెలు, అన్నలతో ఆమె కుటుంబం సంతోషంగా ఉన్నారు. ఏ అరమరికలు లేకుండా గడిపారు. ఆ తరువాత కాలంలో భర్త సైదులు తనను 'అమ్మా'

(మిగతా 8వ పేజీలో)

# 'ఆరోగ్యదాయ నగరం' భావన పట్టణ ప్రణాళికారచనలో కీలకం..




ఎప్పటికప్పుడు మానవాళిని విపత్తులు చట్టుముడుతూనే వుంటాయి. వాటిని ఎదుర్కోవడానికి మార్గాలు అన్వేషించడమూ, నివారించుకోవడమూ అంతే సహజం. ఇప్పుడు కరోనా అనే మహమ్మారినే కాక తద్వారా ఏర్పడిన అనేక ఒత్తిళ్లను తట్టుకొని నిలబడాల్సి వస్తుంది. వీటిని అధిగమించడానికి దీర్ఘకాలిక ప్రణాళికలు అవసరం. ఈ విపత్తులకూ, అమలు చేస్తున్న, చేయబోతున్న ప్రణాళికలకు విడదీయరాని సంబంధం ఉంటుంది. ముఖ్యంగా నగరాలు, పట్టణాల సురక్షితకు అర్బన్ ప్లానింగ్ సిస్టమ్ అత్యంత కీలకం. నగరాలలో, పట్టణాలలో రోజురోజుకీ జనసాంద్రత పెరుగుతుంది. 2060నాటికి 66 శాతం జనాభా పట్టణ వాసులు కాబోతున్నారని ఐరాస అంటున్నది.

ఈ సమయంలో ఆరోగ్యదాయక నగరం అనే నూతన భావన ముందుకొచ్చింది. వాయు, శబ్ద, జల, పారిశుద్ధ్య కాలుష్యాలకు చోటులేని విధంగా ప్రణాళికలు రూపొందించుకొని, పటిష్టంగా అమలు చేయడంద్వారా 'ఆరోగ్యదాయకనగరం' సాధ్యమవుతుంది. పట్టణ ఆరోగ్యసుస్థిరతకు, ఆరోగ్య కేంద్రాల ఏర్పాటుకు, సంక్షోభ సమయాల్లో సేవల నిమిత్తం బహిరంగస్థలాలు, భవనాలు ప్రొటోకాల్ ప్రకారం మార్పులకు పటిష్ట చర్యలు తీసుకోవాలి.

పట్టణ ప్రణాళిక రచనలో జనసాంద్రత, హౌసింగ్, పబ్లిక్ స్పేసెస్, రవాణా, డిజిటల్ టెక్నాలజీ, పబ్లిక్ హెల్త్ సుస్థిరత, డ్రైనేజీ వ్యవస్థ, విద్యాభివృద్ధి వంటి అనేక అంశాలు ప్రభావితం చేస్తాయని తెలంగాణ ప్రభుత్వం గుర్తించింది.

నగర శివారు ప్రాంతాలతో బహుళ అంతస్తుల భవన నిర్మాణం ద్వారాను, గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి పథకాలు, ఉపాధి అవకాశాలు కల్పించి వలసలను నివారించడం ద్వారాను పట్టణ జనసాంద్రతను తగ్గించేందుకు, ఔటర్‌రింగ్ రోడ్స్, అనుబంధ రహదారులు, ఫ్లై ఓవర్లు, మెట్రో వంటి ద్వారా రవాణా సమస్యలను, మూసీ ప్రక్షాళన, డ్రైనేజీ వ్యవస్థల మరమ్మత్తులు, నిర్మాణాలు, నాళాల పరిరక్షణ, పారిశుద్ధ్య చర్యలలో నూతన విధానాలు, హరితహారం, గ్రీన్ సిటీల ద్వారా ఆరోగ్యదాయక నగరం కోసమే కాకుండా, UNESCO గుర్తింపుకు అవసరమైన అన్ని అర్హతలు ఉన్న హైదరాబాద్ నగరానికి World Heritage City Status సాధన కోసం మున్సిపల్ శాఖా మంత్రి కెటీఆర్ అధికారులకు సూచనలిస్తూ ప్రణాళిక చర్యలు అమలయ్యేలా చూడటం హర్షదాయకం.

చేనేత మన ప్రాచీన సంస్కృతికి ప్రతిబింబం. కళాత్మక నైపుణ్యతకు, ప్రతిభకు మన చేనేత కార్మికులు ప్రపంచ గుర్తింపును పొందారు. యాంత్రీకరణ అభివృద్ధి వారి జీవితాలను ఛిన్నాభిన్నం చేసింది. ఇతర ప్రాంతాలకు వలస పోవడం. యితర పనులు చేసుకోవడం మనం చూస్తున్నాం. తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం కోసం దాదాపు 10 వివిధ పథకాలు ప్రవేశపెట్టింది. రుణమాఫీ చేసింది. టెక్స్‌టైల్ హబ్ ఏర్పాటు చేసింది. ఉత్పత్తిని ప్రభుత్వాశాఖలే కొనుగోలు చేసేలా చూసింది. గొల్లభామ చీరెలకు సిరిసిల్లా పేటెంట్ పొందింది. వివిధ పథకాల ద్వారా చేనేతకు పూర్వ వైభవం తేవడం కోసం కేటీఆర్ చేస్తున్న కృషి అభినందనీయం.

ఇక్కత్ వస్త్రాలకు, చారిత్రక, పర్యాటక అంశాలకు చిరునామా భూదాన్ పోచంపల్లి. ఇప్పుడు యునైటెడ్ నేషన్స్ వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ వారి 'బెస్ట్ టూరిజం విలేజ్' కాంటెస్ట్‌కు నామినేట్ అయింది. ఇందులో విజేతగా నిలిచి మన రాష్ట్రానికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెస్తుందని ఆశిద్దాం.

వేదకుమార్.యం

(మణికొండ వేదకుమార్)

ఎడిటర్

(6వ పేజీ తరువాయి)

అంటుండె అని ఓ ఇంటర్వ్యూలో చెప్పింది.

వైవాహిక జీవితానికి దూరమైన ఎల్లమ్మకు ఒకటే ఆలోచన. ఎవరికీ పట్టని తన చిందుల కళకు ప్రపంచం పట్టం కట్టాల. అందరూ ఆదరించాల. అదే ఆశ, అదే శ్వాసగా బతికింది. ఎలాగైతేనేం అనుకున్నది సాధించింది.

30ల వరకు ఆడ, మగ రెండు పాత్రలు వేసేది ఎల్లమ్మ. తన అన్న గంగారం హరిశ్చంద్రుడిగా నటిస్తే ఎల్లమ్మ చంద్రమతిగా మారేది. అనన సత్యవంతుడైతే ఎల్లమ్మ సావిత్రిగా జీవించేది. అన్న వాలిగా నిలబడితే ఎల్లమ్మ సుగ్రీవుడిగా పోటీపడేది. ఎవరైనా పాత్రధారులు లేకపోతే ఆ పాత్రకు తానే ప్రాణం పోసేది. ఆ తరువాత క్రమంగా చిత్రాంగి, చెంచులక్ష్మి, చంద్రమణి వేషాలు వేసింది. అలా చిందు బాగోతమే ఆమె జీవితంగా మారింది.



చిందు బాగోతంలోని ఏ పాటలకు ఆ పాట రాగం వేరుగానే ఉంటుంది. భూపాల రాగం ఎత్తుకుంటే భూమి వణుకు, నరాలన్నీ గుంజకపోవు అంటారు అప్పటి కళాకారులు, అప్పుడు బాగోతాలల్ల భూపాలం, రూపక తాళం, ఆది తాళం ఎక్కువగా ఉండేవి.

మొదట్లో ఈ చిందు యక్షగానంలో మద్దెలు, తాళాలు, గజ్జెలు, పుంగీ ప్రధాన వాయిద్యాలు తర్వాత క్రమంలో హార్మోనియం వచ్చింది. చిందు యక్షగానంలో గొప్పతన మేమిటంటే కళాకారులు వాళ్లే, వాయిద్యకారులు వాళ్లే, భుజకీర్తులు, కిరీటాలను, నగలను కూడా వాళ్లే తయారు చేసుకోవడం విశేషం. పొనికి కర్రతో వీటిని తయారు చేస్తారు. పొనికి కర్రనే బూరుగు కట్టె అంటారు.

నిచ్చెన మెట్ల వ్యవస్థలో అణచివేతకు గురవుతున్న సామాజిక వర్గంలో ఉన్న మాదిగలకు ఉపకులంగా చిందు కులస్థుల గురించి చెప్పినా, జాంబవంతుని పెద్దభార్య పిల్లలు మాదిగలని, చిన్న భార్యపిల్లలు చిందు కులస్థులని వారి విశ్వాసం. మాదిగలకు తమకు మధ్య ఉన్న బంధం అదే అంటారు.

ఈ కళాకారుల విషయంలో ప్రత్యేకంగా అభినందించాల్సిన విషయం ఏమిటంటే... యక్షగానంలో ఆడవారి పాత్రలను ఆడవారే వేయడం. ఈ కుటుంబంలోని మహిళలకు అలాంటి అవకాశం ఉండేది. కళాకారులుగా రాణించినందుకు వారికి ఎటువంటి కట్టుబాట్లు, ఆంక్షలు ఉండేవి కావు. అది మనుగడ కోసమే అయినా ఆహ్వానించదగిన పరిణామమే.

1981లో నిజామాబాద్ జిల్లా తిరుమనపల్లిలో నటరాజ రామకృష్ణ గారి పరిచయం తర్వాత ఇదే జిల్లా కలెక్టరేట్‌లో ఇదే సంవత్సరం తొలి అధికారిక ప్రదర్శన. తదనంతర కాలంలో అంతర్జాతీయ ఖ్యాతికి తొలిమెట్టు అయ్యింది. నటరాజ రామకృష్ణగారితో పరిచయమైన రోజున చెంచులక్ష్మి కథను ప్రదర్శించారు. ఆ ప్రదర్శనకు ముగ్ధుడైన రామకృష్ణగారు తన శాలువా తీసి ఎల్లమ్మకు కప్పారు. చిందు కళను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అదే సంవత్సరం నాటక అకాడమీ సభ్యత్వం కూడా ఇప్పించారు రామకృష్ణగారు.

1986లో నాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుగారు చిందు ఎల్లమ్మ బృందాన్ని ఢిల్లీ తీసుకెళ్లి 'అప్నా ఉత్సవ్'లో ప్రదర్శన ఇప్పించారు. ఆ అప్నా ఉత్సవ్‌లో నాటి ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీతో పాటు.. నాటి రష్యా అధినేత గోర్బచెవ్ దంపతులు వారి ప్రదర్శన చూసి ముగ్ధులయ్యారు.

అదే సంవత్సరం చిందుల ఎల్లమ్మను 'హంస' అవార్డుతో ప్రభుత్వం సత్కరించింది. 'కళారత్న అవార్డు', 2004లో 'రాజీవ్' ప్రతిభా పురస్కారాలతో రాష్ట్రం ప్రభుత్వం తన ఉనికిని చాటుకుంది. 2004లోనే నిజామాబాద్ నుంచి బోధన్ వరకు గల రహదారికి ఎల్లమ్మ రహదారిగా నామకరణం చేసిన అనతికాలంలోనే కళారూపాన్నే ఇంటిపేరుగా మార్చుకున్న చిందు ఎల్లమ్మ 2005, నవంబర్ 9న శాశ్వత నిద్రలోకి జారుకున్నారు. అయినా అశేష అభిమానుల హృదయాల్లో శాశ్వతంగా కొలువై ఉంది ఈ కళాతపస్వి.

*(తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ప్రచురించిన **'తెలంగాణ తేజోమూర్తులు'** నుంచి)*

-వి. పద్మ

JBR
ARCHITECTURE COLLEGE
HYDERABAD
(Approved by Council of Architecture, New Delhi - Affiliated to JNA&FAU Hyderabad)
E-mail : jbrarchitecture@jbgroup.org.in, www.jbrarchitecture.com



# ‘బెస్ట్ టూరిజం విలేజ్’ కాంటెస్ట్ పోటీలో భూదాన్ పోచంపల్లి

పోచంపల్లి.. మన దేశానికి స్వాతంత్ర్యం అనంతరం భూములు దానాలు చేయడం వల్ల భూదాన్ పోచంపల్లిగా మారింది. స్వాతంత్ర్యం రాకముందు అరబ్ దేశాలకు గాజులు పంపడంవల్ల ‘గాజుల పోచంపల్లి’గా పేరు వచ్చింది. పోచంపల్లి చీరలతో ప్రపంచం మొత్తం గుర్తింపు పొందింది. ఎక్కడెక్కడ నుంచో జనాలు ఇక్కడికి వచ్చి చీరలు కొంటారు. ఇప్పుడు యునైటెడ్ నేషన్స్ వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ (UWTA) కాంటెస్ట్‌కు నామినేట్ అయింది మన పోచంపల్లి.

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు సుమారు 42 కిలోమీటర్ల దూరంలో ఉంది భూదాన్ పోచంపల్లి. హైదరాబాద్ – విజయవాడ హైవే నుంచి 11 కిలోమీటర్లు లోపలికి వెళ్లాలి. పోచంపల్లి లోకి వెళ్తుంటే చుట్టూ కొండలు, రోడ్డుకు అటూ ఇటూ పచ్చని చెట్లు మనకి స్వాగతం చెప్తాయి. ఆ తర్వాత ఊళ్లోకి వెళ్లగానే పోచంపల్లి, ఇక్కత్ చీరల షాపులు ఉంటాయి. చీరలు కొనేందుకు వచ్చిన జనాలతో భూదాన్ పోచంపల్లి ఎప్పుడూ సందడిగా ఉంటుంది. సిల్క్ సిటీగా పేరు పొందిన పోచంపల్లికి ఇప్పుడు ప్రపంచ స్థాయి గుర్తింపు వచ్చింది. ‘యునైటెడ్ నేషన్స్ వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్’ (UWTA) నిర్వహించిన కాంటెస్ట్‌కి నామినేట్ అయ్యింది. మన దేశం నుంచి నామినేట్ అయిన మూడు ఊళ్లలో పోచంపల్లి ఒకటి కావడం విశేషం.

**గాజుల పోచంపల్లి**

పోచంపల్లిని గాజుల పోచంపల్లి అని కూడా పిలుస్తారు. స్వాతంత్ర్యం రాకముందు పోచంపల్లిలో గాజులు, పూసలు, తేలియా రుమాలు తయారు చేసి వాటిని అరబ్ దేశాలకు ఎగుమతి చేసేవారు. నిజాం రాజుకు పంపేవారు. దాంతో అప్పట్లో అరబ్ దేశాలకు చెందిన వారు పోచంపల్లిని ‘గాజుల పోచంపల్లి’ అని పిలిచేవారు.

**భూదాన్ పోచంపల్లి**

గాజుల పోచంపల్లి స్వాతంత్ర్యం తరువాత భూదాన్ పోచంపల్లిగా మారింది. స్వాతంత్ర్యం వచ్చాక వినోబాభావే దేశ పర్యటన చేశారు. దాంట్లో భాగంగా ఆయన 1951, ఏప్రిల్ 18న పోచంపల్లికి వచ్చారు. గ్రామంలోని 75 శాతం మందికి భూమి లేదని తెలుసుకుని వారికి భూమిని ఇప్పించేందుకు భూస్వాములతో మాట్లాడారు. వెదిరె రాంచంద్రారెడ్డి తన 100 ఎకరాల భూమిని దానం చేశారు. ఆ తర్వాత దేశమంతా భూదానోద్యమం ప్రారంభమైంది. భూమి లేని పేదలకు భూమి దక్కింది. అందుకే, ఇది భూదాన్ పోచంపల్లిగా మారింది.

**‘బెస్ట్ టూరిజం విలేజ్’ కాంటెస్ట్**

గ్రామీణ పర్యాటకాన్ని, అక్కడ నివసిస్తున్న ప్రజల జీవన శైలిని వినూత్న పద్ధతిలో ప్రపంచానికి తెలియజేసే ఉద్దేశంతో యూఎన్ డబ్ల్యూటివో సంస్థ బెస్ట్ టూరిజం విలేజ్ కాంటెస్ట్‌ను నిర్వహిస్తోంది. పర్యాటక రంగాన్ని ప్రోత్సాహించడం, గ్రామీణ ప్రాంతాల్లో జనాభాను పెంచడం, మౌలిక వసతుల కల్పన ఈ పోటీ ప్రధాన ఉద్దేశం. ప్రపంచ



వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ పోటీలో భారత్ నుంచి మూడు గ్రామాలను ప్రతిపాదించారు. వాటిలో మేఘాలయ నుంచి విజిలింగ్ విలేజ్ కాంగ్ దాన్ ఒకటి కాగా.. రెండవది మధ్యప్రదేశ్‌లోని లద్ పురా ఖాస్ గ్రామం.. మూడో విలేజ్‌గా తెలంగాణ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి గ్రామం. యూఎన్‌డబ్ల్యూటీవోలో159 దేశాలు ఉన్నాయి. ఒక్కో దేశం మూడు గ్రామాలను నామినేట్ చేయాల్సి ఉంది. అక్టోబర్‌లో జరిగే యూఎన్‌డబ్ల్యూటీవో సమావేశాల్లో బెస్ట్ గ్రామాలను ప్రకటిస్తారు.

**విలేజ్ విశిష్టత**

కేరళను తలపించే అందాలు.. పాత కాలం నాటి ఇండ్లు.. పచ్చని వాతావరణం.. పర్యాటకులను ఆకట్టుకునే అందాలు.. ఇవి ఎక్కడో కోనసీమ అందాలు కాదు.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని భూదాన్ పోచంపల్లి గ్రామం. ఈ ఊరు ఓ సరికొత్త ఘనత దక్కించుకోబోతుంది. దేశవ్యాప్తంగా మూడు గ్రామాలు ఈ ఘనత దక్కించుకునేందుకు పోటీలోకి దిగగా అందులో యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి గ్రామం ఒకటిగా నిలిచింది.

ఇప్పటికే యాదాద్రి భువనగిరి జిల్లాలోని భూదాన్ పోచంపల్లికి



ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. దేశంలోనే తొలిసారి భూదానోద్యమం ప్రారంభం అయ్యింది ఈ గ్రామం నుంచే. అప్పటి నుంచి ఈ గ్రామం భూదాన్ పోచంపల్లిగా ప్రసిద్ధికెక్కింది. అగ్గిపెట్టెలో పట్టే పట్టు చీరలు తయారు చేసి ప్రపంచ దృష్టిని ఆకర్షించారు ఇక్కడి నేతన్నలు. ఇక్కత్ వస్త్రాలకు ఈగ్రామం ప్రసిద్ధి చెందింది. ఇక్కడి చేనేత కార్మికుల ప్రతిభ వల్ల సిల్క్ సిటీ ఆఫ్ ఇండియాగా పేరు దక్కించుకుంది. ఎన్నో చారిత్రక, పర్యాటక, అంశాలు ఉన్న భూదాన్ పోచంపల్లి బెస్ట్ టూరిజం విలేజ్ కాంటెస్ట్‌లో విజేతగా నిలవాలని, మన రాష్ట్రానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు రావాలని పోచంపల్లి ప్రజలే కాక తెలంగాణ ప్రజలంతా కోరుకుంటున్నారు.

– దక్కన్‌న్యూస్
m : 9030 6262 88
e: desk.deccan@gmail.com

## పర్యావరణంపై ప్రత్యేక వ్యాసాలు




**మ**న **దక్కన్‌ల్యాండ్** మాసపత్రికలో పర్యావరణం, వారసత్వం, విపత్తుల నివారణ, గ్రామీణ పట్టణ ప్రణాళిక, వ్యవసాయ రంగం, వైద్య, విద్య, సహజ వనరుల పరిరక్షణ మరియు సద్వినియోగం, జీవ వైవిధ్యం, జీవన విధానంపై కథనాలు, వ్యాసాలు, ఇంటర్వ్యూల పట్ల దృష్టి సారించాలని దక్కన్‌ల్యాండ్ ఎడిటోరియల్ బోర్డు భావిస్తున్నది. ఇందుకు మీ అందరి సహాయ సహకారాలు కోరుతున్నాం. పర్యావరణ, జీవ వైవిధ్య పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం చాలా అవసరం.

**రచయితలు పై అంశాల మీద లోతైన విశ్లేషణలు, విషయాలతో తమ కథనాలను పంపగలరు.**

**చిరునామా :**

TELANGANA RESOURCE CENTRE

**DECCAN LAND : "CHANDRAM"** 3-6-712/2, St.No. 12, Himayatnagar, Hyderabad - 500 029. Telangana
**Fax: 040-27635644 Mobile: 9030626288**
E-mail:desk.deccan@gmail.com www.deccanland.com

# తారే జమీన్ పర్ 'ఇరామ్ మంజిల్'

**చదివేస్తే ఉన్నమతి పోయి, కాకరకాయను కీకరకాయ అన్నట్లు మనం మన వీధులు, బస్తీల పేర్లన్నింటినీ అపసవ్యానికి, అపభ్రంశానికి గురి చేసాం.**

అందుకే నేక్‌నాం పల్లె నాంపల్లి అయ్యింది. నేక్ నాం ఖాన్ కుతుబ్‌షాహీల కాలంలో ఒక ఉన్నతాధికారి. అతను నివసించిన ప్రాంతమే నేక్‌నాంపురా లేదా నేక్‌నాంపల్లె. చివరికి మనం ఆధునిక కాలంలో నేక్‌ను ఎగరగొట్టి నాంపల్లెను నాంపల్లిని చేసాం. ఉన్న పేర్లను చెడగొట్టటంలో ఘనులం మనం. మూస్సే రేమండ్ బాగ్‌ను ముసారాంబాగ్ అన్నాం. తోపులబట్టీని లేదా తోప్‌కాసాంచాను గన్‌ఫౌండ్రీ అన్నాం. జియ్యోరుగూడెం కాస్తా జియాగూడా అయ్యింది. ట్రూప్స్ బజార్ తూర్పుబజార్ అయ్యింది. అధికమెట్ట అడిక్‌మెట్ అయ్యింది. పాపం "దోమహల్" దోమల్‌గూడాగా అపఖ్యాతి చెందింది. ఇట్లా ఆ తప్పుల తడక వరుసలో ఇరామ్ మంజిల్ కాస్తా ఎర్రమంజిల్ కావటం ఆశ్చర్యం ఏముంది? యహాఁ సబ్‌కుచ్ చల్తా హై. చల్నేదో బాల్‌కిషన్!



ఇరామంజిల్

ఆరవ నిజాం పరిపాలనా కాలంలో ఫ్రకుల్ ఉల్‌ముల్క్ సైన్యాధికారి. ఆయన నివాసభవనమే ఇరామ్ మంజిల్. ఇతను గొప్ప సాహసంగల సైన్యాధికారి. ఆరవ నిజాం ప్రభువుకు నమ్మినబంటు. 1908లో మూసీ నదికి వరద వచ్చి నగరం కొట్టుకపోయినప్పుడు ఇతను చూపిన ధైర్యసాహసాల గురించి ఆనాటి ప్రజలు కతలు కతలుగా చెప్పుకునేవారు. ఆ వరదలకు, గాలివానకు పురానాపూల్‌తో పాటు చాదర్‌ఘాట్ వంతెన కూడా పూచికపుల్లలా కొట్టుకపోయింది. సెప్టెంబర్ నెలలో ఒకానొక కాళరాత్రి ప్రజలంతా పెను నిద్దురలో ఉన్నప్పుడు హైద్రాబాద్ నగరాన్ని జలసర్పం కాటేసింది. మరునాడు సూర్యోదయం అయ్యేసరికి నగరం నామరూపాలు లేకుండా అతలాకుతలం అయిపోయింది.

ఆరవ నిజాం నవాబు మహబూబ్ అలీఖాన్ "పాషా" కాలినడకన నగర పర్యవేక్షణకు బయలుదేరి జలవిధ్వంసాన్ని చూస్తూ చాదర్‌ఘాట్ ఒడ్డుకు చేరుకున్నాడు. అక్కడ వంతెన స్థానంలో ఉగ్రరూపంలో పొంగిపొర్లుతున్న ముచికుందమ్మ (మూసీనది అసలు పేరు) కనిపించింది. గట్టుకు అవతలివైపున ఇరామ్‌మంజిల్ నుండి బయలుదేరి గుర్రంపై ఆసీనుడైన సైన్యాధికారి ఫక్రుల్ ఉల్ ముల్క్ కనిపించాడు.

నగరాన్ని రక్షించవలసిన ఒక సైన్యాధికారిగా ఆయన ఏమాత్రం జాగుచేయక తన అశ్వంపై నుండి దిగి వరద నీళ్ల వైపు అడుగులు వేసాడు. అతని కర్తవ్య నిర్వహణ గురించి బాగా తెలిసిన నవాబు "వద్దు వద్దు సాహసం చేయకండి" అని గొంతెత్తి అరిచినా ఆ ప్రభు భక్తి పరాయణుడు ఆ మాటలను లెక్క చేయక ప్రవాహంలో దుంకి ఈదుకుంటూ నవాబువైపు రాసాగాడు. ఆ ప్రవాహంలో అక్కడక్కడా మనుష్యుల, జంతువుల కళేబరాలు కొట్టుకపోతున్నాయి. ఆ జలసంద్రాన్ని ఎదిరిస్తూ ఈదుతూ ఒడ్డును సమీపిస్తుంటే ఒక పెద్ద దూలం అతని వైపు మృత్యుదూతగా అతివేగంగా దూసుక రాసాగింది. ప్రభువుతో సహ జనులంతా హాహాకారాలు చేయసాగారు. చాకచక్యంగా నీటిలో మునిగి తలదాచుకున్న ఆయన, దూలం తన తలపై నుండి దాటిపోగానే నీటిపై తేలి, ఒడ్డుకు వచ్చి తడిబట్టలతోనే తలక్రిందికి వంచి కుడిచేయితో మూడుసార్లు సలాంలు సమర్పించాడు. ప్రభువు ఆ భృత్యుడిని మనసారా కౌగిలించుకుని కంటతడి పెట్టాడు. వరద బాధితుల పునరావాసం కోసం నవాబు తర్వాత పెద్ద ఎత్తున భూరి విరాళాన్ని ప్రకటించింది ఫక్రుల్ ఉల్ ముల్క్ గారే!

భవనాల నిర్మాణంలో ఈయనకు వికారుల్ ఉమ్రాతో పోటీ ఉండేది. వికార్ మంజిల్‌కు పోటీగా ఖైరతాబాద్‌లో ఎత్తైన గుట్ట మీద ఈయన ఇరామ్ మంజిల్‌ను నిర్మించాడు. హైద్రాబాద్‌లో ఉన్న గొప్ప భవనాలలో ఇరాం మంజిల్ కూడా ఒకటి. విశాలమైన స్థలంలో మైళ్లకొద్దీ కట్టిన ప్రహారీ గోడల మధ్య నిర్మించబడిన ఈ భవనం ఒక "చోటీసీ దునియా".

విలాసవంత జీవితానికి కావాల్సిన సౌకర్యాలు, హంగులన్నీ ఈ భవనంలో ఉండేవి. ఆ ప్రాంగణంలో అనేక పూదోటలు, ఉద్యానవనాలు, వాహ్యాళీ క్షేత్రాలు, పూదోటల మధ్య కాలిబాటలు, రహదారులు, ఈత కొలనులు, బోటింగ్ సరస్సులు, టెన్నిస్ కోర్టులు, రెండు పెద్ద పెద్ద పోలో ఆట స్థలాలు ఉండేవి. ఇరవై ముప్పై పశువులతో ఒక పాడి కేంద్రం మరియు ఆ గొల్ల వారి నివాసాల సముదాయం ఒక మూలలో ఉండేది. మరో మూలలో గుర్రపుశాలలు, వాటి రౌతులు, వారి పనివాళ్ల గృహాలు ఉండేవి. సవారీ గుర్రాలు, పోలో గుర్రాలు, యుద్ధరంగానికి వెళ్లే గుర్రాలు విడివిడిగా ఉండేవి. వాటికి సంబంధించిన రకరకాల వాహనాలు ఉండేవి.

ఆ ప్రాంగణంలోనే వివిధ సేవకావృత్తుల వారు నివసించేవారు. వారి భార్యలకు, పిల్లలకు కూడా అక్కడే చిన్నా చితకా ఉద్యోగాలు ఉండేవి. ఆధునిక శౌచాలయాలు వాడుకలోకి రానందున

సాంప్రదాయిక మేతర్లు, పాకీపనివారు కూడా అక్కడే ఒక మూలలో నివసించేవారు.

ఇరాం మంజిల్‌లో ఉన్న చెరువుకు సమీపంలో చాకలివారు నివసించేవారు. అక్కడే దోబీఘాట్‌లు ఉండేవి. ఫక్రుల్ ముల్క్ దుస్తులు మాత్రం ఉతకటానికి, ఇస్త్రీ చేయటానికి ప్యారిస్‌కు పంపబడేవి. మేజోళ్లు, జేబురుమాళ్లు ఒకసారి వాడితే మళ్లీ వాడేవాడు కాదు. ఆయన అలంకార ప్రియుడు. రోజుకు రెండు, మూడు సార్లు దుస్తులు మార్చేవాడని ప్రతీతి. ఆరవ నిజాం నవాబు కూడా ఒకసారి వాడిన విదేశీ సబ్బును ఇంకోసారి వాడేవాడు కాదు. సేవకులు ఆ విదేశీ సబ్బులను జిమ్మేరాత్ బజారులో అమ్మి సొమ్ము చేసుకునేవారు.

వంట పనికి సంబంధించిన అనేక మంది సేవకులు బావర్చీలు, మసాల్చీలు ఉండేవారు. ప్రత్యేకమైన భవనంలో రెండు వంటశాలలే గాక వంట దినుసుల కోసం రెండు విశాలమైన గదులు కూడా ఉండేవి. మళ్లీ అందులోనే యూరోపియన్, చైనీస్, మొగలాయీ వంటల సెక్షన్లు వేరువేరుగా ఉండేవి. ఆ గదులలో తెల్లని చాదర్లు పరిచిన రెండు సోఫాలు ఉండేవి. నవాబుల స్త్రీలు బావర్చీలకు సలహాలు ఇవ్వటం కోసం అందులో ఆసీనులయ్యేవారు. ఆరోగ్యరీత్యా వంట పాత్రలు వెండివి తప్ప అల్యూమినియం గిన్నెలను వాడేవారు కాదు. ఈ గిన్నెలు వచ్చిన కొత్తలో పామరజనులు అల్యుమినియం అన్న పదం పలుకరాక అయోమయం గిన్నెలని, సీమెండి (సీమవెండి) గిన్నెలని పిలిచేవారు.

యూరోపియన్ వంటకాల్ని తయారు చేయటానికి గోవా నుండి రప్పించబడిన పోర్చుగీసు కుక్‌లు, మొగలాయి వంటల కోసం లక్నో, ఢిల్లీ నుండి వచ్చిన ఆర్గురు బావర్చీలు, డైనింగ్ హాలులో అనేకమంది బట్లర్లు సర్వదా సిద్ధంగా ఉండేవారు. వీరికి సహాయకులుగా శిక్షణ పొందిన వారేగాక బాల సేవకులు, సేవికలు కూడా ఉండేవారు. భవనం బాగోగులు, మరామత్తుల కోసం అనేక మంది మేస్త్రీలు, వడ్రంగులు, బిస్తీలు (తోలు సంచులలో నీటిని సరఫరా చేసేవారు) ఉండేవారు.

సాయం సంజెవేళలలో దీపాలు, షాండిలీయర్లు, రకరకాల రంగుల కొవ్వొత్తులు వెలిగించి భవనాన్ని దేదీప్యమానం చేయటానికి డజన్లకొద్దీ నౌకర్లు, చాకర్లు హమేషా "ఖడేరహెూగా" హాజరుగా ఉండేవారు.

వీరేగాక జాగీరు జమాబందీ లెక్కలు చూడటం కోసం, ఇరాం మంజిల్ నిర్వహణా వ్యయం చూడటానికి అనేక మంది నఖల్ నవీస్‌లు, మునీమ్‌లు (క్లర్కులు, అకౌంటెంట్లు) చప్రాసీలు ఉండేవారు. వీరేగాక పిల్లలకు ఇంగ్లీష్, ఉర్దూ, అరబ్బీ, ఫార్సీ భాషలలో చదువులు చెప్పటానికి టీచర్లు, ట్యూటర్లు, ఖురాన్ బోధించటానికి ముల్లాలు, మౌల్వీలు ఉండేవారు. బిలియర్డ్స్ గదులు, బాంక్వెట్ హాల్ నిపుణులు సరేసరి. వీరందరి సంఖ్య సుమారు ఐదువందలు అని అంచనా. వీరందరూ ఫక్రుల్ ఉల్ ముల్క్‌గారి వ్యక్తిగత, ఖాస్గీ (ప్రైవేట్) సిబ్బంది. వారి జీతభత్యాలు, నివాస సౌకర్యాల బాధ్యత అంతా ఆయనదే.

సిబ్బందికి రోగాలు, నొప్పులు వస్తే అందులోనే యూరోపియన్ డాక్టర్ల పర్యవేక్షణలో ఒక దవాఖానా ఉండేది. కొత్తగా పనివారు ఎవరు ఉద్యోగంలో చేరినా వారికి పూర్తిగా వైద్య పరీక్షలు జరిగేవి. తర్వాత ఎవరైనా జబ్బుపడితే ప్రత్యేక గదులలో వారిని పెట్టేవారు. ఆపరేషన్లు సహితం అక్కడే జరిగేవి.

భవనంలో ఎక్కడా దుమ్ముధూళి ఉండేది కాదు. ఈగలు, దోమలు, నల్లులు లాంటివి మచ్చుకైనా కనబడేవికాదు. సఫాయి ఇన్‌స్పెక్టర్ల నిఘాలో వంటగదులు, భోజనశాలలు, నివాసగదులు పరిశుభ్రంగా ఉండేవి. జనానా గదులలో స్త్రీ పర్యవేక్షకులు ఉండేవారు. స్త్రీ సేవకులలో "మామాలు" అని ప్రత్యేకంగా ఉండేవారు. వీరు జనానాకు, మర్దానాకు మధ్య సందేశకులుగా వ్యవహరించేవారు. జనానా గదుల వద్ద కాపలా కోసం పురుషులను నియమించకుండా "కొజ్జాల"ను నియమించేవారు.

*భవనంలో ఎక్కడా దుమ్ముధూళి ఉండేది కాదు. ఈగలు, దోమలు, నల్లులు లాంటివి మచ్చుకైనా కనబడేవికాదు. సఫాయి ఇన్‌స్పెక్టర్ల నిఘాలో వంట గదులు, భోజనశాలలు, నివాస గదులు పరిశుభ్రంగా ఉండేవి. జనానా గదులలో స్త్రీ పర్యవేక్షకులు ఉండేవారు. స్త్రీ సేవకులలో "మామాలు" అని ప్రత్యేకంగా ఉండేవారు.*

ఇరాం మంజిల్‌లో ఆరువందల గదులుండేవి. నవాబు గారికి, ఆయన బేగం గారికి ప్రత్యేకమైన విలాస వంతమైన గదులు, ఐదుగురు కొడుకులకు, వారి కుటుంబాల వారికి వేరు వేరు గదులు ఉండేవి. బ్రేక్‌ఫాస్ట్ హాల్, డైనింగ్ హాల్, బాంక్వెట్‌హాల్‌లు విడివిడిగా ఉండేవి. రెండు పెద్ద దివాన్ ఖానాలు, రెండు బిలియర్డ్స్ గదులు, కార్డ్స్ – పత్తాలాడుకునే రెండు గదులు ఉండేవి. బహుమతులు, సావనీర్‌లు, ట్రోఫీలు, వెండి కప్పుల కోసం, ఆయుధాల కోసం, వేటాడిన పులులు, సింహాల చర్మాలు, బొమ్మలకోసం విశాలమైన గదులు ఉండేవి. దానిని షికారీ సెక్షన్ అనేవారు.

ఆ ప్రాంగణంలో ఒక "బారాదరీ" ఉండేది. పన్నెండు తలుపులు, పన్నెండు కిటికీలు కలిగిన విశాలమైన గది అది.

అటువంటి వైభవోజ్వల భవనం ఇరామ్ మంజిల్ ఇప్పుడే మయ్యింది. కొంత భూఆక్రమణలకు గురైంది. మరికొంతలో నిమ్స్ దవాఖానా అయ్యింది. మరికొంత భాగంలో ఆఫీసర్స్ క్వార్టర్స్ అయినాయి. జింక పిల్లలు ఎగిరి దుమికిన ఉద్యానవనాలు లేవు. మలయ మారుతాలు లేవు. పూలసౌరభాలు లేవు గాక లేవు. లాహిరి లాహిరిలో అంటూ ఊగిసలాడుతూ వివహరించిన ఆ పూల పడవలూలేవు. ఆ నీలిజలాల సరస్సులూలేవు. గతంలోని ఘనవైభవ మంతా గాయబ్ అయిపోయి ప్రస్తుతం అక్కడ ఆర్ & బి చీఫ్ ఇంజనీర్ కార్యాలయం ఉంది.

*(షహర్ నామా (హైద్రాబాద్ వీధులు – గాథలు) పుస్తకం నుంచి)*

**–పరవస్తు లోకేశ్వర్,**
m: 91606 80847
e : lokeshwar.hyderabadi@gmail.com

అలనాటిమేటి తెలంగాణ శాసనాలు-14

# కళ్యాణచాళుక్య యువరాజు మూడోతైలపుని జడ్చర్ల జినశాసనం (క్రీ.శ.1127)

జడ్చర్ల. అదొక కూడలి. హైదరాబాదు, రాయచూరు, కర్నూలు, శ్రీశైలం, కొల్లాపూర్ ఇలా ఎన్నో ఊళ్లకు వెళ్లే మార్గాల కూడలి. అంతేకాదు. అటు శైవ, వైష్ణవ, జైన మతాల కూడలి కూడ ప్రక్కనే ఉన్న గంగాపురంలో మతాల మధ్య సామరస్యాన్ని నింపిన పంచాయతన దేవాలయం, జైనతీర్థంకరునికి ఆచ్ఛాదన కల్పించిన ఇటుకరాతి జైన దేవాలయం, తొలిమధ్య, చాళుక్య, రాష్ట్ర కూటకాలపు శైవ-వైష్ణవ -శాక్త స్థావరం మీనాంబరం, కందూరిచోళుల తొలి, మలి రాజధానులైన కోడూరు, కందూరులకు నడుమనున్న ప్రదేశం, గోనవంశీయుల రాజధాని వర్ధమానపురానికి చేరువలో నున్న పట్టణం జడ్చర్ల. జడ చెరువుల - నీళ్లు ఎప్పుడూ నిలకడగా ఉండే చెరువు గల ఊరు గాబట్టి ఆ వూరుకు ఆ పేరొచ్చింది. అక్కడ కూడా శైవ, వైష్ణవ, జైన ఆలయాలున్నాయి.



అలా విలసిల్లిన ధార్మిక కార్యకలాపాల జడ్చర్ల పంచాయితీ ఆఫీసులో ఒక శాసనం ఒక మూలన విసిరేసినట్టుగా ఉంది. జడ్చర్ల - బాదేపల్లి మధ్య ఒక కల్వర్టు నిర్మించటానికి తవ్వుతుండగా 1971లో బయల్పడిన ఈ శాసనాన్ని స్థానికులు పంచాయితీ ఆఫీసుకు చేర్చి చరిత్రకు చేయూత నిచ్చారు. ఆ శాసన ప్రాముఖ్యతను గుర్తించిన అప్పటి రాష్ట్ర పురావస్తుశాఖ 1973లో ఒకసారి (శాసన నకలు సంఖ్య 3), 1974లో మరోసారి (నకలు సంఖ్య 92) ముద్రలు ఒత్తించి, శాసన పాఠాన్ని చదివారు. మరిన్ని వివరాలకు, **ఎపిగ్రాఫియా ఆంధ్రికా**, వా.4, బి.యన్. శాస్త్రిగారి **మహబూబ్‌నగర్ జిల్లా సర్వస్వం**లో శాసనసంఖ్య 139, పే.1137-39; ఎన్నెస్ రామచంద్రమూర్తి (సం) **ఇన్స్క్రిప్షన్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, మహబూబ్‌నగర్ డిస్ట్రిక్టు**, వా.1, పే.257-59; డా. జి. జవహర్లాల్, **స్టడీస్ ఇన్ జైనిజం, యాజ్‌గ్లీన్డ్ ఫ్రం ఆర్కియోలజికల్ సోర్సెస్**, జైన్ ఫౌండేషన్, రాజమండ్రి, 2006, పే.86-90 విరువంటి గోపాలకృష్ణ, **కొలనుపాక దేవాలయాలు**, ఆలేరు, 2006 లను సంప్రదించొచ్చు.

ఈ శాసన ప్రాశస్త్యం చాలా ఉంది. ఇది కన్నడ భాషలో, తెలుగు-కన్నడ లిపిలో ఉంది. రాజులు కన్నడిగులు కాబట్టి భాష కన్నడం. లిపి, కళ్యాణ చాళుక్య ఏలుబడిలో నున్న కన్నడ-తెలుగునాడుల్లో అమలులో నున్న కన్నడ- తెలుగులిపి. కళ్యాణ చాళుక్య చక్రవర్తి 'భూలోకమల్ల' బిరుదాంకితుడైన మూడో సోమేశ్వరుని కాలంలో, కందూరునాడు (జడ్చర్ల కందూరునాడులో భాగం)ను పాలిస్తున్న యువరాజు తైలపుడు విడుదల చేసిన శాసనం.

ఈ సందర్భంగా తెలంగాణలో జైనమతానికి లభించిన ఆదరణ, వ్యాప్తి గురించి చెప్పుకోవాలి. రాష్ట్ర కూటుల కాలంలో వేళ్లూనుకొన్న జైనం, కళ్యాణచాళుక్యుల కాలంలో విలసిల్లింది. వారి రెండో రాజధాని అయిన పొట్లకెరె (పటాన్‌చెరు-పట్టణ చెరువు) గొప్ప జైన కేంద్రం. అక్కడ 500ల జైనబసదులుండేవని అక్కడ దొరికిన తీర్థంకర శిల్పాలు, శాసనాల వల్ల చెప్పొచ్చు.

కళ్యాణచాళుక్య జగదేకమల్లుడు, త్రైలోక్యమల్లుల కాలంలో పటాన్‌చెరు, చిలుకూరులలో జైనాలయాలు, బసదులు ఒక వెలుగు వెలిగాయి. త్రిభువనమల్ల ఆరో విక్రమాదిత్యుని క్రీ.శ.1076-1126 కాలంలో రాజకుటుంబీకులే కాక, మంత్రులు, సామంతులు, ఉన్నతోద్యోగులు, సైనికులు కూడా జైనాన్ని స్వీకరించి, ఆదరించారు. బోధన్, కొలనుపాక, ఉజ్జిలి, పూడూరు, వర్ధమానపురం, బైరాన్‌పల్లి, గొబ్బూరు, హనుమకొండ, బానాజీపేట, తొగరకుంటలు జైన కేంద్రాలుగా జైనమత వ్యాప్తికి తోడ్పడినాయి.

భువనైకమల్ల సోమేశ్వరుని (క్రీ.శ.1068-75) కాలంలో సిరూరు, సైదాపురం శాసనాల్లో పేర్కొనబడిన ప్రాణాచార్య బిరుదాంకితుడైన అగ్గలయ్య ప్రముఖ జైనాచార్యుడే కాక అస్త్ర శస్త్ర విద్యలో నిపుణుడైన వైద్యుడు కూడ. ఇక భూలోకమల్ల మూడో సోమేశ్వరుడు (క్రీ.శ.1126-1138) సర్వజ్ఞచక్రవర్తి బిరుదును ధరించిన పండితుడు, కవి, **మానసోల్లాసమనే అభిలషితార్థ చింతామణి** గ్రంథాన్ని రాశాడు. ఇది విజ్ఞాన సర్వస్వం. ఇతడు, ఇతని కుమారుడైన మూడో తైలపుడు జైన మతానికి జైనాచార్యులకు చేయూత నిచ్చారు.

జిన ధర్మాన్ని ఆచరించి, వ్యాప్తికి జిన సంఘాలు ప్రధాన పాత్ర పోషించాయి. వీటిలో ముఖ్యమైనది మూల సంఘం. దీని స్థాపకుడు మహావీరుడు. మూల సంఘంలో జైనమునులు, ఉపాసకులు సభ్యులు. జైన సంఘంలో యతులు, అజ్జికలు లేక సాధ్వీమణులు, శ్రావకులు (అనుచర ఉపాసకులు), శ్రావికలు (ఉపాసికలు) అనే నాలుగు వర్గాలున్నాయి. మూల సంఘం, సేన, నంది, దేవ, సింహ అనే ఉప సంఘాలుండేవి. వాటి ఆచార్యుల పేర్ల చివర ఆయా పేర్లుండేవి. మళ్లీ ఈ జైన సంఘంలో గల అనేక విభాగాల్లో గణ, గచ్ఛ, అన్వయ, బలి అనేవి శాసనాల ద్వారా తెలిశాయి. గణాల్లో కవురూరు, కానూరు, బలాత్కార, కాలుమిళుప, దేశిగణాలు ముఖ్యమైనవి. వీటికి పెద్ద ఆచార్యుడు. ఆయన జ్ఞాన, దర్శన, చరిత్ర, తపో, వీర్య గుణ సంపన్నుడై ఉండాలని ఆచార్య బి.ఎస్.ఎల్ హనుమంతరావుగారు ఆంధ్రదేశం మతపరిణామాలు, (గుంటూరు, 2005, పే. 34) అన్న పుస్తకంలో పేర్కొన్నారు. గణంలో విభాగమే గచ్ఛ. సరస్వతీగచ్ఛ, నందిగచ్ఛ, పుస్తకగచ్ఛ, అడ్డకలిగచ్ఛ, మేషపాషాణ గచ్ఛులు, కళ్యాణ చాళుక్య కాలంలో ప్రచారంలో ఉన్నాయి. గణ లో మరో విభాగం బలి. బలితో పాటు 'కులం' (ఇప్పటి వృత్తికులాలు కాదు) ఉండేది. సల్లేఖనాది వ్రతాల నాచరించటానికి ఈ కులం అనుమతి తప్పనిసరి.

ఇంతకు ముందు పేర్కొన మూల సంఘం, దాని విభాగమైన మేషపాషాణ గచ్ఛకు ఆచార్యుడే ఈ జడ్చర్ల శాసనంలో పేర్కొన్న మేఘచంద్ర (భట్టారక) సిద్ధాంత దేవుడు.



**శాసన పాఠం**

1. శ్రీమత్పరమ గంభీరస్య – దామో మలాతు నంజియా
2. త్రైలోక్య నాధస్య సాసనం జిన సాసనం ॥ స్వస్తి సమస్త భువనాశ్రయం శ్రీ
3. ప్రిథ్వీ వల్లభ మహారాజాధిరాజం పరమేశ్వరం పరమ భట్టారకం సత్యాశ్రయ కుళతి
4. ళకం చాళుక్యాభరణం శ్రీమత్సర్వ ౼ జ్ఞా చక్రవత్తి ౼ భూలోకమల్ల దేవర విజయరాజ్యముత్త
5. రోత్తరాభివ్రిద్ధి ప్రవద్ధమాన మాచంద్రార్క్క తార(ం) బరం కల్యాణ పురదనె వె వీడి మోళు
6. సుఖ స(ం) ఖధా వినేదదిం రాజ్యంగె యుత్తమిరె ॥ ఆవిభువిన రమ్మధాత్రి విశ్రుత కీ
7. త్తివ నెగళ్ద యువరాజ శౌర్య ౼ వష్టంబదె తైలపదేవ పాళి సిదన సేయ కంన్దూర నాడం॥
8. శ్రీ జిన శాసన దోళ్నయ బీజస్య ద్వాదవాదలక్షం భవ్యాం భోజాత భా
9. నుకల్ప రాజిసిపదు మూల సంఘము వీ౼ వినుత ॥ ఆణగళ్ద మూలసం
10. ఘద కానూగ్గ౼ ణ దల్లి మేషపాషాణ ఖ్యిన ప్రసిద్ధ గచ్ఛదో
11. ళా నందిత సకల భవ్య రభిజిన సేవ్యవె ॥ సుచరిత్ర పవిత్ర స్యా ప్రభం
12. ద్రింకా విద కీత్తి౼ కాస్త వృవ్య ప్రచయ ప్రస్తుడవేన మేఘచంద్ర భట్టారక
13. భ్రాతి శణ్ణ౼ గట్టిర్ ॥ క్షితిపాళ మౌళి మణిదీధి తియంణప్పట్ట తైలరాజేంద్ర
14. పదాశ్రిత రేని సినెగళ్ద వెళెయా శృత వాక్యగ్గ ౼ వతెగళు పరాత్థి౼ చరిత్రర్ ॥
15. స్వస్తి సమస్త భువన విఖ్యాత పంచశత వీరశాసన లబ్ధానేక గుణగణాంళం కృ
16. తసత్య శౌచాచార చారు చారిత్ర నయ వినయ వింజ్ఞాన వీర బళంజ ధమ్మ ౼ ప్రతి
17. పాళన విశుద్ధ గుడ్డ ధ్వజ విరాజితానూన సాహా సాలి(ం) గిత వక్షస్థళభు
18. భువన పరాక్రమోన్న తరుం వాసుదేవ ఖండళి మూళ భద్రావం శోద్భురు మహాచ్ఛ
19. త్ర వినిగ్గ౼ తరు, బెళాభరణ భూశితరుం భల్లుకి దండ హస్తరు శరణాగత వజ్ర
20. పంజదరు మయ్యా వొళయియ్యూర్వ౼ స్వామిగళుం మూవత్తా ఱు బీయేంముమ్ము
21. రిదండముం సమస్తు భయవానాదేసియు మశేష సమయంగళు ం సెట్టిగళు
22. నేలెదు మణకెఱెయ బమ్మిసెట్టి యెత్తి సిద శ్రీగ (ం)గా పురద

చైత్యాలద పారిస్వనా
23. తదెరంగ భోణనక్కం ఖ(o)డస్ఫుటిత జీణ్నా ద్ధారక్కం న దేవతాగి శకవష౯ంౢ2 నె
24. యక్రోధన సంవత్సరద ఫాల్గుణ సుద్ధ పౌణ్ణ౯ మాసి బ్రహస్పతి వార సోమ
25. గ్రహణదండు యేము భద్ర సిద్ధా దేవరసి శిరిజకణవ్వెయ కాలంతో
26. ళదు ధారా పూబ్బ౯క మాది కొట్టదత్తి యెతెనె ॥ ఆడకెయ హసుభగెం లాదకె । క్కేతేయ
27. జనళక ఆడెకెంం ఎతిన ఆడకెయ హెతింగె ఆడక్కెం యిళసిన హెతిగె సోలగె సివెయ వాసుంభగె
28. హంం కత్తెయ సివెయ బవళక్కె హగం ఎతివ సిరెయ మళ వెగెహిగ్న సుంట్టిం యత వెజవళ
29. క్కె ఫల ం కత్తె జళ్ళ సుంటి ఫల3 ఎత్తిన సుంట్టి హెతిగె ఫల్ళ ఎల్ల యక్కి యర వెజవళ కెలరావా
30. ల ఎ వెయక్కి తయి జవళక్కెడి ఫలం ఎత్తిన ఎవెయక్కి య హెతింగె ఫల్ల హిప్పలియ
31. హసుంభగె ఫల ం బబ్బరదకత్తెయు జవళక్కెఫల్ల ఎతిన బబ్బరద హెతింగె ఫల్ళ ఇంగినహ
32. సుంభగెలారవల ధూపదహ సుంభగెఫల ం కత్తెయ ధూపద జవళకె ఫ్ల ధూహి అంగరంగ దీ
33. యలు చైత్రదలు హగ ం పవిత్రదలు హగ ం మాడిసెట్టి యకెరియలు బసదిగెబిట్ట
34. గొణం॥ ఇంతి ధమ్మ౯ కాదన సంస్త సుఖాస్పద మనెయ్దుసాస్వత మిప్పను ఇంతిద నూల వంట
35. తోం సంస్తతి వరసెళెనెయ పరమహ రౌర వక్కె గళగళ నిళివరు ॥ ప్రియ దీందీంతీద నెయ
36. కావ పురుషంగకుంరు శ్రీయుమాదయలు కోవె దష్మాత్వెకంగెఫల
37. హంతీర్థంగెళొళు వారణాసి యో ళత్యుగ్రము నిద్రారం కవిలెయుం వేదాద్య వంకొం
38. నఖ – యశః పోద్ఘ మేందు సాతిదపురి శైలాక్షరం ధాత్రియోళ్ ॥ స్వద్తం పరద
39. త్తం వాయో హరేతి వసుంధరా శష్టి వరిష సహస్రాణి మిష్టాయాం జాయతే క్రిమి
40. మంగళ మహా శ్రీశ్రీశ్రీ

జడ్జర్ల సమీపంలోని గంగాపురంలో, 23వ జైన తీర్థంకరుడైన పార్శ్వనాథునికి శక సంవత్సరం 1048, క్రోధన నామ సంవత్సరం, ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి, బుధవారం చంద్రగ్రహణ సందర్భంగా (క్రీ.శ.1125, జనవరి, 21వ తేదీ) చైత్యాలయాన్ని నిర్మించినపుడు ఈ శాసనాన్ని వేయించి దీన్ని జినశాసనమని పేర్కొన్నాడు తైలపుడు.

త్రైలోక్యనాథుడైన జినున్ని స్తుతిస్తూ ప్రారంభమైన ఈ జినశాసనంలో, తైలపుడు, చైత్యాలయ నిర్మాణ సందర్భంగా, మూల సంఘం, కానూర్గణానికి చెందిన మేఘచంద్ర (సిద్ధాంతదేవ) భట్టారకుని కాళ్లు కడిగినట్లు, ఈ జైనాచార్యుడు, కానూర్గణంలోని మేషపాషాణగచ్ఛ అనే జినశాఖకు చెందినట్లుగా చెప్పబడింది. కానూర్గణ మేషపాషాణగచ్ఛ జినశాఖ గురించి మనకు తొలిసారిగా క్రీ.శ.1122 అంటే ఈ శాసనానికి మూడేళ్లముందు, మేడరాజు గోవిందాపురం శాసనంలో ప్రస్తావించ బడింది. ఆ శాసనంలో మేఘచంద్రదేవుడు, బాలచంద్రముని శిష్యుడనీ, మేఘచంద్రదేవుని శిష్యుడు పద్మనంది అని కూడా ఉంది. క్రీ.శ.1125 నాటి కొలనుపాక శాసనంలో మేఘచంద్ర సిద్ధాంతదేవునికి మాలధారి అనే మరో బిరుదున్నట్లు, అతనికి మాధవేందు (అగ్రశిష్య), మలందిసూరి, పద్మప్రభశ్రీముని అనే శిష్యులున్నట్లుగా చెప్పబడింది. మేఘచంద్ర సిద్ధాంతదేవుడు, గంగాపురం, కొలనుపాక, గోవిందాపురం లలో 23వ జైన తీర్థంకరుడైన పార్శ్వనాథ విగ్రహాన్ని ప్రతిష్టించటం విశేషం.

**త్రైలోక్యనాథుడైన జినున్ని స్తుతిస్తూ ప్రారంభమైన ఈ జినశాసనంలో, చైత్యాలయ నిర్మాణ సందర్భంగా తైలపుడు, మూల సంఘం, కానూర్గణానికి చెందిన మేఘచంద్ర (సిద్ధాంతదేవ) భట్టారకుని కాళ్లు కడిగినట్లు, ఈ జైనాచార్యుడు, కానూర్గణంలోని మేషపాషాణ గచ్ఛ అనే జినశాఖకు చెందినట్లు చెప్పబడింది.**

ఈ శాసనంలో 'వీరబలంజ' అనే వ్యాపారులకు చెందిన బమ్మిశెట్టి పార్శ్వనాథ చైత్యాలయాన్ని నిర్మించినాడనీ, అతడు, ప్రపంచ ఖ్యాతిగడించిన పంచశత వీరశాసన గుణాలంకృతుడనీ, బేళాభరణ భూషితుడు, భల్లుకి అనేదండాన్ని ధరించినవాడు, శరణాగతులకు వజ్ర పంజరంలాంటివాడు, అయ్యావళి–500 స్వామిగనూ, అశేష సమయాల (వర్తక సంఘాల) శెట్టిలను ఏలే మణకెఱెయకు చెందినవాడని ప్రశంసించబడినాడు. అతడూ ఇంకా, అన్ని వర్తక సంఘాలూ కలిసి, పార్శ్వనాథ చైత్యాలయ అంగరంగ భోగాలకు, ఖండస్ఫుటిత జీర్ణోద్ధారణకు, అంగళ్లలో అమ్మే వివిధ సరుకులపై వచ్చే ఆదాయంలో నిర్దిష్ట భాగాలను సమర్పించాలని చెప్పబడింది.

శాసనంలో అడ్డ, సోలిగ, గిద్ద, పెతిక లాంటి ఆనాటి తూనిక, కొలతల పదాలు చాలా ఉన్నాయి. శాసనంలో క్రీశ. 12వ శతాబ్దినాటి గుండ్రటి అక్షరాలున్నాయి. రకారం, నకారంగా ఉచ్ఛరించబడింది. శాసనం ముందు, మధ్యలో జైనుతీర్థంకరుడు, జైనతీర్థంకరునిపైన మూడు గొడుగులు, అటూ ఇటూ చామరధారులు, పైన సూర్య, చంద్రులు, తీర్థంకరునికి కుడివైపున ఆవు బొమ్మలున్నాయి.

గంగాపురం సమీపంలోని గొల్లత్తగుడిగా పిలువబడుతున్న ఇటుకరాతి దేవాలయమే పార్శ్వనాథ చైత్యాలయమనీ, (తవ్వకాల్లో బయల్పడింది మహావీరుని విగ్రహంతో గల ఆలయం). ఇది క్రీ.శ.12వ శతాబ్దిలో నిర్మించబడిందని, గంగాపురం, యువరాజు తైలపదేవుని రాజధాని అని, ప్రసిద్ధ జైనాచార్యుడు, అది మేఘచంద్ర సిద్ధాంతదేవుని ఆధ్వర్యంలోని ఒక జైన బసది అనీ, అయ్యావళి–500, ముప్పై ఆరు బీడుల ముమ్మరిదండ, సమస్త ఉభయదేశ, అశేష వర్తక సంఘాల శెట్లకు స్థావరమని, తెలుపుతున్న ఈ శాసనం **అలనాటి మేటి తెలంగాణ శాసనాల్లో ఒకటిగా** పేర్కొనవచ్చు.

–ఈమని శివనాగిరెడ్డి–స్థపతి
m : 9848598446
e : nagireddy@malaxmi.in

# పిట్టకొంచెం-కూత ఘనం @ డ్రోన్ టెక్నాలజీ

(గత సంచిక తరువాయి)

## డ్రోన్లు ఎలా పనిచేస్తాయి

సాధారణంగా ఒకటి లేదా రెండు రెక్కలు కలిగిన హెలికాప్టర్స్ మరియు విమానాలు సుదూరంగా గాలిలో ఎగరడం మనం చూసే ఉంటాం. కానీ నాలుగు రోటర్లు కలిగిన డ్రోన్లు మనకు అత్యంత సమీపంలో, కంటికి కనిపించేంత ఎత్తులో ఎగరడం చూస్తే మనకు చాలా ఆశ్చర్యంగానూ, గమ్మత్తుగానూ అనిపిస్తుంది. అలాంటి డ్రోన్లు ఎలా పనిచేస్తాయన్న విషయాన్ని పరిశీలిస్తే - ప్రస్తుతం మనం నిజజీవితంలో ఉపయోగించే ప్రతీ యంత్రం పనితీరు వెనుక ఏదో ఒక భౌతిక శాస్త్ర నియమం ఉంటుందనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. డ్రోన్లు కూడా న్యూటన్ మూడవ గమన నియమం (Newton's third law) ఆధారంగా పనిచేస్తాయి. ఈ నియమం ప్రకారం (To Every Action, There is An equal and opposite Reaction) ప్రతీచర్యకు దానికి సమానమైన మరియు వ్యతిరేక దిశలో ప్రతిచర్య ఉంటుంది. సాధారణంగా విమానాలు, హెలికాప్టర్స్ యొక్క రోటర్లు (లేదా) రెక్కలు తిరగాలంటే వాటిలో పిస్టన్ ఇంజన్ లేదా టర్బైన్ ఇంజన్ వంటి వాటిని ఉపయోగిస్తారు. అయితే సాధారణంగా డ్రోన్ అనేది 250 గ్రా॥ నుండి 25 కేజీల బరువు మాత్రమే ఉంటుంది. కాబట్టి డ్రోన్లకు అలాంటి ఇంజన్లు అవసరం లేదు. డ్రోన్ల తయారీకి కార్బన్, ఫైబర్, పాలిస్టర్, నైలాన్, పాలీస్టెరిన్, అల్యూమినియం లాంటి పదార్థాలు వాడతారు. కాబట్టే అవి అతి తక్కువ బరువును కలిగి ఉంటాయి. డ్రోన్లు ఎగరడంలో మోటార్స్ మరియు ప్రొపెల్లర్స్ కీలక పాత్ర పోషిస్తాయి. సాధారణంగా డ్రోన్లకు **బ్రష్‌లెస్ డీసీ మోటార్స్‌ను** ఉపయోగిస్తారు. ఇవి చాలా తక్కువ బరువు కలిగి ఉంటాయి. మొదట డ్రోన్‌లో ఉన్న మోటార్ల సహాయంతో ప్రొపెల్లర్స్ తిరగడం ద్వారా ఆ ప్రాంతంలో ఉన్న గాలిని డ్రోన్ భూమివైపుగా నెడుతుంది. ఎంతవేగంతో అయితే గాలి భూమి వైపు నెట్టబడుతుందో న్యూటన్ 3వ గమన నియమాన్ని అనుసరించి, అంతేవేగంగా కిందికి నెట్టబడిన గాలి డ్రోన్‌ను పైకి లేపుతుంది. తద్వారా డ్రోన్ గాలిలోకి ఎగురుతుంది. హెలికాప్టర్‌లో మెయిన్ రోటర్‌తో పాటు, దాని తోక భాగంలో మరో చిన్న రోటర్ ఉంటుంది. ఈ చిన్న రోటర్, హెలికాప్టర్ అటు, ఇటు తిరగకుండా ఒక నిర్దిష్టమైన దిశలో ప్రయాణించేందుకు దోహదపడుతుంది. అదేవిధంగా డ్రోన్లు కూడా స్థిరంగా ప్రయాణించేందుకు దానిలోని 2వ మరియు 4వ మోటార్లు అపసవ్యదిశలో (Anti clock wise), 1వ, 3వ మోటార్లు సవ్యదిశలో (clock wise) తిరుగుతాయి. తద్వారా వ్యతిరేక బలాలు సమానంగా ఉండి డ్రోన్లు అదుపుతప్పకుండా స్థిరంగా ఎగురుతాయి. ఇక పోతే డ్రోన్లు ముందుకు, వెనుకకు, ప్రక్కకు కదలడానికి ప్రధానంగా డ్రోన్లలోని మోటార్‌ల యొక్క వేగాన్ని నియంత్రించే ESC అనే పరికరాన్ని గురించి తెలుసుకోవాలి. డ్రోన్లలోని **ESC (Electronic Speed controller)** అనేది ఎలక్ట్రానిక్ సర్క్యూట్ రూపంలో డ్రోన్లలోని ప్రతి మోటర్‌లో అమర్చబడి ఉంటుంది. దీని ద్వారా మోటర్ తిరిగే వేగాన్ని మనం పెంచవచ్చు. మరియు తగ్గించవచ్చు. దీనిలో 3 రకాల దిశలు (Directions) ఉంటాయి. అవి. 1. Roll 2. Pitch 3. Yaw



1. Roll : ఏదైనా ఒక డ్రోన్ అది ఉన్న ప్రాంతం నుండి కుడికి లేదా ఎడమకు జరగడాన్ని Roll అంటారు. మనం డ్రోన్‌ను ఎడమవైపుకు మళ్ళించాలంటే ESC సహాయంతో కుడిపక్క ఉన్న మోటార్స్ తిరిగే వేగాన్ని పెంచాలి. అలాగే ఎడమవైపు ఉన్న మోటార్‌ల వేగాన్ని ఇంకా తగ్గించాలి. అలా కాకుండా డ్రోన్‌ను కుడివైపుకు మళ్ళించాలంటే ఈసారి ఎడమవైపు ఉన్న మోటార్స్ వేగాన్ని పెంచి, కుడిపక్క ఉన్న మోటార్‌ల వేగాన్ని తగ్గించాలి. తద్వారా డ్రోన్‌ను కుడికి లేదా ఎడమకు సులభంగా కదిలించవచ్చు.

2. Pitch : ఏదైనా ఒక డ్రోన్‌ను అది ఉన్న ప్రదేశం నుండి ముందుకు గానీ లేదా వెనుకకు గానీ నడపడాన్ని Pitch అంటారు. డ్రోన్‌ను ముందువైపుకు అనగా మనవైపుకు కదిలించాలంటే ముందు వైపు ఉన్న రెండు మోటార్ల వేగాన్ని తగ్గించి, వెనుక వైపు ఉన్న మోటార్ల వేగాన్ని పెంచాలి. అలా కాకుండా డ్రోన్‌ను వెనుకకు అనగా మనం ఉన్న ప్రదేశం నుండి దూరంగా నడపాలంటే వెనుక వైపు ఉన్న మోటార్‌ల వేగాన్ని తగ్గించి, ముందువైపు ఉన్న మోటార్ల వేగాన్ని పెంచితే డ్రోన్ వెనుకకు వెళుతుంది.

3. Yaw : ఏదైనా ఒక డ్రోన్ అది ఉన్న ప్రదేశంలో కుడికి లేదా ఎడమ వైపుకు గుండ్రంగా తిరగడాన్ని Yaw అంటారు. డ్రోన్‌ను సవ్యదిశ (Clockwise direction) లో తిప్పాలి అనుకుంటే Anti Clockwise direction (అపసవ్యదిశ)లో రెండు మోటార్ల యొక్క వేగాన్ని పెంచి Clock wise direction లో తిరిగే మోటార్ల వేగాన్ని తగ్గించాలి.

కేవలం కొన్ని నిర్దిష్టమైన మోటార్‌ల యొక్క వేగాన్ని పెంచడం,

తగ్గించడం ద్వారా మనం డ్రోన్‌ను ఎటువైపు కావాలంటే అటువైపుకు కదిలించవచ్చు. డ్రోన్‌లలో Landing gear, Flight controller, The Reciever, The transmitter, GPS module, lithium battery, Camera లాంటి ఇంతర పరికరాలుంటాయి.

**ఇండియాలో నత్తనడకన డ్రోన్ల అభివృద్ధి ప్రాజెక్టులు**

చైనా, టర్కీలు ప్రపంచంలోనే అత్యున్నత శ్రేణి డ్రోన్లను ఎగుమతి చేస్తున్నాయి. టర్కీకి చెందిన "బేకర్" కంపెనీ డ్రోన్లు సిరియా, లిబియా, ఆర్మేనియాలలో అరాచకం సృష్టించాయి. 2011కు ముందు అమెరికా, బ్రిటన్, ఇజ్రాయిల్ మాత్రమే సాయుధ డ్రోన్లను వినియోగించగా, చైనా తన సరళీకృత ఎగుమతుల విధానంతో 2015 నుండి పాకిస్తాన్, ఇరాక్, నైజీరియా, సౌదీ, యూఏఈ, ఈజిప్ట్, జోర్డాన్లకు సరఫరా చేస్తున్నట్టు న్యూ అమెరికా. ఓఆర్‌జీ పేర్కొంది. పాకిస్తాన్ వద్ద సొంతంగా అభివృద్ధి చేసిన నెస్‌కామ్ బుర్రాక్ డ్రోన్ ఉన్నా, అది చైనా నుండి వింగ్‌లూంగ్ శ్రేణి సాయుధ డ్రోన్లను కొనుగోలు చేస్తోంది.

1998లో ఇజ్రాయిల్‌కు చెందిన **సెర్చెర్ మార్క్ 1** కొనుగోలుతో భారత డ్రోన్ల ప్రస్థానం మొదలైంది. దాదాపు 23 ఏళ్ళు గడుస్తున్నా మనదేశం సాయుధ డ్రోన్‌ను రూపొందించుకోలేదు. పాక్‌లో బుర్రాక్ సాయుధ డ్రోన్ 2009లో తొలి పరీక్ష జరుపుకొంటే 2013లో ఆదేశ వైమానిక దళంలో చేరింది. భారత్‌లో 2010లో మొదలుపెట్టిన **రుస్తుం-2 (తాపస్)** ప్రాజెక్ట్ మందకొండిగా సాగుతోంది. పాక్ కంటే వనరులు, నిధులు అధికంగా ఉన్నా ఈ ప్రాజెక్ట్ బాలారిష్టాలను దాటలేదు. దాడిచేసే సామర్థ్యం ఉన్న **ఘాతక్** మానవరహిత విమానం పరీక్షలు గత జులై మొదటి వారంలో ప్రారంభం అయ్యాయి. ఇజ్రాయిల్ నుంచి 90 **హెరాన్, హరాప్** డ్రోన్‌లను భారత సైన్యం కొనుగోలు చేసింది. హెరాన్‌లను నిఘా కోసం వాడుతున్నారు. హరాప్ ఆకాశంలో ఎగురుతూ గురి చూసి శత్రువుపై విరుచుకుపడుతుంది. ఈ తరహా డ్రోన్లను **'లాయిటర్ మ్యూనిషన్ (నింగిలో తారట్లాడే ఆయుధం)'** అంటారు. అమెరికా నుండి ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోళ్ళపై ఏళ్ళ తరబడి మళ్ళగుల్లాలు పడుతున్నారు. వాస్తవానికి దిగుమతి చేసుకొన్న డ్రోన్ల నిర్వహణలో అయ్యే ఖర్చులో పదోవంతుకూడా పరిశోధనలపై పెట్టడంలేదనే విమర్శలు ఉన్నాయి.



**మిలటరీ దాడులకు డ్రోన్లే ఎందుకు?**

ఆకాశ హర్మ్యాలను తలపించే భారీ లోహవిహంగాలు, శతఘ్నులు, యుద్ధట్యాంకులతో చేసే యుద్ధాలకు కాలం చెల్లిందని ఒక వేళ అవి శత్రువులకు దొరికితే వాటివల్ల భారీ స్థాయిలో వినాశనం తప్ప సాధించేది శూన్యమని, అదే డ్రోన్ల ద్వారా నిర్వహించే దాడులతో శత్రువు చేతికి దొరకకుండా, ఒకవేళ దొరికినా నష్టాన్ని కనిష్ఠస్థాయికి పరిమితం చేస్తూ వైరిపక్షాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీసే సౌలభ్యం ఉందని, ఇటీవల జరిగిన ఆర్మేనియా - అజర్ బైజాన్ యుద్ధం ఇదే చెబుతోందని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. డ్రోన్‌లను మిలటరీపరమైన దాడులకు ఉపయోగించేందుకు ఈ క్రింది అను కూలతలున్నాయని ఆ రంగానికి చెందిన నిపుణులు చెబుతున్నారు.

**1. చవకయినవి (Cheap) :**

డ్రోన్లు విపరీతంగా వాడుకలోకి రావడానికి ప్రధానకారణం సాంప్రదాయ యుద్ధ విమానాలతో పోలిస్తే వీటి ధర చాలా తక్కువ. మరియు యుద్ధ విమానాల దాడుల వల్ల కలిగే నష్టాల కంటే, రెట్టింపు నష్టాన్ని కలుగజేసి శత్రువులను కోలుకోలేని విధంగా దెబ్బతీయవచ్చు. సౌదీ అరేబియాకు చెందిన అరామ్‌కో చమురు శుద్ధి కర్మాగారంపై హౌతీ తిరుగుబాటుదారులు జరిపిన డ్రోన్ దాడులు ఇందుకు ప్రబల నిదర్శనం.

**2. రిమోట్‌తో నియంత్రణ (Remotely controlled) :**

దాడిచేసే వారు వారికి అనుకూలమైన ప్రదేశంలో ఉంటూ, శత్రుదేశంలోకి ప్రవేశించకుండానే వారికి ఎలాంటి అపాయం లేకుండా డ్రోన్లను రిమోట్‌ద్వారా నియంత్రిస్తూ, అవతలి పక్షంలోని సుదూర ప్రదేశాలలోని లక్ష్యాలను సైతం డ్రోన్లతో తుత్తునియలు చేయవచ్చు.

**3. సులభతర నిర్వహణ (Easy to operate) :**

డ్రోన్లకు సాధారణంగా ఎప్పుడో తప్ప ఎలాంటి భౌతిక పరమైన నష్టాలు జరగవు. అలాంటి నిరోధకతను కలిగి ఉంటాయి. డ్రోన్లను సేకరించడంగానీ, తద్వారా వాటిని నిర్వహించడంగానీ చాలా తేలిక, ఇందులో ఎలాంటి సంక్లిష్టతలకు తావుండదు. వాటిని సులువుగా ఎక్కడైనా మోహరించవచ్చు.

**4. ఖచ్చితత్వం (Prescision) :**

డ్రోన్లు జీపీఎస్ విధాన సహకారంతో నిర్దేశించిన లక్ష్యాలను సులువుగా, అత్యంత ఖచ్చితత్వాన్ని పాటించి ఛేదిస్తాయి.

**డ్రోన్ దాడులను నిలువరించలేమా?**

- భారత సరిహద్దులు దాటి అక్రమంగా దేశంలోకి ప్రవేశించే క్షిపణులు, యుద్ధవిమానాలు, హెలికాప్టర్లను పసిగట్టి వాటిని అడ్డుకునే రాడార్లతో కూడిన నిఘా వ్యవస్థను భారత రక్షణ వ్యవస్థ కల్గి ఉంది.
- కానీ 60 సెం.మీ. నుండి 2 అడుగుల పొడవుతో అతి సూక్ష్మమైన పరిమాణం కలిగి, AUSA (Association of united States Army) నివేదిక ప్రకారం గంటకు 125 నుండి 950 కి.మీ. వేగంతో ప్రయాణిస్తూ సరిహద్దులు దాటి దేశంలోకి అక్రమంగా ప్రవేశించే డ్రోన్లను పసిగట్టే నిఘా వ్యవస్థ ఇండియా దగ్గర లేదు.
- సాంప్రదాయ యుద్ధ విమానాలు ఎక్కువ ఎత్తులో ఎగరడం వల్ల, రాడార్లు వాటిని సులువుగా గుర్తించి, భూమిపై నున్న నిఘా కేంద్రాలకు (Ground Stations) హెచ్చరికలు జారీ చేస్తాయి. కానీ డ్రోన్లు తక్కువ పరిమాణం కలిగి, తక్కువ ఎత్తులో ఎగరడం

వల్ల రాడార్లు వాటిని గుర్తించలేవు.

## అంతర్జాతీయంగా డ్రోన్లను నిరోధించే సాంకేతికత - తీరుతెన్నులు

"కేవలం డ్రోన్లతోనే 100 బిలియన్ డాలర్ల సైనిక పరికరాలను ధ్వంసం చేశాం" అని ఆర్మేనియాతో యుద్ధం తరువాత అజర్‌బైజాన్ అధ్యక్షుడు తెలిపారు. దీన్నిబట్టి డ్రోన్ల సత్తాను మనం అర్థం చేసుకోవచ్చు. ఆర్మేనియా సాంప్రదాయ యుద్ధం చేస్తే అజర్‌బైజాన్ వ్యూహాత్మకంగా సైనిక ప్రాంతాలపై నిప్పులు కక్కే డ్రోన్లతో విరుచుకుపడి కీలక విజయాలు సాధించింది.

ఈ నేపథ్యంలో అమెరికా, బ్రిటన్, ఇజ్రాయిల్ సహా చాలా దేశాలు డ్రోన్లను అడ్డుకునే సాంకేతికతను అభివృద్ధి పరచడంపై దృష్టి సారించాయి. పాలస్తీనా ఉగ్రవాద సంస్థ హమాస్ రాకెట్లను నిరోధించడానికి "ఐరన్ డోమ్" వ్యవస్థను రూపొందించిన ఇజ్రాయిల్ రక్షణ సంస్థ **రఫేల్ "డ్రోన్ డోమ్"** అనే కొత్త సాంకేతికతను అభివృద్ధి చేసింది. ఇది డ్రోన్లను గుర్తించి వాటిని కెమెరాలను పనిచేయకుండా చేస్తుంది. శక్తివంతమైన లేజర్ పుంజాలతో కచ్చితంగా డ్రోన్‌లను నేలకూల్చగలదు. రాత్రివేళ కూడా ఇది పనిచేస్తుంది. అమెరికాకు చెందిన **ఫోర్టెమ్ టెక్నాలజీ** ఇదే తరహాలో ఇంటర్ సెప్టర్ డ్రోన్‌ను తయారు చేసింది. దీని పేరు **"డ్రోన్ హంటర్"**. ఇది ఒక వలలాంటి పరికరంతో డ్రోన్‌ను బంధించి నేలకు దింపుతుంది. ఆస్ట్రేలియాకు చెందిన ప్రైవేట్ సంస్థ డ్రోన్ షీల్డ్.. డ్రోన్ల రేడియో ఫ్రీక్వెన్సీని అడ్డుకొని, వీడియోకు అంతరాయం కలిగిస్తుంది. ఫలితంగా సదరు డ్రోన్ వెంటనే నేలపైకి దిగడమో, ఆపరేటర్ దగ్గరకు వెనుదిరగడమో చేస్తుంది.




D.G.C.A,Govt. of India

## డ్రోన్లను నిరోధించే టెక్నాలజీ - ఇండియా :

హైదరాబాద్‌లో ఉన్న రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) అక్రమంగా ప్రవేశించే డ్రోన్లను గుర్తించి, నాశనం చేసే సాంకేతిక పరిజ్ఞానాన్ని (Detect and destory technology)ని అభివృద్ధి చేసింది. దీనిని **డీ-4** అనిపిలుస్తారు. గత ఏడాది అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత పర్యటనలో దీన్ని మోహరించారు. అదే ఏడాది ఢిల్లీలో ఎర్రకోటవద్ద స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లోనూ ఉపయోగించారు. ఇది 3 కి.మీ. దూరంలోని డ్రోన్లను గుర్తించి జామ్ చేయగలదు. దీనినే సాంకేతిక పరిభాషలో **Softkill** అంటారు. 1-2.5 కి.మీ. దూరంలోని లోహ విహంగాలపై లేజర్ ఆయుధాన్ని ప్రయోగించగలదు. దీనినే **Hardkill** అంటారు. అయితే దీని పరిధి తక్కువగా ఉంది. వీటిని భారీస్థాయిలో ఉత్పత్తి చేయాల్సి ఉంది. ఈ వ్యవస్థ పరిమిత ప్రదేశాలకు వాడే రక్షణ వ్యవస్థగా మాత్రమే ఉపయోగపడుతుంది.

భారత నౌకాదళం (indian Navy) ఇజ్రాయిల్ నుండి డ్రోన్లను కూల్చే **స్మాష్ 2000 ప్లస్** రైఫిళ్ళను కొనుగోలు చేసింది. తాజాగా డ్రోన్లను ఎదుర్కొనే **ఈఎల్ఐ 4030** వ్యవస్థలను కూడా భారత్ కొనుగోలు చేసింది. అదేవిధంగా జెన్‌టెక్నాలజీ సిద్ధం చేసిన **జెడ్‌పడీస్** వ్యవస్థ 15 కి.మీ. పరిధిలోపు వరకే రక్షణ ఇవ్వగలదు. జటాయు సంస్థకు చెందిన **డ్రోన్ నిరోధక రైఫిల్** 15 కి.మీ దూరంలో లక్ష్యాలను ప్రత్యేక తరంగాల ద్వారా నిర్వీర్యం చేయగలదు. ఇవి కాకుండా హైదరాబాద్‌కు చెందిన గ్రీన్ రోబోటిక్స్ సంస్థ **ఇంద్రజాల్** అనే కొత్త సాంకేతికను అందుబాటులోకి తెచ్చింది. దీని సహకారంతో 1000-2000 చ॥కి॥మీ పరిధిలో పనిచేయగల సత్తా ఈ టెక్నాలజీ సొంతమని ఆ సంస్థ చెబుతోంది. పాకిస్తాన్ సరిహద్దు పొడవునా యాంటీడ్రోన్ వ్యవస్థను నెలకొల్పాలంటే చాలా ఖర్చుతో కూడిన పని. అయితే ఇంద్రజాల్‌తో ఆ ఖర్చును తగ్గించుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. దీన్ని కృత్రిమ మేధ, రోబోటిక్స్ ఆధారంగా రూపొందించారు.

## డ్రోన్ల నిర్వహణా నిబంధనలు

- డ్రోన్ నిబంధనలు - 2021 పేరిట పౌర విమానయాన శాఖ కొన్ని నిబంధనలు జారీ చేసింది. ఈ ఏడాది మార్చి నుండి అమల్లోకి వచ్చిన, మానవరహిత విమాన వ్యవస్థల నిబంధనలు-2021 స్థానంలో వీటిని తీసుకురావడం జరిగింది. వీటి ప్రకారం...
  - డ్రోన్లను నిర్వహించేందుకు నింపాల్సిన దరఖాస్తుల సంఖ్యను 25 నుండి 5కు తగ్గించారు.
  - అలాగే ఒక్కో ఆపరేటర్ 4 రకాల రుసుములు చెల్లిస్తే సరిపోతుంది. ప్రస్తుతం 72 రకాల ఛార్జీలు వసూలు చేస్తున్నారు.
- చెల్లించాల్సిన రుసుములకు డ్రోన్ల పరిమాణంతో ఎలాంటి సంబంధం ఉండదు. ఉదా॥కు రిమోట్ పైలెట్ లైసెన్స్ కోసం రుసుమును రూ.3వేల (భారీ డ్రోన్‌కు) నుండి రూ.100కు (అన్ని విభాగాల డ్రోన్లకు) తగ్గించారు.
- పెర్‌ఫార్మెన్స్, నిర్వహణ, దిగుమతి క్లియరెన్స్ ధృవీకరణ పత్రాలు, ఆపరేటర్ పర్మిట్, ఆర్ అండ్ డీ సంస్థ ధృవీకరణ, విద్యార్థి రిమోట్ పైలెట్ లైసెన్స్, విశిష్ట అధీకృత సంఖ్య, విశిష్ట ప్రొటోటైప్ గుర్తింపు సంఖ్య, గగనయాన సామర్థ్య సర్టిఫికెట్ వంటివి అవసరం లేదు.
- గ్రీన్ జోన్లతో 400 అడుగుల ఎత్తు వరకు ఎలాంటి అనుమతులు అవసరం లేకుండానే డ్రోన్లను నడుపుకోవచ్చు. విమానాశ్రయ ప్రహరీ గోడ నుంచి 8-12 కి.మీ. మధ్య ఉన్న ప్రాంతంలో 200 అడుగుల ఎత్తు వరకూ వీటిని నిర్వహించుకోవచ్చు.
- గగనతల మ్యాప్‌లో రెడ్, ఎల్లో జోన్లకు వెలుపలి ప్రదేశాల్లో 400 అడుగల ఎత్తు వరకు ఉండే ప్రాంతాన్ని **గ్రీన్ జోన్**గా పేర్కొంటారు.

- డ్రోన్ల బదిలీ, రిజిస్ట్రేషన్‌లను సరళీకరించారు.
- మైక్రోడ్రోన్ల (వాణిజ్యేతర అవసరాలకు), నానో డ్రోన్ల ఆపరేటర్లకు పైలెట్ లైసెన్సు అవసరం లేదు. ఉల్లంఘనలకు పాల్పడే వారికి విధించే గరిష్ఠ జరిమానాను లక్షకు తగ్గించారు.
- డ్రోన్‌ను భారత్‌లో నడపాలనుకున్న సందర్భంలోనే అది ఏ రకానికి చెందింది, దాని విశిష్ట గుర్తింపు సంఖ్య వంటి వివరాలు అవసరమవుతాయి.
- సరకుల బట్వాడాకు ప్రత్యేక డ్రోన్ నడవాలను అభివృద్ధి చేస్తారు.
- దేశంలో డ్రోన్ అనుకూల నియంత్రణా వ్యవస్థను తెచ్చేందుకు ప్రోత్సాహక మండలిని ఏర్పాటు చేస్తారు.

**డ్రోన్లు-అనువర్తనాలు**

**I వ్యవసాయం (Agriculture)**

- డ్రోన్లు పంట పొలాలపై ఎగురుతూ పొలానికి సంబంధించిన నీటిపారుదలకు సంబంధించిన సమస్యలు, నేలలు – వాటి రకాలు, పంటలకు సోకిన వివిధ రకాల తెగుళ్ళకు సంబంధించిన సమాచారాన్ని స్పష్టమైన చిత్రాల రూపంలో అందజేస్తాయి.



- రైతు ఆరోగ్యంగా ఉన్న మొక్క, అనారోగ్యంగా ఉన్న మొక్కల మధ్య ఉన్న తేడాను తన కంటితో స్పష్టంగా గుర్తించలేక పోవచ్చు. కానీ డ్రోన్స్ వాటి యొక్క హైరిజల్యూషన్ కెమెరాలతో తీసే చిత్రాలు, చిన్న లోపాన్ని కూడా స్పష్టంగా గుర్తించేంత నాణ్యతను కల్గి ఉంటాయి.
- డ్రోన్లతో పురుగుమందులను పంటలపైన వేగంగా పిచికారీ చేయవచ్చు.
- పొలాలలో డ్రోన్లద్వారా విత్తనాలు కూడా చల్లవచ్చు.

పైన చెప్పిన విధంగా డ్రోన్లను వినియోగించుకోవడం వల్ల రైతు తన పంట దిగుబడిని గణనీయంగా పెంచవచ్చు.

**II వైద్య ఆరోగ్యరంగం (Health Care Sector) :**

- మందులు, రక్తము, ఇతర ఔషధ సంబంధిత సాంకేతిక పరిజ్ఞానాన్ని రహదారి సౌకర్యంలేని సుదూర ప్రాంతాలకు సులువుగా, వేగంగా చేరవేయవచ్చు.
- అత్యవసరంగా అవయవాలు అవసరమైనవారికి కావలసిన అవయవాలను ఎయిర్ అంబులెన్స్ విధానంలో డ్రోన్ల ద్వారా త్వరితగతిన అందజేయవచ్చు.

**III విపత్తు న్విహణ (Diaster management ) :**

విపత్తు ప్రభావిత ప్రాంతాలను పర్యవేక్షించి జరిగిన నష్టాన్ని మదింపుచేయడంలో, బాధితులను గుర్తించడంలో వారికి కావలసిన సహాయ సహకారాలను అందించడంలోనూ డ్రోన్లు సమర్థవంతమైన పాత్ర పోషిస్తాయి.

**IV పట్టణ ప్రణాళిక విభాగం (Urban planing Dept) :**

పట్టణ ప్రాంతాల్లో రద్దీని నివారించడానికి, పచ్చదనాన్ని పెంచేందుకు కావలసిన భూములను గుర్తించి, వాటిని అభివృద్ధి పరచడంలో డ్రోన్లు కీలకపాత్ర పోషిస్తాయి. ఉదా : ఇటీవల గ్రేటర్ చెన్నై మున్సిపల్ కార్పొరేషన్ డ్రోన్ల ద్వారా భూములను మ్యాపింగ్ చేసిన తొలి కార్పొరేషన్‌గా చరిత్ర సృష్టించింది.

**V అంతరించి పోతున్న జాతుల పరిరక్షణ (Conservation of endangered species) :**

అంతరించిపోతున్న విభిన్న రకాల మొక్కలు మరియు జంతువులను గుర్తించడంలో కూడా డ్రోన్లు సహకారమందిస్తాయి.

**VI వాతావరణ అంచనా (Weather fore casting) :**

డ్రోన్లు ఆకాశంలో సంచరిస్తూ వాతావరణంలో సంభవిస్తున్న మార్పులను నిరంతరం పర్యవేక్షిస్తూ – పరిసరాలలోనూ మరియు వాతావరణంలోనూ సంభవిస్తున్న విపరీత మార్పుల్ని అవగాహన చేసుకొనేందుకు తోడ్పడతాయి.

**VII వ్యర్థ పదార్థాల నిర్వహణ (Waste Management) :**

పట్టణ ప్రాంతాల్లో పేరుకుపోయే చెత్తను తొలగించడంలోనూ మరియు సముద్రాలలోని వ్యర్థాలను తొలగించి శుభ్రపరచడంలోనూ డ్రోన్లు ఇతోధిక సేవలందిస్తాయి. ఉదా॥ రన్‌మెరైన్ సంస్థ విడుదల చేసిన రూంబాడ్రోన్

**VIII గనులు :** భూగర్భంలో దాగి ఉన్న విలువైన ఖనిజాలు, ముడి వస్తువులు, రాళ్ళు వంటి వాటిని గుర్తించడంలో డ్రోన్లు వెలకట్టలేని సేవలు అందిస్తాయి. మానవ ప్రయత్నంతో ఇలాంటి విధులు నిర్వర్తించడం చాలా కష్టం.

**IX సరుకుల బట్వాడా :** అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, స్నాప్‌డీల్ లాంటి ఇ-కామర్స్ సంస్థలు రద్దీ ఉన్న నగరాలలో డ్రోన్ల ద్వారా తమ సరుకులను బట్వాడా చేస్తున్నాయి.

**చివరగా :** మనదేశానికి పొరుగునున్న చైనా, మనకన్నా చిన్నదేశమైన ఇజ్రాయిల్ సాంకేతిక రంగంలో నిరంతరం సంభవించే మార్పులను ఒడుపుగా ఒడిసి పట్టుకుంటూ ప్రపంచంలో తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సాధించగలిగాయి. మనదేశం కూడా సాంకేతిక రంగంలో సంభవించే ప్రగతిని అందిపుచ్చుకునేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇందుకోసం పరిశోధన మరియు అభివృద్ధి రంగాలకు (ఆర్ & డీ) భూరి నిధుల్ని కేటాయించడంతోపాటు విభాగాల వారిగా ప్రత్యేక కార్యదళాలను (టాస్క్‌ఫోర్స్) ఏర్పాటు చేసుకోవాలి. అప్పుడే రక్షణ రంగంతో పాటు సాంకేతిక పరంగా తలెత్తే ఎలాంటి విపత్తులనైనా సులువుగా అధిగమించవచ్చు.

-పుట్టా పెద్ద ఓబులేసు,
m : 9550290047
e : obu.jmd@gmail.com



### భారత్‌లోనే అత్యంత సుందరమైన కట్టడం

# హుమాయూన్ సమాధి

## 1993లో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా ప్రకటించిన యునెస్కో

హుమాయూన్ సమాధి ఢిల్లీ మొఘల్ నిర్మాణానికి పర్యాయ పదంగా మారిన గొప్ప రాజవంశ సమాధులలో మొదటిది. హుమాయూన్ సమాధి మొఘల్ నిర్మాణాల సమూహం. ఇది ఢిల్లీలోని తూర్పు నిజాముద్దీన్ ప్రాంతంలో ఉంది. తాజ్ మహల్ నిర్మాణానికి ముందు యిదే భారతదేశంలోని అత్యున్నత స్థాయి కట్టడం. హుమయూన్ సమాధి 27.04 హెక్టార్లలో ఉంది. ఇందులో ఇతర సమకాలీన, 16వ శతాబ్దపు మొఘల్ తోట సమాధులు నీలా గుంబాడ్, ఇసా ఖాన్, బు హాలీమా, అఫ్సర్ వాలా, బార్బర్స్ టూంబ్, హుమయూన్ సమాధి నిర్మాణానికి హస్తకళాకారులు పనిచేసిన సముదాయం, అరబ్ సెరాయ్ ఉన్నాయి.

హుమయూన్ సమాధి 1560లో వారి మరణాంతరం, అతని భార్య హమీదా బేగం ఆదేశానుసారం నిర్మాణం జరిగింది. హుమయూన్ కుమారుడు గొప్ప చక్రవర్తి అక్బర్ యొక్క పోషకత్వంతో, పెర్షియన్, భారతీయ హస్తకళాకారులు ఇస్లామిక్ ప్రపంచంలో ఇంతకు ముందు నిర్మించిన సమాధి కంటే చాలా గొప్పగా, తోట-సమాధిని నిర్మించడానికి కలిసి పనిచేశారు. 1562లో నిర్మాణపు పనులు ప్రారంభమయ్యాయి. దీని ఆర్కిటెక్ట్ సయ్యద్ ముహమ్మద్ ఇబ్న్ మిరాక్ గియాసుద్దీన్, తండ్రి మీరక్ గియాసుద్దీన్. వీరిని 'ఇరాక్' నుండి రప్పించారు. హుమాయున్ యొక్క తోట-సమాధి చార్బాగ్ (ఖురాన్ స్వర్గం యొక్క నాలుగు నదులతో ప్రాతినిధ్యం వహిస్తున్న నాలుగు క్వాడ్రంట్ గార్డెన్) యొక్క ఉదాహరణ. కాలువలు ద్వారా చేరిన కొలనులతో ఈ ఉద్యానవనం దక్షిణాన ఉన్న ఎత్తైన ద్వారాల నుండి, పడమర నుండి తూర్పు, ఉత్తర గోడల మధ్యలో ఉన్న మంటపాలతో నిర్మించబడింది.

సమాధి కూడా ఎత్తైన, విశాలమైన టెర్రస్ ప్లాట్‌ఫారమ్‌పై నాలుగు వైపులా రెండు బే డీప్ వాల్టెడ్ సెల్స్‌తో నిలుస్తుంది. ఇది నాలుగు వైపులా పొడవాటి చాంఫెర్డ్ అంచులతో క్రమరహిత అష్టభుజి ప్రణాళికను కలిగి ఉంది. ఇది 42.5 మీటర్ల ఎత్తైన డబుల్ గోపురం,





స్తంభాల కియోస్క్‌లు (ఛత్రిస్) చుట్టూ పాలరాతితో కప్పబడి ఉంది. సెంట్రల్ ఛత్రిల గోపురాలు మెరుస్తున్న సిరామిక్ పలకలతో అలంకరించబడ్డాయి. ప్రతి వైపు మధ్యలో పెద్ద వంపు వాల్ట్‌లు లోతుగా తగ్గుతాయి, వాటి ముఖభాగంలో చిన్న వాటి వరుస ఉంటుంది.

ఇంటీరియర్ గ్యాలరీలు లేదా కారిడార్‌ల ద్వారా పరస్పరం అనుసంధానించబడిన గోడ నిర్మాణం కంపార్ట్‌మెంట్‌లతో కూడిన పెద్ద అష్టభుజి గది. ఈ అష్టభుజి ప్రణాళిక రెండవ అంతస్తులో పునరావృతమవుతుంది. ఈ నిర్మాణం ఎరుపు ఇసుకరాయిలో తెలుపు, నలుపు పొదిగిన పాలరాతి అంచులతో కూడిన రాతితో ఉంటుంది.

దీన్ని నిర్మించటానికి 8 సంవత్సరాల కాలం పట్టింది. తాజ్ మహల్ నిర్మాణానికి పూర్వం దీనిని భారత్‌లోనే అత్యంత సుందరమైన కట్టడంగా పరిగణించేవారు. దీనికి 1993లో యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా లభించింది

### చరిత్ర

హుమాయున్ సమాధి పైకప్పుకి సిరామిక్ పలకలతో లాపిస్ బ్లూ, నీలం, ఆకుపచ్చ, తెలుపు, పసుపు రంగులలో మొఘలులు ఉపయోగించే టైల్ తయారీ పద్ధతులు ఉపయోగించారు. దీని పరిరక్షణ నిర్వహణపై కొంత నిర్లక్ష్యం వహించారు. అందుచేత చాలా టైల్స్ పడిపోయి, ధ్వంసం చేయబడ్డాయి.

టైల్స్ నమూనాను తెలియ చేయడంలో సహాయపడ్డాయి. ఇంత పెద్ద స్థాయిలో ఎర్ర ఇసుకరాయిని ఉపయోగించిన మొదటి నిర్మాణం హుమయూన్ సమాధి మాత్రమే. భారత ఉపఖండంలోని మొట్టమొదటి తోట-సమాధి కూడా ఇదే.

హుమాయూన్ తోట సమాధిని 'మొఘలుల వసతిగృహం' అని కూడా పిలుస్తారు. ఎందుకంటే 150 మంది మొఘల్ కుటుంబ సభ్యుల శవాలు యిక్కడ ఖననం చేయబడ్డాయి.

ఈ సమాధి 14వ శతాబ్దపు సూఫీ సన్యాసి, హజ్రత్ నిజాముద్దీన్ లియా కేంద్రంగా అత్యంత ప్రాచీనమైన పురావస్తు నేపథ్యంలో ఉంది. సాధువు సమాధి దగ్గర ఖననం చేయడం శుభప్రదంగా పరిగణించబడుతున్నది. ఏడు శతాబ్దాల చరిత్ర కలిగిన సమాధి భవనం యిది. ఈ ప్రాంతం భారతదేశంలో మధ్యయుగ ఇస్లామిక్ భవనాల సమిష్టి కేంద్రంగా మారింది.

### ప్రమాణాలు:

హుమాయూన్ తోట-సమాధి స్మారక స్థాయిలో నిర్మించబడింది. ఇక్కడ మొదటిసారిగా, పవిత్ర ఖురాన్‌లో స్వర్గం యొక్క వర్ణనతో ప్రేరణ పొందిన ఒక తోట సెట్టింగ్-చార్-బాగ్ సృష్టించడంతో సహా ముఖ్యమైన నిర్మాణ ఆవిష్కరణలు జరిగాయి. ఇక్కడ సాధించిన స్మారక స్కేల్ మొఘల్ సామ్రాజ్య ప్రాజెక్టుల లక్షణంగా మారడం, తాజ్ మహల్ నిర్మాణంతో ముగిసింది.

హుమాయూన్ సమాధి, 16వ శతాబ్దపు ఇతర తోట సమాధులు మొఘల్ శకం తోట-సమాధుల ప్రత్యేక సమిష్టిగా ఉన్నాయి. స్మారక స్కేల్, ఆర్కిటెక్చర్ రూపకల్పన, గార్డెన్ సెట్టింగ్ ఇస్లామిక్ గార్డెన్-టూంబ్స్‌లో అత్యుత్తమమైన వాటికి హుమాయూన్ సమాధి భారతదేశంలో మొట్టమొదటి ముఖ్యమైన ఉదాహరణ. అన్నింటికంటే ఉపఖండంలో ఎక్కువ భాగం ఏకీకృతం చేసిన శక్తివంతమైన మొఘల్ రాజవంశం యొక్క చిహ్నం.

### ప్రామాణికత :

హుమాయూన్ సమాధి యొక్క ప్రామాణికత. ఇతర నిర్మాణాలు, తోట దాని అసలు రూపాలు, డిజైన్, మెటీరియల్స్, సెట్టింగ్‌లో ఉంది. సమాధి, దాని చుట్టుపక్కల నిర్మాణాలు గణనీయంగా వాటి అసలు స్థితిలో ఉన్నాయి. అధిక నాణ్యతతో ఉన్నాయి. నిర్మాణాలపై జరుగుతున్న పరిరక్షణ పనులు, వాటి ప్రామాణికతను తిరిగి పొందడానికి సున్నం మోర్టార్, బిల్డింగ్ టూల్స్, టెక్నిక్‌ల వంటి సాంప్రదాయ పదార్థాలను ఉపయోగించడంపై దృష్టి సారించాయి. ముఖ్యంగా పైకప్పు నుండి కాంక్రీట్ పొరలను తొలగించడం, సున్నం-కాంక్రీటు ద్వారా భర్తీ చేయడం, పునాదుల నుండి సిమెంట్ ప్లాస్టర్, అసలైన నమూనాలలో వలె సున్నం మోర్టార్‌తో భర్తీ చేయడం, అసలు ప్లాట్‌ఫామ్‌ని తెలిసేలా చేయడానికి, రీసెట్ చేయడానికి కింది ప్లాట్‌ఫారమ్ నుండి కాంక్రీట్ తొలగింపు లాంటి ప్రయత్నాలు జరిగాయి. కాంప్లెక్స్‌లోని అన్ని తోట-సమాధులపై ఇదే విధమైన పరిరక్షణ విధానం ఉపయోగించ బడుతోంది.

### రక్షణ, నిర్వహణ అవసరాలు :

ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా నిర్వహణలో ఉన్న ఇతర సైట్‌ల మాదిరిగానే, పురాతన కట్టడాలు, పురావస్తు ప్రదేశాలు,



అవశేషాల చట్టం 1958, నియమాలు 1959, పురాతన కట్టడాలు, పురావస్తు ప్రదేశాలు, అవశేషాలు (సవరణ, ధ్రువీకరణ) వంటి చట్టాల ద్వారా, చట్టం 2010, ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 1957, భూ సేకరణ చట్టం 1894, ఢిల్లీ అర్బన్ ఆర్ట్ కమిషన్ చట్టం 1973, అర్బన్ ల్యాండ్ (సీలింగ్, రెగ్యులేషన్) చట్టం 1976, పర్యావరణ కాలుష్య చట్టం 1986 వంటి చట్టాల ద్వారా తగిన రక్షణ వుంది.

**ప్రవహించే నీరు :**

మొఘల్ చార్-బాగ్, హుమయూన్ సమాధి వద్ద భూగర్భ టెర్రకోట గొట్టాలు, ఆక్వేడక్ట్‌లు, ఫౌంటైన్‌లు, నీటి కాలువలు తోటలలోని కొన్ని అంశాలు. ప్రధాన పరిరక్షణ పనులు సమగ్రమైన పురావస్తు పరిశోధన, ఆర్కైవల్ పరిశోధన, డాక్యుమెంటేషన్‌పై ఆధారపడి ఉన్నాయి. తోటలోకి ప్రవహించే నీటిని పునరుద్ధరించే ప్రక్రియను పురావస్తు సర్వే ఆఫ్ ఇండియా, ఆగా ఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ బహుళ క్రమశిక్షణ బృందం చేపట్టింది.



డైరెక్టర్ జనరల్, ASI అదనపు డైరెక్టర్ జనరల్, ASI ప్రాంతీయ డైరెక్టర్, డైరెక్టర్ (పరిరక్షణ), సూపరింటెండింట్ ఆర్కియాలజిస్ట్, ASI ఢిల్లీ సర్కిల్‌తో కూడిన కోర్ కమిటీ ఆగాఖాన్ ట్రస్ట్ ద్వారా సంస్కృతి కోసం అమలు చేస్తున్న అన్ని పనులను సమీక్షిస్తుంది. పరిరక్షణ పనులు ఎప్పటికప్పుడు స్వతంత్రంగా సమీక్షించబడతాయి.

ప్రక్కనే ఉన్న 70 ఎకరాల సుందర్ నర్సరీ మరియు అందులో ఉన్న మొఘల్ స్మారక చిహ్నాలను సందర్శకులను అనుమతించే ఒప్పందాలతో సహా నిర్వహణ వ్యవస్థ యొక్క నిరంతర నిర్వహణకు భాగస్వామ్య నిర్వహణ ప్రణాళిక అమలు కీలకం. హుమాయూన్ సమాధి సైట్ కోసం అదనపు భద్రతా అవసరాలు పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ప్రత్యేకించి సందర్శకుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న దృష్ట్యా విజిటర్ మేనేజ్‌మెంట్‌కు ఇన్‌ఫ్రాస్ట్రక్షన్ సెంటర్ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి మార్గదర్శకాల నిర్వచనం కూడా అవసరం.

ఆస్తి యొక్క భౌతిక అమరిక, ఉత్తరాన అనేక వందల ఎకరాల పచ్చదనం, బఫర్ జోన్‌లో ఉన్న అదనపు భవనాల పరిరక్షణకు కూడా దోహదపడింది. వీటి ప్రక్కనే ఉన్న సుందర్‌వాలా, బాటషెవాలా కాంప్లెక్స్‌లలో తోట సమాధులు ఉన్నాయి. లిఖించబడిన ఆస్తి యొక్క పరిమాణం యొక్క అవగాహనకు దోహదం చేస్తున్నందున ఈ భవనాలు కూడా ముఖ్యమైనవి. అందువల్ల బఫర్ జోన్ వద్ద తగిన రక్షణ, నిర్వహణ చర్యలు క్రమపద్ధతిలో అమలు చేయాల్సిన అవసరం ఉంది.

**నిర్మాణ అద్భుతాలను కోల్పోయింది**

ASI, అగా ఖాన్ ట్రస్ట్ ఈ స్మారక చిహ్నంలోని ఎనిమిదవ పందిరిపై టైల్స్ పునర్నిర్మించింది. అసలు రంగులలో, అసలు బ్లూప్రింట్‌లను ఉపయోగించి హుమాయూన్ సమాధి కోల్పోయిన నిర్మాణ అద్భుతాలను తిరిగి పొందడానికి కృషి చేసింది. ఈ స్మారక చిహ్నంపై ఎనిమిది కానోపీలు సిద్ధంగా ఉన్నాయి. ఇది నిజానికి నీలం, పసుపు, ఆకుపచ్చ రంగు పలకలను కలిగి ఉంది. మొఘల్ డిజైన్, వాస్తుశిల్పం ప్రకారం మూల నిర్మాణ రూపానికి భంగం కలగకుండా పునరుద్ధరించబడుతుంది.

టైల్స్ పునర్నిర్మాణ ప్రక్రియ చాలా సుదీర్ఘమైన ప్రక్రియ. మొఘల్-యుగం టైల్స్ అసలు డిజైన్, కూర్పును అర్థం చేసుకోవడానికి వివరణాత్మక అధ్యయనాలను కలిగి ఉందని నిపుణులు తెలిపారు.

ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ASI) డైరెక్టర్ జనరల్ కె.ఎన్.శ్రీవాస్తవ ఇలా అన్నారు. "మేము స్మారక చిహ్నంపై ఆనాటి అసలైన నీలిరంగు టైల్ పనిని పునర్నిర్మించబోతున్నాం. ఈ స్మారక చిహ్నం ప్రపంచ వారసత్వ ప్రదేశం కాబట్టి, మేము ప్రణాళిక గురించి, పరిరక్షణ పనుల పురోగతి గురించి యునెస్కోను అప్‌డేట్ చేయాలి.






పరిరక్షణ సూత్రాల ప్రకారం, స్మారక కట్టడాలు అసలు డిజైన్, ఆకారం ప్రకారం సంరక్షించబడాలి. కోల్పోయిన నీలిరంగు టైల్ పనిని పునర్నిర్మించడం సమాధి యొక్క నిర్మాణ అవసరం.

ASI అధికారుల ప్రకారం, సమాధి పైకప్పుపై ఉన్న చిన్న పందిరిలను ఆ సమయంలో సాంప్రదాయంగా లాపిస్ బ్లూ, నీలం, ఆకుపచ్చ, తెలుపు, పసుపు రంగులలో సిరామిక్ టైల్స్‌తో అలంకరించారు. "ఈ అద్భుతమైన రంగులు నేపథ్యంలో పాలరాతి గోపురం యొక్క విరుద్ధమైన పాల తెల్లదనం ద్వారా హైలైట్ చేయబడ్డాయి. 19వ శతాబ్దం ప్రారంభంలో, చాలావరకు అసలు పలకలు రాలిపోవడం ప్రారంభించాయి. నేడు వాటి జాడలు మాత్రమే మిగిలి ఉన్నాయి" అని సీనియర్ ASI అధికారి పేర్కొన్నారు.

టైల్ పని జాడలు అసలు నమూనాను వెల్లడించడానికి ఆధారంగా ఉపయోగపడ్డాయి అని నిపుణులు తెలిపారు. రూర్కీ, ఆక్స్‌ఫర్డ్, బార్సిలోనాలోని ప్రయోగశాలలు టైల్ నమూనాలను పరీక్షించాయి. "అంతర్జాతీయ వర్క్‌షాప్-యునెస్కో మరియు ASI సహ-స్పాన్సర్‌గా-హుమాయున్ సమాధి టైల్ పనిని ఏప్రిల్ 2009 ప్రారంభించారు. పాడైన టైల్ పని పునరుద్ధరణతో సహా సమాధి పందిరిపై పలకల పరిరక్షణ కోసం సాధ్యమైన పరిష్కారాలను కనుగొన్నారు " అని అధికారులు తెలిపారు. ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, ఇండియా, ఇరాన్, కిర్గిస్తాన్, పాకిస్తాన్, తజికిస్తాన్, తుర్క్‌మెనిస్తాన్, ఉజ్బెకిస్తాన్ తొమ్మిది టైల్ ఉత్పత్తి దేశాల నుండి 40 మంది వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు.

చరిత్రకారుల ప్రకారం లోధి, మొఘల్ కాలం నాటి నిర్మాణాలలో టైల్ పని ఒక ముఖ్యమైన అంశం. టైల్ పని అవశేషాలు ఢిల్లీలోని అనేక స్మారక కట్టడాలపై చూడ వచ్చు. ఏదేమైనా మొఘలులు అనుసరిస్తున్న టైల్ తయారీ సంప్రదాయాలు శతాబ్దాలు నాటి నుండి వున్నాయి. అందువల్ల పలకలు పడిపోయినప్పుడు, ధ్వంసం చేసినప్పుడు పరిరక్షణ పరంగా తీసుకునే చర్యలు సులభతర మవుతాయి.

టైల్ పని ఒక ముఖ్యమైన నిర్మాణ అంశం. ఇది అంతర్లీన ఉపరితలాన్ని కూడా రక్షిస్తుంది. టైల్ పని కోల్పోవడంతో చారిత్రాత్మక మైన నిర్మాణం అందహీనంగా కనపడుతుంది.

"ఇప్పటికే ఉన్న టైల్ పని పరిరక్షణ గురించి అన్ని సైట్లలో ప్రాధాన్యత నివ్వాలి. అసలు పలకల నష్టాన్ని తగ్గించడానికి ప్రయత్నాలు చేయాలి. తప్పిపోయిన పలకలను భర్తీ చేసే ఏదైనా కొత్త టైల్ పని రంగు, ఆకృతి, కూర్పు, ఇతర భౌతిక, రసాయన లక్షణాలతో అసలైన వాటితో సరిపోలాలి. పరిరక్షణ పని అసలు నమూనాలను గౌరవించాలి" అని ఆగా ఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ (AKTC) రతీష్ నందా అంటున్నారు.

AKTC నిజాముద్దీన్ బస్తీలోని యువకులకు మొగల్ సంస్కృతి టైల్స్ ఉత్పత్తి చేయడానికి, దేశంలో టైల్ తయారీ సంప్రదాయాలను కాపాడటానికి శిక్షణ ఇస్తుంది.

హుమాయూన్ సమాధి వద్ద పరిరక్షణ పని ASI, AKTC, సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ (CPWD), మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ (MCD), అగా ఖాన్ ఫౌండేషన్‌ల మధ్య ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంలో భాగం.

ASI, AKTC అధికారులు సమాధి పైకప్పు నుండి సిమెంట్ కాంక్రీటు యొక్క మందపాటి పొరను తొలగించారు. కాంక్రీటు నిర్మాణంపై 10 లక్షల కిలోల ఒత్తిడిని కలిగిస్తోంది. బ్రిటీష్ పాలనలో స్మారక చిహ్నానికి నీరు చేరడాన్ని నివారించడానికి ఈ పొరను చేర్చారు. పైకప్పుపై ఉన్న నీటి పారుదల మార్గాలను కూడా అడ్డుకుంది. దీని వలన స్మారక చిహ్నానికి గణనీయమైన నష్టం వాటిల్లింది.

### ఏప్రిల్ 2016: ఫైనల్ పునరుద్ధరణ

తుఫాను తర్వాత రెండు సంవత్సరాల తరువాత హుమాయూన్ సమాధి కొత్త రూపును పొందింది. మొఘల్ చక్రవర్తి హుమాయూన్ యొక్క 16వ శతాబ్దపు సమాధి రెండు సంవత్సరాల క్రితం ఇసుక తుఫాను కారణంగా కోల్పోయిన అందాన్ని తిరిగి పొందింది. కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి మహేష్ శర్మ కొత్తగా 18 అడుగుల నిర్మాణాన్ని ఆవిష్కరించారు. ఇది 3.5 కేజీల బంగారంతో అలంకరించబడింది. ఇది రెండు సంవత్సరాల పాటు తీవ్రమైన





శ్రమతో రూపుదిద్దుకున్నది

"రెండు సంవత్సరాల కృషి తరువాత హుమాయూన్ సమాధి యొక్క చివరి లేదా కలాష్ పునరుద్ధరించబడింది. దాదాపు 100% స్వచ్ఛమైన రాగితో నిర్మించిన ఈ నిర్మాణ మూలకం హిందూ దేవాలయాలపై కనిపించే కలశం ద్వారా ప్రేరణ పొందింది. ఇది బహుళత్వ భారతీయ నిర్మాణ సంప్రదాయాలను సూచిస్తుంది" అని మంత్రి చెప్పారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మేక్ ఇన్ ఇండియా చొరవను ప్రస్తావిస్తూ శర్మ ఇలా అన్నారు. "రెండు సంవత్సరాల పాటు వడ్రంగులు, రాగి పని చేసేవారు, స్వర్ణ కారులు, తాపీ మేస్త్రీలు భారతదేశంలో శతాబ్దా లుగా సజీవంగా ఉన్న వారి సాంప్రదాయ సాధనాలు, సాంకేతికతలతో పనిచేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం యొక్క అనువర్తనంతో కలిపి ఈ యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం కోసం హుమాయూన్ సమాధి కలాష్ యొక్క ప్రామాణికమైన ప్రతిరూపాన్ని రూపొందించడంలో సహాయ పడింది. ఇది నిజంగా మేక్ ఇన్ ఇండియా."



సుల్తానేట్ కాలం నాటి సమాధులపై కనిపించే ఫైనల్స్ సాధారణంగా మూడు నుంచి ఐదు అడుగుల ఎత్తు మాత్రమే ఉంటాయి. కానీ హుమయూన్ సమాధిపై 18 అడుగుల ఫైనల్ ఇస్లామిక్ భవనాలకు గొప్ప ధోరణిని ఏర్పాటు చేసింది. "దాని అంతర్భాగం 22 అడుగుల చెట్ల చిట్టా. దానిపై ఇత్తడి శాసనం ద్వారా స్వచ్ఛమైన రాగి యొక్క 11 పాత్రలు అమర్చబడ్డాయి. మొత్తం మొఘలులు స్వచ్ఛమైన బంగారు పొరలతో పూర్తి చేసారు" అని ఒక నిపుణుడు చెప్పాడు.

తాజ్ మహల్ తరువాత ఇదే కాపర్ ఫైనల్‌ని ఉపయోగించింది. "సమాధి పైకప్పు మీద ఉన్న ఛత్రిలు లేదా పందిళ్లు రాజ్‌పుత్ వాస్తుశిల్పం నుండి ప్రేరణ పొందినట్లే, ఇక్కడ నిర్మించిన ఇత్తడి, బంగారం ఫైనల్ కూడా టెంపుల్ ఆర్కిటెక్చర్‌తో స్ఫూర్తి పొంది, గోపురం ప్రొఫైల్‌కు సరిపోయేలా కచ్చితంగా నిర్మించినట్లు కనిపిస్తోంది" అని ఒక అధికారి చెప్పారు.

పునరుద్ధరించబడిన ఫైనల్‌లో 22 అడుగుల అష్టభుజి కలప, 300 కిలోల రాగి, ఒక ఇత్తడి శాసనం, కనీసం ఆరు పొరల బంగారు రేకు పూతతో గాజు పూసలను బ్రష్ చేయడం ద్వారా పూర్తయింది. ప్రతి 11 నాళాలకు 16వ శతాబ్దంలో మొఘలులు ఉపయోగించిన వాటికి సరిగ్గా సరిపోయే పదార్థంతో నిర్మించబడింది. మొఘలులు ఉపయోగించే బహుళ నిర్మాణ సంప్రదాయాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న తెల్ల పాలరాతి గోపురం కిరీటం కొనసాగుతోంది. హస్తకళాకారుల కుటుంబాలలో తరతరాలుగా అందించబడుతున్న సజీవ హస్తకళ సంప్రదాయాల ఉత్పత్తి" అని ఒక అధికారి చెప్పారు.

## క్రౌనింగ్ గ్లోరీ

మొఘల్ చక్రవర్తి అక్బర్ హయాంలో నిర్మించిన హుమాయూన్ సమాధిని మొఘల్ అద్భుతం ఎలా పునర్నిర్మించింది? మొఘలులు వచ్చి అక్కడే ఉన్నారు. ఢిల్లీ సుల్తానులు నిర్మించిన ఇతర స్మారక కట్టడాల నుండి దీనిని నిలబెట్టడానికి ఎటువంటి ప్రయత్నం చేయలేదు. కాబట్టి చక్రవర్తి సమాధికి 18 అడుగుల కిరీటం పెట్ట బడింది. ఇది 11 స్వచ్ఛమైన రాగి పాత్రలతో 22 అడుగుల చెక్క లాగ్, పైన ఇత్తడి శాసనం అమర్చబడింది. మొఘల్ శైలిలో స్వచ్ఛమైన బంగారు పొరలతో పూర్తయింది. కానీ శతాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైంది. అనేక మరమ్మతులు అవసర మయ్యాయి. వారసత్వంగా రచనలు రికార్డ్ చేయబడినవి. 1912లో బ్రిటిష్ రాజు కాలంలో చివరి ప్రయత్నంగా ఒకసారి పునరుద్ధరణ చేయబడింది. కానీ మే 30, 2014న తుఫానుకు దెబ్బతిని గుమ్మటం కూలి పోయింది. లోహాల వినియోగానికి సరిపోయే ఒరిజినల్ డిజైన్ చేశారు. దీంతో గత మొఘల్ వైభవం పునర్నిర్మించబడింది.





## మొఘల్ ఢిల్లీలోని ఏడు అద్భుతాలు

### 1 సుందర్‌వాలా మహల్

సమాధి శిథిల రాతితో నిర్మించబడింది. హుమాయున్ సమాధి వలె అష్టభుజి రూపాన్ని కలిగి ఉంది. భవనం యొక్క ప్రణాళిక మీర్జా ముజాఫర్ హుస్సేన్ సమాధిని పోలి ఉంటుంది. ప్రతి ముఖభాగంలో ఐదు గోపుర ఓపెనింగ్‌లను కలిగి ఉంటుంది. అయితే ఇంటీరియర్స్‌లో ఆభరణాలు లేవు. సమాధి చార్‌బాగ్ లోపల ఉంది. సమాధికి తూర్పున మొఘల్ కాలం నాటి బావి. ఇదే సమకాలీన 16వ శతాబ్దపు లోటస్ పాండ్.

### 2 సూర్యరశ్మి

ఈ సమాధి సుందర్‌వాలా మహల్‌కు పశ్చిమాన ఉంది. దాని ప్రాముఖ్యత ఎక్కువగా అలంకరించబడిన పైకప్పు, లోపలి గోడ ఉపరితలాలపై ఉంటుంది. లోపలి గోడల చుట్టూ ప్రదక్షిణ చేసే ఖురాన్ శాసనాలు బ్యాండ్‌పై ఉన్నాయి.

### 3 లక్కర్‌వాల బుర్జ్



రబ్బర్‌తో నిర్మించబడిన, ప్లాస్టర్ వర్క్‌తో అధికంగా అలంకరించ బడిన లక్కర్‌వాలా బుర్జ్ తోట సమాధి ఎత్తైన ఆర్కేడ్ ప్లాట్‌ఫారమ్‌పై ఉంది. గోపుర నిర్మాణం ఉత్తర, తూర్పు, దక్షిణ వైపులా ఎత్తైన వంపు ఓపెనింగ్‌లను కలిగి ఉంది. పశ్చిమ ఓపెనింగ్ ఒక వాల్డెడ్ ఎక్స్‌టెన్షన్ ద్వారా బ్లాక్ చేయబడింది.

### 4 మిర్జా ముజాఫర్ హుస్సేన్ టూంబ్

హుమయూన్ సమాధికి ఉత్తరాన ఉన్న ఈ సమాధి హుమాయూన్ చక్రవర్తి మేనల్లుడికి చెందినది. ఇది 16వ శతాబ్దం చివరినాటికి చెందినది. హుమాయూన్ సమాధి మాదిరిగా, ఇది ఎరుపు-తెలుపు రంగును కలిగి వుంది. ఇది రాతి కంటే ప్లాస్టర్‌ను ఎక్కువ ఉపయోగించారు. బడే మహల్ అని ప్రసిద్ధి చెందింది. 1603లో నిర్మించబడింది. ఈ చతురస్ర సమాధి ఒక ఎత్తైన వేదికపై నిలుస్తుంది. ప్రతి వైపు ఐదు గోపురాల వంపు ప్రవేశ ద్వారాలు ఉన్నాయి. సెంట్రల్ గ్రేవ్ ఛాంబర్, భూమికి చాలా అడుగుల దిగువన, ఎనిమిది గదుల చుట్టూ ఉంది. ఇది హష్త్ -బిహిష్త్ ప్రణాళికకు ఆసక్తికరమైన ఉదాహరణ. పవిత్ర ఖురాన్‌లో వివరించిన విధంగా ఎనిమిది స్థాయిల స్వర్గాన్ని సూచిస్తుంది.

### 5 ఛోటే మహల్

పరివేష్టిత తోట లోపల, మీర్జా ముజాఫర్ హుస్సేన్ సమాధికి తూర్పున నిలబడి, ఛోటే బటాషెవాలా అని పిలువబడే ఒక అష్టభుజి సమాధి ఉంది. అయితే, నిర్మాణంలో సగం కంటే తక్కువతో ఒకే వేదికపై ఉంది. సెంట్రల్ అష్టభుజి గదిగా నిర్ణయించవచ్చు. చుట్టూ ఎనిమిది వైపులా ఒక ఆర్చ్ ఓపెనింగ్ ఉన్న పరిసర ఆర్కేడ్.

### 6 తెలియని మొఘల్ టూంబ్

ఈ ఎత్తైన, గోపురం ఉన్న మొఘల్ కాలం నాటి సమాధి ఎత్తైన రాతి కట్టడం శిఖరంపై నిలబడి, దానికి కోట లాంటి రూపాన్ని ఇస్తుంది. గోపురం, అలంకార సమాధి దూరం నుండి కనిపిస్తుంది. హుమాయూన్ సమాధి యొక్క అద్భుతమైన దృశ్యాన్ని అందిస్తుంది. ఈ నిర్మాణం 20వ శతాబ్దంలో సరికాని మరమ్మతులకు గురైంది.

### 7 నీల గుంబాడ్

మొఘలుల తొలి నిర్మాణాలలో ఒకటి ఈ 16వ శతాబ్దపు భవనం. యమున తూర్పు వైపు తిరిగే వరకు, 19వ శతాబ్దంలో బ్రిటీష్ వారు రైలు పట్టాలను నది ద్వీపంలో నిర్మించారు. తర్వాత నీల గుంబాడ్ పశ్చిమ గోడను కలుపుతూ హుమాయూన్ సమాధి నిర్మించబడింది. ఈ స్మారక చిహ్నం విలక్షణమైన నీలం, ఆకుపచ్చ పలకలను కలిగి ఉంది. ఇటీవల సంస్కృతి కోసం అగా ఖాన్ ట్రస్ట్ సంరక్షించింది.

### కాంప్లెక్స్ స్థితి

హుమాయూన్ సమాధి ఢిల్లీలోని మూడు ప్రపంచ వారసత్వ ప్రదేశాలలో ఒకటి. ఇది దేశంలో బాగా నిర్వహించబడే వారసత్వ ప్రదేశాలలో ఒకటి.

పచ్చని చహర్‌బాగ్ గార్డెన్స్‌లో చెట్ల కొమ్మలు, మెరిసే బంగారు శిఖరం, రాతితో చెక్కబడిన విశాలమైన కాలిగ్రఫీ, గంభీరమైన మొఘల్ కట్టడం మనసుకు ఎంతో ఆహ్లాదాన్ని అందిస్తాయి.

ఇక్కడ దాదాపు 160 సమాధులు ఉన్నాయి. కానీ ఈ



సమాధులలో ఎవరు ఖననం చేయబడ్డారో తెలియదు. వారందరూ మొఘల్ రాజ కుటుంబానికి చెందినవారు. నీటి మార్గాలు ఎక్కువ పొడిగా ఉంటాయి. అయితే సమాధి కాంప్లెక్స్ వద్ద అనేక చెట్లను గుర్తించలేదు. అందమైన కాలిగ్రఫీలో ఖురాన్ శ్లోకాలు. అనువాదాలు లేకుండా, డిజైన్ నమూనాలుగా కనపడుతుంటాయి.

అగా ఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్, సైట్‌లో ఖననం చేయబడిన వారి పేర్లను గుర్తించడానికి ఒక పరిశోధన చేస్తోంది. నీటి కాలువలు పూర్తిగా పనిచేస్తున్నాయని, శుభ్రపరచడం కోసం తాత్కాలికంగా నీరు నిలిపివేయబడిందన్నారు.

## అంతర్జాతీయ ప్రశంసలు

హుమయూన్ సమాధిని ప్రపంచ వారసత్వ ప్రదేశంగా ప్రకటించిన 20 సంవత్సరాల తరువాత, దాని చుట్టూ ఉన్న మరో ఆరు స్మారక కట్టడాలు అదే వైభవంతో కట్టబడి ఉన్నాయి. కాంప్లెక్స్ లోని ఇతర స్మారక కట్టడాలకు సరిహద్దు స్పష్టీకరణ, పునరాలోచన గుర్తింపు ద్వారా సాధ్యమైంది. "సమకాలీన 16వ శతాబ్దపు తోట సమాధులు కాంప్లెక్స్ లోపల ఒక ప్రత్యేకమైన సమిష్టిగా ఏర్పడ్డాయి."



యునెస్కో జారీ చేసిన ప్రకటన తరువాత, యునైటెడ్ నేషన్స్ ఏజెన్సీ, నీల గుంబాడ్, అఫ్సర్‌వాలా కాంప్లెక్స్, ఇసా ఖాన్ తోట సమాధి, హలీమా తోట సమాధి, అరబ్‌కి సెరాయ్ అధికారికంగా ప్రపంచ వారసత్వ ప్రదేశంలో భాగం. కాంప్లెక్స్ యొక్క వారసత్వ ప్రదేశం జోన్ 26 ఎకరాల నుండి 54 ఎకరాలకు రెట్టింపు అయ్యింది. దాని బఫర్ జోన్ పరిధి కూడా పెరిగింది.

జర్మనీలో జరిగిన ప్రపంచ వారసత్వ కమిటీ సెషన్‌లో ఈ నిర్ణయం తీసుకోబడింది. ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ASI) అధికారి మాట్లాడుతూ, పరిరక్షణ పూర్తయిన 11 ఎకరాల బటాషెవాలా కాంప్లెక్స్ ఇప్పుడు బఫర్ జోన్‌లో ఉందని చెప్పారు. మధుర రోడ్డులోని సబ్జ్ బుర్జ్ లోపల సుందర్ నర్సరీ, సుందర్‌వాలా మహల్, సుందర్వాలా బుర్జ్ కూడా ఉన్నాయి.

ప్రపంచ వారసత్వ ప్రదేశం యొక్క సమగ్రత, ప్రామాణికత సమకాలీన తోట-సమాధుల సమాహారంగా హుమాయున్ సమాధి అని యునెస్కోకు ఆవర్తన నివేదికలో ASI సూచించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకుంది. "యునెస్కో న్యూఢిల్లీ ప్రపంచ వారసత్వ కమిటీ ద్వారా అధికారికంగా ఆమోదించబడుతోంది. అత్యుత్తమ విలువ సవరించిన ప్రకటన ఆధారంగా హుమాయున్ సమాధి కాంప్లెక్స్‌లోని ఆరు అదనపు గార్డ్ టూంబ్స్‌లను చేర్చారు". ఇది ఒక గొప్ప విజయం. హుమాయూన్ సమాధి వద్ద సుదీర్ఘ పరిరక్షణ ప్రయత్నాలకు తగిన గుర్తింపును అందిస్తుంది. ఇది ప్రపంచ వారసత్వ లక్ష్యాలు, మెరుగైన సందర్శకుల అనుభవాన్ని చేరుకోవడానికి కట్టుదిట్టమైన సైట్ నిర్వహణకు ఆధారంగా పనిచేస్తుంది.

2007 నుండి హుమాయూన్ సమాధి కాంప్లెక్స్‌లో విస్తృతమైన పట్టణ పరిరక్షణ ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్న 'ఆగా ఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్' ప్రాజెక్ట్ డైరెక్టర్ రతీష్ నందా ఇలా అంటారు. "ASI ప్రతిపాదించిన సరిహద్దు యొక్క ఈ ఆమోదం. సైట్ సమిష్టిగా దశలను గుర్తించడానికి అనుమతిస్తుంది. ప్రపంచ వారసత్వ సంపదలోని ఇతర సమకాలీన 16వ శతాబ్దపు నిర్మాణాలను చేర్చడానికి దాని సమర్థవంతమైన నిర్వహణ, భవిష్యత్తులో కొనసాగించడానికి ఉపయోగపడుతుంది.

-సువేగా,
m : 9030 6262 88
e: desk.deccan@gmail.com

# అంతర్జాతీయ పట్టణీకరణ

## 2060 నాటికి ప్రపంచ జనాభాలో 66% కంటే ఎక్కువ మంది పట్టణ ప్రాంతాల్లోనే నివసిస్తుంటారు – ఐక్యరాజ్యసమితి అంచనా

***(ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఫోరమ్ ఫర్ ఎ బెటర్ హైదరాబాద్ 2021 జూన్ 5న మణికొండ వేదకుమార్ అధ్యక్షతన 'ఎకో సిస్టమ్ రిస్టొరేషన్' (Eco System Restoration)అనే అంశంపై జూమ్ మీటింగ్ ద్వారా ప్యానెల్ డిస్కషన్ నిర్వహించింది. ఈ సందర్భంగా NK. Patel, ప్రెసిడెంట్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ టౌన్ ప్లానర్స్ ఆఫ్ ఇండియా (ITPI), CMD – సన్ బిల్డర్స్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు)***

ఈ రోజు మనం వివిధ ఒత్తిళ్లను తట్టుకునేందుకు నగరాలకు గల శక్తిసామర్థ్యాలు, మహమ్మారి అనంతర కాలంలో అర్బన్ ప్లానింగ్ భవిష్యత్ గురించి మాట్లాడుకుంటున్నాం. మహమ్మారులకు, అర్బన్ ప్లానింగ్‌కు గల సంబంధాన్ని పరిశీలించాల్సిన అవసరం వచ్చింది. అర్బన్ ప్లానింగ్ ప్రస్తావన వచ్చినప్పుడల్లా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లిపోవడం, శాటిలైట్ ఏరియాకు వెళ్లిపోవడం లాంటి అంశాలు కూడా చర్చకు వస్తాయి. 2060 నాటికి ప్రపంచ జనాభాలో 66 శాతం మంది పట్టణ ప్రాంతాల్లోనే నివసిస్తారని అంచనా. పట్టణాలకు ప్రజల రాక కారణంగానే మహమ్మారులు వస్తున్నాయన్న వాదన కూడా ఉంది. నగరాలకు, సాంక్రమిక వ్యాధులకు మధ్య ఎప్పుడూ సంబంధం ఉంటూనే ఉంది. ప్రాచీన భారతీయ నగరాలైనా సరే... లేదంటే న్యూయార్క్ లేదా లండన్ నగరాలు లాంటివైనా సరే. అవన్నీ సాంక్రమిక వ్యాధులతో ముడిపడినవే. ఇలాంటప్పుడే ఒక కీలక ప్రశ్న తలెత్తుతుంది. అసలు మనకు నగరాలు అవసరమా? నగరం అనేది వృద్ధికి సూచిక. అది పిరమిడ్‌లో కింది భాగంలో ఉండే పేదలకు ఉద్యోగాలు కల్పిస్తుంది. ఇక నగరం ప్రాథమిక లక్షణం ప్రజలు ఒకరితో ఒకరు సన్నిహితంగా మెలగడం. అందుకే నగరానికి అత్యవసర పరిస్థితులు తప్పవు. నగరం ఒక కాస్మోపాలిటన్ లక్షణాన్ని కలిగి ఉంటుంది. అదే విధంగా జనసాంద్రత కూడా. ఇలాంటి సమయంలో నా మనస్సులో కొన్ని ప్రశ్నలు మెదలుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో లేదా భవిష్యత్‌లో నగరాలు ఇలాంటి మహమ్మారులను తట్టుకునే శక్తిసామర్థ్యాలను ఎలా పొందగలుగుతాయి? పెంపొందించు కోగలుగుతాయి? అర్బన్ డిజైన్ లేదా బిల్డింగ్ డిజైన్ ఏ మేరకు సెన్సిటివ్‌గా ఉండాలి? అది ప్రజల నైతిక స్థైర్యాన్ని ఎలా పెంచుతుంది? ఇది ఒక మానసిక సమస్య. మీరు ఒక రూమ్, కిచెన్ మాత్రమే ఉన్న ఇంట్లో లేదా రెండు గదులు, కిచెన్ ఉన్న ఇంట్లో క్వారంటైన్‌లో ఉండాల్సిన పరిస్థితి వస్తే... పరిస్థితి ఏంటి? ఇంట్లో నలుగురు నుంచి ఆరుగురు కుటుంబసభ్యులు ఉన్నారనుకుందాం. అలాంటప్పుడు... క్వారంటైన్‌లో ఉండాల్సిన పరిస్థితి వస్తుందనుకుంటే... ఇంటి డిజైన్ ఎలా ఉండాలి? ప్రి – ఫ్యాబ్రికేటెడ్ మాడ్యూల్స్‌తో పబ్లిక్ ప్లేసెస్ వేగంగా వృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. ముంబైలో మీరు చూసిన విధంగా, ముంబై మెట్రో పాలిటన్ రీజనల్ డెవలప్ మెంట్ అథారిటీ బాంద్రాలో పబ్లిక్ స్పేస్‌ను 2000 బెడ్ హాస్పిటల్‌గా మార్చింది. కేవలం పది రోజుల్లోనే ఈ ఘనతను సాధించింది. అందుకే బహుళార్థ సాధకాలుగా పని చేసే విధంగా పబ్లిక్ స్పేసెస్‌ను వృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉంది. లాక్ డౌన్ సందర్భంగా అర్బన్ ఎకనామిక్స్ ప్రభావాన్ని తగ్గించుకోవడం ఎలానో ఆలోచించాలి. మనం ఉపాధి కల్పించాల్సి ఉంటుంది. నగరం నడిచేలా చేయాల్సి ఉంటుంది. పలు రకాల సేవలు అందించాలి. మహమ్మారి సమయంలో మనిషికి, మనిషికి మధ్య సంబంధం బాగా తక్కువ స్థాయిలో ఉంటుంది. మరి అలాంటప్పుడు ఏంటి పరిస్థితి? మనం నగరాలను ఎలా ప్లాన్ చేయాలి? ఎన్నో సమస్యల మన అనుభవంలోకి వచ్చాయి. నగర ప్లానింగ్‌లో అంతరం ఉంది. ఈ నేపథ్యంలోనే ప్రపంచవ్యాప్తంగా కూడా ప్లానింగ్ గురించి పునరాలోచిస్తున్నారు. ఆరోగ్యదాయక నగరాల రూపకల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారు. అభివృద్ధికి అదే మొదటి పరామితిగా మారింది. ఇన్నాళ్లుగా మనం అవసరాన్ని బట్టి అభివృద్ధి ప్లాన్, రవాణా ప్లాన్, పర్యావరణ ప్లాన్ రూపకల్పనకి ప్రాధాన్యం ఇస్తూ వచ్చాం. హెల్త్ ప్లాన్ మాత్రం ప్రిపేర్ చేయలేదు. ఇకపై ఆరోగ్యానికీ ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను బలోపేతం చేయాల్సి ఉంటుంది. తద్వారా అది ఆరోగ్యదాయక నగరంగా మారుతుంది. ఇక రెండోది గ్రీన్ సిటీ. మహమ్మారిని తట్టుకునేలా మాత్రమే కాదు... రేపటి నాడు దాని నుంచి తిరిగి పూర్వస్థితికి చేరుకునేలా కూడా నగరాలను మనం రూపొందించాలి. అందుకు గాను



## అర్బన్ రెసిలియెన్స్ (పట్టణ స్థితిస్థాపకత)

- అర్బన్ రెసిలియెన్స్ ***(Resilience)*** అంటే ఎలాంటి తీవ్ర ఒత్తిళ్లు, ప్రకృతి విపత్తుల సమయంలోనైనా వాటిని తట్టుకొని ఉనికి నిలబెట్టుకునేందుకు, వాటికి అనుగుణంగా మారేందుకు, ఎదిగేందుకు నగరంలోని వ్యక్తులు, సమూహాలు, వ్యవస్థలు, సంస్థలకు ఉండే సామర్థ్యం.
- విపత్తు సమయంలో, ఆ తరువాత మార్పుతో నెగ్గుకొచ్చేందుకు లేదా సమతాస్థితిని పొందేందుకు వ్యవస్థకు గల సామర్థ్యాన్ని రెసిలియెన్స్ అని అంటారు.
- నగరాలు ఎప్పుడు కూడా రిస్క్ లేదా ముప్పు లేనివిగా ఉండవు. కాకపోతే అలాంటి వాటికి తట్టుకునేవిగా ఉండేందుకు అవకాశం ఉంది.

### ఎన్నో కారణాలు - పరామితులు

- రాక్ ఫెల్లర్ ఫౌండేషన్ 100 రెసిలియెంట్ నగరాల నుంచి చెన్నై, పుణె, సూరత్, జైపూర్‌లను ఎంచుకుంది.

**చెన్నై:**

వయస్సు పైబడుతున్న మౌలిక వసతులు, ఆర్థిక అసమానతలు, హరికేన్ / టైఫూన్ / సైక్లోన్, మౌలికవసతుల వైఫల్యం, దారిద్ర్యం, దాడులు / సామాజిక అశాంతి.

**పుణె:**

సరిపోయేంతగా లేని ప్రజారవాణా, జీవన నాణ్యతను తగ్గించిన భూకంపాల ముప్పు, అందుబాటు ధరల్లో ఇంటి నిర్మాణం లేకపోవడం, వాయు నాణ్యత తక్కువగా ఉండడం, ఉగ్రవాదుల ముప్పు, నీటికొరత ఏర్పడే అవకాశం.

**సూరత్:**

పాతకాలం నాటి మౌలిక వసతులు, వ్యాధులు ప్రబలే అవకాశం, కరువులు, భూకంపాలు, సము ద్ర మట్టం పెరిగే అవకాశం / తీరం కోతకు గురి కావడం. సూరత్ గత 100 ఏళ్లలో 23 వరదలను చవిచూసింది.

**జైపూర్:**

వ్యాధులు ప్రబలే అవకాశం, మౌలిక వసతుల వైఫల్యం, వాయు నాణ్యత తక్కువగా ఉండడం, వర్షపాతం అధికం కావడం, ఉగ్రవాదుల దాడులు.

### అంతర్జాతీయ మహమ్మారులు

- 1830లో లండన్‌లో కలరా మహమ్మారి తలెత్తింది. దీన్నే గ్రేట్ స్టింక్ ఆఫ్ లండన్‌గా వ్యవహరించారు. దీని ఫలితంగానే బ్రిటిష్ హెల్త్ యాక్ట్ - 1975, హౌసింగ్ రెగ్యులేషన్స్ రూపుదిద్దుకున్నాయి.
- 20వ శతాబ్ది ఆరంభంలో న్యూయార్క్‌లో క్షయ మహమ్మారి తలెత్తింది. దీని కారణంగా అక్కడ ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరిచారు. పబ్లిక్ హౌసింగ్ మెరుగుపడింది.



పునరుత్పాదక గ్రీన్ ఎనర్జీ మౌలిక వసతుల్లో మనం పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. రవాణాపరంగా కూడా మార్పు సాధించాలి. అది తప్పనిసరి. మనం నాన్ - మోటరైజ్డ్ ట్రాన్స్ పోర్ట్‌ను కూడా రూపొందించుకోవాలి. మోటరైజ్డ్, నాన్- మోటరైజ్డ్ రెండింటి సమ్మేళనంగా రవాణా వ్యవస్థ ఉండాలి. గ్రీన్ సిటీ రూపొందించేందుకు లోకల్ మెటీరియల్ రీచార్జ్, రీసైకిల్, రీయూజ్ వ్యూహం ఒక ఎజెండాగా ఉండాలి. ఇక ఇప్పుడు ఇన్ క్లూజివ్ సిటీస్. పట్టణ పేదల గురించి మాట్లాడుకుందాం. వారి గురించి పెద్దగా డేటా మన వద్ద లేదు. ఎంత మంది పేదలున్నారు... ఎన్ని కుటుంబాలున్నాయి... ఒక ప్రాంతంలో ముప్పు అవకాశాలు... ఎలాంటి పారిశుద్ధ్యం అందుబాటులో ఉంది లాంటి వివరాలు ఏమీ లేవు. మహమ్మారులను ఎదుర్కొనే శక్తిసామర్థ్యాలు లేదా మహమ్మారి రహిత నగరాల విషయానికి వస్తే ఇలాంటి వివరాలు ఎంతగానో అవసర మవుతాయి. ఇక మరో విషయం... ముంబై, ఢిల్లీ ప్రాంతాల నుంచి భవన నిర్మాణ కూలీల వలసలు. పట్టణ పేదల ఆర్థికాంశాలు కూడా

### ఆఫర్డబుల్ హౌసింగ్

**హౌసింగ్ పాలసీల్లో లోపాలు**

- భారతదేశంలో అనధికారిక సెటిల్‌మెంట్స్ అధికం కావడానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి అమలు చేసిన హౌసింగ్ పాలసీల ప్రభావశూన్యతే కారణం అని చెప్పవచ్చు. ఏ విధమైన గృహ నిర్మాణ విధానం కూడా అనధికారిక సెటిల్ మెంట్లను నిరోధించలేకపోయింది.

**ప్రభావపూరిత హౌసింగ్ పాలసీ దిశగా**

1. అందుబాటులో సోషల్ రెంటింగ్ హౌసింగ్.
2. ప్రస్తుత హౌసింగ్ స్కీములకు అమలు మరియు ఫలితాల మార్గదర్శకాలు.
3. అందుబాటు గృహ నిర్మాణ వ్యవస్థను బలోపేతం చేయడం.
4. ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ విస్తరణ.
5. పట్టణీకరణ మరియు ఉపాధి కల్పన.

ఆందోళన కలిగించే విషయమే. వీరికి ఆవాసం, ఉపాధి, రవాణా సదుపాయాలు కల్పించడం గురించి కూడా ఆలోచించాలి. వారి ఆవాసాలకు 10 లేదా 15 కి. మీ. దూరంలో ఉపాధి కల్పిస్తే, అది అంత మంచిదేమీ కాదు. ఇలాంటి వాటిని గతంలో మనం చూశాం. బహుశా ప్రతి నగరం కూడా అలాంటి అనుభవం ఎదుర్కొని ఉంటుంది. పట్టణ పేదల ఆవాసాలు దుర్వినియోగమవుతున్నాయి. ఎవరి కోసం ఉద్దేశించారో వారికి అవి దక్కడం లేదు. అందుకు గాను పట్టణ పేదల కోసం అందుబాటు ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలి. నగరం అభివృద్ధి చెందబోయే ప్రాంతాల్లో అవి ఉండాలి.

సురక్షితకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలి. బిల్డింగ్ డిజైన్, ఆఫీస్ లేఅవుట్ దానికి అనుగుణంగా ఉండాలి. అవన్నీ కూడా నూతన ప్రొటోకాల్స్‌కు అనుగుణంగా ఉండాలి. అంటే నగరంలో ఆకాశహర్మ్యాల నిర్మాణం కొనసాగుతుంది. అదే సమయంలో శివార్లు కూడా వృద్ధి చెందుతుంటాయి. సిటీ అనేది వ్యాపారం, వాణిజ్యం, నాలెడ్జ్ లాంటి వాటన్నిటికీ కేంద్ర బిందువుగా ఉంటుంది. కార్మిక వర్గాల మొబిలిటీ అనేది ప్రధానంగా నగరం వృద్ధి చెందబోయే ప్రాంతాల్లో ఉంటుంది. సిటీ అనేది గవర్నన్స్ జోన్‌గా ఉంటుంది. స్వయంపోషకంగా కూడా ఉంటుంది.

ప్రపంచీకరణ, రెగ్యులేషన్, తదితర అంశాల నేపథ్యంలో భారతీయ అర్బన్ ప్లానర్‌ను ప్రభావితం చేసే నూతన అంశాలేమిటనే విషయం చూద్దాం. వీటిలో మొదటిది పట్టణ జనసాంద్రత. దాని

**పబ్లిక్ స్పేసెస్ -1**

- పట్టణ పబ్లిక్ స్పేసెస్ కోసం అత్యవసర సన్నద్ధత ప్రణాళిక.
- ఇంటిగ్రేటింగ్ గ్రీన్, బ్లూ, గ్రే స్పేసెస్.

**గ్రే:** తయారీ మరియు లాజిస్టిక్స్.

**బ్లూ:** జలాశయాలు, పరిసరాల్లోని పల్లపు ప్రాంతం

**గ్రీన్:** పట్టణ బహిరంగ స్థలాలు

**బ్రౌన్:** నగరంలో నిర్మించదగిన బిల్టప్ మరియు భూమి

- అత్యవసర సేవలు అమలు చేసేందుకు భారీ స్థాయి ఓపెన్ స్పేసెస్
- బహుళార్థసాధక పబ్లిక్ స్పేసెస్ మరియు భవనాలు

**పబ్లిక్ స్పేసెస్ -2**

- వ్యూహాత్మక పట్టణ భూమిలో కొన్ని చిన్న భాగాలను మహమ్మారి పరిస్థితులను ఎదుర్కొనేందుకు వీలుగా వదిలేయడం
- కిక్కిరిసిపోయి ఉండకుండా ప్రజలు సోషలైజ్ అయ్యేందుకు వీలుగా భవిష్యత్‌లో వ్యక్తిగత భవనాలు, విస్తృత నైబర్ హుడ్ కోసం డిజైన్ సొల్యూషన్స్ కనుగొన డంపై తిరిగి దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.
- వుహాన్‌లో చైనా ఎంతో వేగంగా 16 మేక్ షిఫ్ట్ హాస్పిటల్స్ నిర్మించింది. హాంకాంగ్ కొన్ని పబ్లిక్ హౌసింగ్ బ్లాక్స్‌ను హాస్పిటల్స్‌లా మార్చివేసింది.

**నగరాల కథలు**

- మొదటిసారిగా పట్టణ ప్రాంతం, ప్రజల అంతర్జాతీయ రాకపోకలు, సరకుల అంతర్జాతీయ రవాణా మహమ్మారి ముప్పుకు అవకాశం ఇచ్చాయి.
- నగరాల కథలు సాంక్రమిక వ్యాధులతో కూడా ముడిపడ్డాయి
- ప్రజల విలువ ఏమిటో నగరాల్లోని వారికి ఒకరికొకరికి అర్థమైంది
- ఇది నగరాలకు అత్యవసర పరిస్థితిని, కాస్మోపాలిటిజమ్ క్యారెక్టర్‌ను అందించింది.

**ఎన్నెన్నో ప్రశ్నలు**

అనిశ్చితి పరిస్థితుల్లో ఎన్నో ప్రశ్నలు మన ముందుకు వచ్చాయి:

- మహమ్మారులను తట్టుకునే శక్తిసామర్థ్యాలను నగరాలు ఏవిధంగా నిర్మించుకోగలుగుతాయి?
- క్వారంటైన్‌లో ఉండాల్సి వచ్చినప్పుడు, సెన్సిటివ్ అర్బన్ డిజైన్, బిల్డింగ్ డిజైన్ లాంటివి ప్రజల్లో నైతిక స్థైర్యాన్ని ఏ విధంగా పెంచగలగుతాయి?
- ఎంతవేగంగా బహిరంగ స్థలాలను / ప్రభుత్వ భవనాలను ప్రిఫ్యాబ్రికేటెడ్ మాడ్యులర్ డిప్లాయబుల్ యూనిట్స్‌తో నింపగలం?
- మనిషిని మనిషి కలుసుకోవడం బాగా తగ్గిపోయినప్పుడు కలిగే అర్బన్ ఎకనామిక్స్ ప్రభావాన్ని ఎలా తగ్గించగలం?
- ప్రజా రవాణను, రహదారులను యాక్సెస్ చేయలేని పరిస్థితుల్లోనూ నగరాలు పని చేయగలిగేలా మనం ఎలా ప్లాన్ చేయగలం?
- సిటీ ప్లానింగ్‌లో ఏవైనా అంతరాలు ఉన్నాయా?

మహమ్మారి అనంతరం నగరాలపై పునరాలోచన

నేటి నగరాల గురించి రెండు విధాలుగా ఆలోచించవచ్చు

**1. ఆరోగ్యదాయక నగరాలు**

- అభివృద్ధికి ఒక పరామితిగా హెల్తీ సిటీస్ అనే భావనను స్వీకరించడం
- పట్టణ ఆరోగ్యసంరక్షణను పటిష్ఠం చేయడం
- ప్రస్తుత పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలను భౌతికంగా, ఆర్థికంగా పరిపుష్ఠం చేయడం

**2. గ్రీన్ సిటీస్**

- పునరుత్పాదక గ్రీన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్‌లో పెట్టుబడులు
- గ్రీన్ ఎజెండాకు అనుగుణంగా రవాణా రంగంలో పరివర్తన
- రీచార్జ్, రీసైకిల్, రీయూజ్ వ్యూహాలు

**3. ఇన్ క్లూజివ్ నగరాలు**

- ప్రజల సంఖ్య, కుటుంబాల సంఖ్య, ముప్పు అవకాశాలుండే ప్రాంతాలు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత సదుపాయాలు
- పట్టణ పేదల ఆర్థిక స్థితిగతులు
- పట్టణ పేదలకు ఆవాసం, ఉపాధి, రవాణా
- ఈడబ్ల్యూఎస్, ఎల్ఐజి, ఎంఐజిలకు అందుబాటులో హౌసింగ్

**4. రైజింగ్ సిటీస్**

- భద్రతకు మొదటి ప్రాధాన్యం. అదే సమయంలో భవనం డిజైన్, ఆఫీస్ లేఅవుట్స్ అనేవి సంక్షోభాల సమయాల్లో ఆరోగ్యపరమైన ప్రొటోకాల్స్ పాటించేందుకు వీలుగా మార్చుకునేలా ఉండాలి.
- పట్టణీకరణ లక్ష్యాల సాధనలో భాగంగా నగరాల్లో ఒక వైపున ఆకాశహర్మ్యాలు రూపుదిద్దుకుంటూ ఉంటాయి, అదే సమయంలో మురికివాడలూ వెలుస్తుంటాయి.
- వస్తు, కార్మిక చలనశీలత అనేది ప్రధానంగా సరిహద్దులు నిర్ణయించబడిన గవర్నెన్స్ జోన్లలోనే ఉంటుంది.
- నగరాలు స్వయం సమృద్ధి యూనిట్లుగా ఎదిగే వీలు

**ముఖ్యమైన అంశాలు**

1. పట్టణ జనాభా సాంద్రత
2. అందుబాటు ధరలో ఇళ్లు
3. బహిరంగ స్థలాలు (పబ్లిక్ స్పేసెస్) (పార్కులు, ప్లాజాలు లాంటివి)
4. పట్టణాల్లో రాకపోకలు
5. పట్టణ ప్రణాళిక
6. డిజిటల్ సాంకేతికత
7. పాలన, ప్రజారోగ్యం
8. సుస్థిరదాయక అభివృద్ధి

**1. పట్టణ జనాభా సాంద్రత**

- ఈ అంశం ఆరోగ్యపరంగా చూస్తే జనసాంద్రత ఎలా ఉండాలనే అంశంలో ప్రశ్నలు లేవనెత్తింది
- చాలా వరకు మహమ్మారులు యాంటీ అర్బన్ గానే ఉంటాయి. కాకపోతే జనసాంద్రత అనేది ఆర్థిక వ్యవస్థ, సంస్కృతి, రాజకీయాలు అనే అంశాల్లో కీలకంగా ఉంటుంది.
- తక్కువ సాంద్రత కలిగిన యూరప్ గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే, హాంకాంగ్, సింగపూర్, తైపీ లాంటి నగరాలు అధిక సాంద్రత కలిగి ఉన్నప్పటికీ కరోనా వైరస్ వ్యాప్తిని ఎంతో మెరుగ్గా నియంత్రించగలిగాయి.
- ఇటలీలోని లాంబార్డీ, వెనెటో కూడా కరోనా వ్యాప్తిని సమర్థంగా అడ్డుకోగలిగాయి.
- జనసాంద్రత ఎలా ఉండాలన్న అంశంపై సమగ్ర చర్చ జరగాల్సిన అవసరం ఉంది.

తరువాత అందుబాటులో హౌసింగ్, పబ్లిక్ స్పేసెస్, అర్బన్ మూమెంట్, అర్బన్ ప్లానింగ్, డిజిటల్ టెక్నాలజీ, గవర్నెన్స్ అండ్ పబ్లిక్ హెల్త్, సుస్థిరదాయక అభివృద్ధి లాంటి అంశాలుంటాయి. జనసాంద్రత విషయానికి వస్తే, ఒక నగరానికి ఆరోగ్యదాయకమైన జనసాంద్రత ఎంతగా ఉండాలి? మహమ్మారులు చాలా వరకు యాంటీ అర్బన్ గానే ఉంటాయి. అదే సమయంలో ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ అంశాలకు సంబంధించి మనకు జనసాంద్రత అవసరమవుతుంది. ఇవన్నీ ఒక పవర్ హౌస్ లాంటివి. హాంకాంగ్, సింగపూర్, తైపీ లాంటి నగరాల్లో జనసాంద్రత అధికం. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా లాంటి నగరాల్లో పోలిస్తే వాటిలో జనసాంద్రత రెట్టింపుగా ఉంటుంది. అయినా కూడా అవి కరోనా మహమ్మారిని బాగానే అదుపు చేయడం మనం చూశాం. అందుకే జనసాంద్రత అధికంగా ఉందనడాన్ని మహమ్మారి విస్తరణకు ఓ కారణంగా చెప్పలేం. ఈ అంశంపై ఒక సమగ్ర చర్చ జరగాల్సిన అవసరం ఉంది. ల్యాండ్ మ్యాన్ రేషియోను గనుక చూస్తే, భారత్‌లో అది ప్రతీ పౌరుడికి ఒక ఎకరా కంటే తక్కువగానే ఉంది. చైనాలో అది ఒక్కొక్కరికి 3 ఎకరాలుగా ఉంది. అంటే భూమి అనేది మనకు మరింత విలువైందిగా మారింది. పట్టణ ప్రాంతంలో భూమి కొరత మరింత తీవ్రంగా ఉంది.

ఇక జనసాంద్రత అంటే ఏంటో చూద్దాం. ఒక్క ముక్కలో

**పబ్లిక్ స్పేసెస్ -3**

- ఓపెన్ స్పేస్, నైబర్ హుడ్‌ల కోసం విభిన్న ధోరణులు
- ఆస్కార్ న్యూమ్యాన్స్ డిఫెన్సిబుల్ స్పేస్
  ఆయన 1920లకు చెందిన ఒక ఆర్కిటెక్ట్. సిటీ ప్లానర్. డిఫెన్సిబుల్ స్పేస్ థియరీకి ఆయన పేరొందారు.
- సోషల్, స్పాషియల్ ధోరణులు
- ఆర్కిటెక్ట్, సిటీ ప్లానర్ ఆస్కార్ న్యూమన్ యొక్క డిఫెన్సిబుల్ స్పేస్ థియరీ అనేది కమ్యూనిటీ డిజైన్‌లో నేర నిరోధం, నైబర్ హుడ్ సేఫ్టీ, ఎన్విరాన్ మెంట్ ప్రిజర్వేషన్, సామాజిక నియంత్రణ, ప్రజారోగ్యం లాంటి వాటిని కలిగిఉంటుంది.

**పట్టణ రవాణా**

- దూరం వెళ్లేందుకు అయ్యే వ్యయం తగ్గడం
- పలు కంపెనీలు సిబ్బందికి వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని అనుసరిస్తున్నాయి
- ఇలాంటివి ఇక ముందు కూడా కొనసాగే అవకాశం ఉంది
- దగ్గర్లో ఉద్యోగం చేయడం అనేది డిజిటల్ ప్రపంచంలో ఇక ఎంత మాత్రం ప్రాధాన్యం ఉన్న అంశం కాబోదు
- సిటీ సెంటర్స్‌లో నూతన విధానాలు, అవి నూతన గ్రామాలు, శివార్లలోకి ప్రవేశిస్తున్నాయి
- మహమ్మారి సమయంలో స్థానిక తయారీ, స్థానిక సరఫరా చెయిన్లు, ప్రత్యామ్నాయ సరఫరా మార్గాలు.

చెప్పాలంటే రద్దీ. దాన్ని మనం కొలవవచ్చు. అది ప్రజల మధ్య ఉండే దూరం. ఒక యూనిట్ ప్రజలకు అందుబాటులో ఉండే లివింగ్ స్పేస్‌నే డెన్సిటీగా వ్యవహరిస్తుంటారు. ఉదాహరణకు ముంబైలో దారావి ప్రాంతంలో అనధికారిక మురికివాడల్లో జనసాంద్రత అధికం. గాలి, వెలుతురు లాంటి వాటిపై కూడా జనసాంద్రత ప్రభావం ఉంటుంది. ఇక దీన్నే మరో రకంగా కూడా చెప్పవచ్చు. రెండు ప్రాంతాల మధ్య ప్రయాణానికి పట్టే సమయాన్ని బట్టి కూడా చెప్పవచ్చు. ఉదాహ రణకు ఒక ప్రాంతం నుంచి హాస్పిటల్‌కు వెళ్లేందుకు సాధారణ సమయాల్లో 15 నిమిషాలు పడితే, రద్దీ స మయాల్లో ఒక గంట సమయం పట్టవచ్చు. ఇలా ప్రయాణానికి పట్టే సమయాన్ని బట్టి కూడా డెన్సిటీని చెప్పవచ్చు.

భూమి గరిష్ఠ సద్వినియోగం, అందుబాటు ధరల్లో హౌసింగ్, ఇళ్ళ రకాలు, ఎంత ఓపెన్ స్పేస్ ఉండాలి లాంటి అంశాలను కూడా పరిశీలించాలి. 14 రోజుల క్వారంటైన్ సమయంలో లేదా లాక్ డౌన్ కాలంలో ఉండేందుకు రెండు గదుల చిన్నపాటి ఆవాసం కావాలి. దానికి తోడుగా ఇతర పౌర సదుపాయాలు ఉండాలి.

ఇక రెండో అంశం అందుబాటు హౌసింగ్. దీని విషయానికి వస్తే, మహమ్మారిలను నిరోధించేందుకు న్యూ యార్క్ పబ్లిక్ హౌసింగ్ ప్రోగ్రామ్‌ను చేపట్టింది. దారావి (ముంబై), ఢిల్లీ, అహ్మదాబాద్‌లలో కూడా ఆరంభ దశలో వైరస్ ఇలానే మురికివాడల్లో విస్తరించింది. మురికివాడలను అప్ గ్రేడ్ చేయడం కూడా ఓ సమస్యగా మారింది. ఓ నగరానికి స్థలం పెద్దగా లేకపోతే ఏంటి పరిస్థితి? అహ్మదాబాద్, హైదరాబాద్ లాంటివి సమీపంలో ఎంతో భూమిని కలిగిఉన్నాయి. అదే సమయంలో భూమి కొరత తీవ్రంగా ఉండే ముంబై లాంటి నగరాలు కూడా ఉన్నాయి. అలాంటి వాటికి అందుబాటు హౌసింగ్ కోసం మరో విధమైన ప్రణాళికలు రూపొందించాల్సి ఉంటుంది. సాధారణ రెసిడెన్షియల్ రియల్ ఎస్టేట్ తరహాలో వారు కొనలేరు. కనీసం 10 బై 10 ఫీట్ గదిని కూడా వారు కొనలేరు. ఇలాంటి వారికి పబ్లిక్ హౌసింగ్

### పట్టణ రవాణా

- ప్రజలు ఇప్పటికీ ఆరోగ్య సంరక్షణ, కిరాణా స్టోర్ వర్కర్ల వంటి ఆవశ్యక సిబ్బందిపై ఆధారపడుతున్నారు.
- ఇ-స్కూటర్లు వంటి మైక్రో- మొబిలిటీ ఆప్షన్లు అందుబాటులోకి వచ్చాయి. బీజింగ్‌లో 2020 మార్చిలో బైక్ షేర్ రైడ్ 187% పెరిగింది.
- నడక, సైక్లింగ్‌లకు తగినంత, సురక్షితతో కూడిన మౌలిక వసతులు
- రెడ్ జోన్‌ను ఒంటరి చేసేందుకు సెన్సిటివ్ రోడ్ నెట్‌వర్క్
- కొవిడ్ అనంతర కాలంలో సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు తమ సేవలను చాలా వరకు డిజిటల్ విభాగంలోకి లేదా ఆ సేవలను పొందే వారి చేరువలోకి, శివార్లలోని చిన్న చిన్న ప్రాంతాల్లోకి మార్చాయి లేదా ఎట్ హోమ్ సేవలను అందిస్తున్నాయి.
- కొవిడ్ అనంతర పరిస్థితుల్లో, నగర మధ్య ప్రాంతం నుంచి శివారు ప్రాంతానికి చేరుకోవడం మరింత సులభం, లాభదాయకం, ఆయా సంస్థల మేనేజర్లు, ప్రయాణికులకు మరెంతో సౌలభ్యం అనే విషయాన్ని సిటీలో సంస్థలు, వెన్యూస్ గుర్తించాయి.
- కొన్ని నగరాల ప్రయత్నాలను వ్యవస్థీకరించేందుకు, నడక, సైక్లింగ్‌లతో పాటుగా స్వల్ప దూరాలకు ఇతర వాహనేతర రవాణా ఎంపికలను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకునేందుకు ఇది సరైన సమయం.

### పట్టణ జనసాంద్రత

- జనసాంద్రత ఒక్కటే ఇరుకుదనాన్ని కలిగించదు. సాంద్రతను సరిగా నిర్వహించకపోవడం వల్లే ఆ సమస్య ఏర్పడుతుంది. కోవిడ్ అనంతర ప్రపంచంలో ఇది తీవ్ర సమస్య కానుంది.

**ఇరుకుదనాన్ని ఈ విధంగా కొలవవచ్చు:**

- ప్రజల మధ్య సామీప్యత. సాంద్రతకు ఇది శాస్త్రీయ నిర్వచనం. (ఒక్కొక్కరికి లభ్యమయ్యే నివాస స్థలం). ఉదాహరణకు ముంబైలో మురికివాడల్లో కిక్కిరిసి ఉండే ప్రజానీకం.
- వివిధ సేవలను పొందేందుకు పట్టే సమయం. ఉదాహరణకు న్యూఢిల్లీలో బాగా రద్దీ సమయంలో ఆసుపత్రికి వెళ్లేందుకు గంట సమయం పడితే, రద్దీ లేని సమయాల్లో పావు గంటనే పట్టవచ్చు.

### అందుబాటు గృహనిర్మాణాలు

- గతంలో న్యూయార్క్‌లో మహమ్మారి అణచివేతకు పబ్లిక్ హౌసింగ్ ప్రోగ్రామ్ చేపట్టారు.
- దారావి (ముంబై), ఢిల్లీ, అహ్మదాబాద్‌లలో ఈ వైరస్ ఎలా వ్యాప్తి చెందిందో మనం చూశాం.
- మురికివాడలను మెరుగుపర్చడం ఓ సమస్యగా మారుతోంది.
- వినూత్న బ్లూ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ (నీటి సంబంధిత సదుపాయాలు).
- అనుగుణమైన గ్రీన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్.
- కమ్యూనిటీ కనెక్షన్ కోసం గ్రీన్ స్పేస్.
- భూమి కొరత ఉండే నగరాలకు పరిష్కారాలు.
- **సవాళ్లు**

1. నగరాలు లేబర్ మార్కెట్లు.
2. నగరాల ఆర్థిక వ్యవస్థ వలస జనాభాపై ఆధారపడి ఉంటుంది.
3. పలు భారతీయ నగరాల్లో డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా లేదు మరియు అది అందుబాటులో లేని ఆప్షన్లను అందిస్తుంది.
4. ఇది పేదలను మురికివాడల వైపు, ఇతర ఇన్ ఫార్మల్ సెటిల్‌మెంట్ల వైపు నెడుతోంది.

**సిఫారసులు**

1. పేదలకు పబ్లిక్ హౌసింగ్ కల్పించడంపై దృష్టి.
2. సామర్థ్యపూర్వక రెంటల్ మార్కెట్ల ఏర్పాటు.
3. జనసాంద్రతను సమర్థంగా నిర్వహించడం.

**సవాళ్లు**

1. భారతీయ రహదారులు బాగా ఇరుగ్గా ఉంటాయి
2. ఇప్పటికే ఉన్న ప్రజా రవాణా వ్యవస్థలు బాగా రద్దీగా ఉన్నాయి, నాణ్యత లేకుండా ఉన్నాయి
3. ప్రైవేటు వాహనాలు, స్కూటర్లు వంటి రవాణా సాధనాలను వినియోగించడం భారతీయ నగరాల్లో అధికం కానుంది.

**సిఫారసులు**

1. డేటా అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంటుంది. పౌరుల ప్రయాణ ఎంపికలపై అధికారులు తరచుగా డేటా సేకరించాలి
2. వినూత్నత ఆధారిత ధోరణులు తగినంత వేగంతో వెళ్లగలిగే ప్రైవేటు, షేర్డ్ చిన్న వాహనాల ఉనికిని పెంచడం
3. అన్ని సర్వీస్ ప్రొవైడర్లకు చెందిన కార్యకలాపాలు సజావుగా సాగేందుకు రవాణ రంగంలో పాలన తీరును మెరుగుపర్చడం
4. రవాణా వ్యూహాలను సమగ్రం చేసేందుకు ఫార్మల్, ఇన్ ఫార్మల్ రవాణా విధానాలను ఏకీకృతం చేయడం

**పట్టణ ప్రణాళిక**

- ఆఫీసులు ఇక ఉండవా?
  మహమ్మారి నేపథ్యంలో కంపెనీలు తమ సిబ్బంది ఇంటి నుంచే పని చేసేందుకు అనుమతించడంతో ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో కార్యాలయాలు మూతపడినట్లయింది. ఇంట్లో సరైన వసతులు లేని వారి కోసం సమీప ప్రాంతాల్లో వర్కింగ్ క్యూబికల్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంటుంది.
- భారతీయ పరిస్థితుల్లో చూసినట్లయితే, 60 కి.మీ. దాకా పరిసర ప్రాంతాల్లో సరఫరా, ఉత్పత్తి చెయిన్ కోసం సిటీ రీజనల్ ప్లానింగ్‌ను అధికం చేయడం
- ఎనర్జీ ప్రొవిజన్, ఎకనామిక్స్, రవాణా నెట్ వర్క్, ప్రాథమిక ఆహారోత్పత్తి కోసం మరింత సిటీ – రీజియన్ లింకేజ్ అవసరం
- నగరాలను అవసరమైన సదుపాయాలతో చిన్న చిన్న కమ్యూనిటీలుగా వికేంద్రీకరించినప్పటికీ, ప్రజలు ఒకరితో ఒకరు కాంటాక్ట్ లోకి వస్తూనే ఉంటారు.

**సవాళ్లు**

1. ప్రస్తుత అర్బన్ ప్లానింగ్ విధానాలు, ఆచరణలు భూ సద్వినియోగానికి అనువుగా లేకపోవడం
2. ఇది మరెన్నో పరిణామాలకు దారి తీయడం
3. వలస వచ్చేవారికి ఆవాసం కల్పించేందుకు తగినంతగా ఆవాసస్థలం లేకపోవడం
4. ఇన్ ఫార్మల్ సెటిల్ మెంట్స్ లో వారికి వసతి కల్పించడం
5. టిడిఆర్ – టిపి స్కీమ్స్ వంటివి అమలు చేసేందుకు ప్రభుత్వ ఆధీనంలో తగినంత స్థలం లేక పోవడం.

కల్పించడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలి. వలస కార్మికుల కోసం సామర్థ్యపూర్వక రెంటల్ మార్కెట్‌ను ఏర్పరచాలి. వారి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి. అక్కడ జనసాంద్రతను తరువాతి కాలంలో నియంత్రించవచ్చు. జనసాంద్రత అంశంపై తరువాతి కాలంలో దృష్టి పెట్టవచ్చు.

సింగపూర్‌ను గనుక ఉదాహరణగా తీసుకుంటే, అక్కడ అందుబాటు హౌసింగ్ అందించారు. రెండు దశాబ్దాల క్రితమే వారు దాన్ని ప్రారంభించారు. ప్రతీ పేద వ్యక్తికి అందుబాటు హౌసింగ్ లభ్యమయ్యేలా చూశారు. దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఎన్నో ప్రణాళికలు రూపొందించారు. విధానాలు అమలు చేశారు. పీఎంఏవై ఒక్కటే విజయం సాధించింది. సరైన హౌసింగ్ పాలసీలు లేనందువల్లే దేశంలో మురికి వాడలు అధికమైపోతున్నాయి. అవసరమైతే ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ విస్తరించడం లాంటి చర్యలు తీసుకొని అందుబాటు హౌసింగ్‌ను అధికం చేయాలి. పబ్లిక్ హౌసింగ్ స్కీమ్‌ను ఎలా మెరుగుపర్చవచ్చో ఆలోచించాలి. ఉపాధి అవకాశాలను అధికం చేయాలి. ఇక మూడో అంశం పబ్లిక్ స్పేసెస్. వీటికి సంబంధించి మనకు అత్యవసర ప్రణాళికలేవీ లేవు. ప్రతి నగరానికి కూడా అత్యవసర సన్నద్ధత ఉండాలి. ఈ సందర్భంగా పబ్లిక్ స్పేసెస్‌ను చక్కగా నిర్వహించడమెలా అనే ప్రశ్న ఉదయిస్తుంది. మనం గ్రీన్, బ్లూ, గ్రీన్,

**డిజిటల్ టెక్నాలజీ**

- నగర స్థాయి సూక్ష్మ సమాచారం నగరానికి సాధికారికత కల్పిస్తుంది
- అప్‌డేటెడ్ డేటా ద్వారా నగరం వివిధ వర్గాలను, ఇతర రంగాలను చేరుకుంటుంది
- గత మహమ్మారుల నుంచి తైపీ, సింగపూర్ లాంటివి పాఠాలు నేర్చుకున్నాయి
- మహమ్మారులను మదింపు వేసేందుకు, అందుబాటులో ఉన్న పరిష్కారాలను అమలు చేసేందుకు డేటా తోడ్పడుతుంది
- సింగపూర్, దక్షిణ కొరియా, ఇజ్రాయెల్ లాంటివి కరోనా మహమ్మారి విజృంభణను అడ్డుకునేందుకు సెల్ ఫోన్, ఇతర లొకేషన్ డేటాను వినియోగించాయి
- ప్రస్తుత స్మార్ట్‌సిటీ మోడల్ ఎన్నో వనరులను కంట్రోల్ రూం లోకి, ఇంటర్ ఫేజ్‌లలోకి మింగేసింది. నిజంగా మునిసిపాలిటీకి ఏం కావాలి? అనే ప్రశ్న మాత్రం రావడం లేదు. నాలెడ్జ్ సిటీకి కావాల్సింది నూతన సాంకేతికతల ఆవిష్కర్తలు మాత్రమే కాదు. నూతన సాంకేతికత అనేది ఒక ఆస్తిగా ఉండాలి, ఒక అప్పుగా మాత్రం కాదు.
- కొవిడ్ సంక్షోభ సమయంలో హాస్పిటల్ బెడ్ ట్రాకర్స్ లాంటి వ్యవస్థలు విఫలమయ్యాయి. కచ్చితమైన సమాచారాన్ని అందించలేకపోయాయి.



బ్రౌన్ మౌలిక వసతులను తెలివైన రీతిలో మిళితం చేయాలి. అందుకు పబ్లిక్, ప్రైవేటు ఫైనాన్స్‌లను ఉపయోగించు కోవాలి. నగరంలో పెద్ద పెద్ద పబ్లిక్ స్పేసెస్ ఉండాలి. తిరిగి ప్రాంతాల వారీగా వార్డు స్థాయిలోనూ చిన్న చిన్న పబ్లిక్ స్పేసెస్ ఉండాలి. వాటిని పొందేందుకు రకరకాల విధానాల్లో కృషి చేయాలి. అహ్మదాబాద్ విషయానికి వస్తే చిన్న చిన్న ఓపెన్ స్పేసెస్ కలిగి ఉంది. ప్రతీ ఓపెన్ స్పేస్ కూడా ఒక ఎకరా కంటే తక్కువ స్థలంలోనే ఉంది. అవి రకరకాలుగా ఉన్నాయి. చిన్న పిల్లల పార్కులు, పెద్దల కోసం పార్కులు ఉన్నాయి. మహమ్మారి పరిస్థితుల్లో ఈ విధమైన ఓపెన్ స్పేసెస్‌ను ఎలా వినియోగించుకోవచ్చో ఆలోచిం చాలి. డెవలప్ మెంట్ కంట్రోల్ నియమ నిబంధనల్లో మార్పులు రావాలి. నైబర్ హుడ్ డిజైన్, ప్రజలు ఎలా సోషలైజ్ కావాలి లాంటి అంశాల గురించి ఆలోచించాలి. ఇలాంటి అంశాల్లో చైనా నుంచి పాఠాలు నేర్చు కోవాలి. చైనా 16 పబ్లిక్ స్పేసెస్‌ను అతి త్వరగా మేక్ షిఫ్ట్ హాస్పిటల్స్‌గా మార్చివేసింది. ఇలా ఓపెన్ స్పేసెస్‌ను ఏ విధంగా ఉపయోగించుకోవాలన్న అంశంలో విభిన్న అప్రోచ్‌లు ఉండాలి.

నేడు ఎన్నో కంపెనీలు తమ సిబ్బంది ఇంటి నుంచే పని చేసేందుకు వీలు కల్పిస్తున్నాయి. మరి కొన్నేళ్ల పాటు ఇదే ధోరణి కొనసాగే అవకాశం కూడా ఉంది. ఈ నేపథ్యంలో చేసే ఉద్యోగానికి, ఆవాసానికి మధ్య దూరం అనేది పరిగణనలోకి లేకుండా పోయింది.

మహమ్మారి సమయంలో లోకల్ సప్లయ్ చెయిన్, లోకల్ మాన్యుఫ్యాక్చరింగ్ చెయిన్ పూర్తిగా మూసుకు పోయాయి. అందుకే ప్లానింగ్ దశలోనే ప్రత్యామ్నాయ సరఫరా చెయిన్ మార్గంపై కూడా దృష్టి పెట్టాలి. లాక్ డౌన్ సమయంలోనూ సిబ్బంది అవసరం ఉంటుంది. ఆరోగ్య సంరక్షణ, కిరాణా సరుకులు, కార్పొరేషన్ సిబ్బంది విధులు

**సుస్థిరదాయక అభివృద్ధి**

లాక్‌డౌన్ సందర్భంగా వాయు కాలుష్యం తగ్గిపోవడం పట్టణాలపై కొత్త ఆలోచనలకు తెర తీసింది. ఢిల్లీ, సియోల్, వూహాన్ నగరాల్లో మూడు వారాల లాక్ డౌన్‌ను పరిశీలిస్తే, వాయు కాలుష్యం బాగా తగ్గిపోయినట్లుగా వెల్లడైంది.

**సవాళ్లు:**

1. నగరవాసుల ఆరోగ్యం, సంక్షేమంపై వాయు కాలుష్యం కనబరిచే ప్రభావం
2. చక్కటి ప్రజారోగ్యానికి సురక్షిత, పరిశుభ్రమైన పర్యావరణం అవసరం

**సిఫారసులు:**

1. వాయు కాలుష్యానికి కారకాలను గుర్తించడం
2. వాహనాల రాకపోకలను నియంత్రించడం
3. ప్రభుత్వ రంగంలో బహిరంగ స్థలాలను అధికం చేయడం
4. నగరంలో పర్యావరణ సున్నిత ప్రాంతాల్లో కఠిన ఆంక్షలను విధించడం

**సిఫారసులు:**

1. ప్రస్తుత ప్రణాళికల తీరుతెన్నుల్లో మార్పులు
2. సరైన మైండ్‌సెట్‌ను, మెరుగైన అవగాహనను కలిగి ఉండేందుకు ప్లానింగ్ ప్రొఫెషన్‌ను పాటించడం
3. నగరాల ప్రత్యేక వృద్ధిని నిర్వహించడం, భవిష్యత్ సమాంతర విస్తరణకు వీలుగా అవి మరిన్ని ప్రణాళికాయుత రహదారుల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకునేందుకు వీలు కల్పించడం

**పాలన, ప్రజారోగ్యం**

- ప్లానింగ్, డిజైన్ ధోరణులు లేదా వైద్యపరమైన మౌలిక వసతుల కన్నా కూడా పాలన దృక్కోణాలు మరింత ముఖ్యమైనవి.
- అధికారాల బదలాయింపు అనేది పిరమిడ్ కింది స్థానంలో అంటే... కమ్యూనిటీ స్థానంలో, స్థానిక ప్రభుత్వాల స్థానంలో ఉండాలి.
- సరైన నాయకత్వం మాత్రమే నిర్ణయాత్మక చర్యలు తీసుకోగలదు
- ఎపిడమిక్ డిసీజెస్ యాక్ట్ – 1897 ప్రస్తుత మహమ్మారిలను నియంత్రించేందుకు సరిపోదు, దానిలో సవరణలు రావాల్సిన అవసరం ఉంది.
- ఆరోగ్యసంరక్షణ భవిష్యత్ : హై– టచ్, హై–టెక్
- డిజిటల్ భవిష్యత్తుకు ఆరోగ్య కార్యకర్తలను సన్నద్ధం చేయడం

**సవాళ్లు:**

1. ఆరోగ్యవంతులైన ప్రజల కోసం తగినంతగా ఆరోగ్యసంరక్షణ సేవలు, పారిశుద్ధ్య మౌలిక వసతులు అందించడం
2. మహమ్మారి పరిస్థితులకు అనుగుణంగా రూల్ బుక్. నగర యంత్రాంగానికి అధికారాల బదలాయింపు జరగాలి

**సిఫారసులు:**

1. ఆర్థిక అధికారాలను స్థానిక స్థాయికి వికేంద్రీకరించడం. ఆరోగ్య వ్యయాల్లో మరింత వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోగలిగేలా నగర అధికారులకు శిక్షణ ఇవ్వడం.
2. రియల్ టైమ్, సరికొత్త డేటా సేకరించడం. మానవ వనరుల పనితీరు లాంటివి. డిజిటల్ డేటా ఉపయోగించడం.
3. పాలనను శక్తివంతం చేయడం, ముప్పు అవకాశాలు ఉన్న వారిని వివిధ స్వచ్ఛంద సంస్థలతో అనుసంధానం చేయడం.



**వినూత్న ప్రణాళిక**

వైరస్ విస్తరణ, పర్యావరణానికి సంబంధించి అర్బన్ ప్లానింగ్, అర్బన్ డిజైన్, హ్యూమన్ జాగ్రఫీ, ట్రాన్స్ పోర్టేషన్ ఇంజినీరింగ్, ప్రజారోగ్యం వంటి అంశాలు కీలకం అవుతున్నాయి.

1. వైరస్ విస్తరణ సమయంలో, పట్టణ జనసాంద్రత, ప్రభావ పూరిత డెన్సిటీ మేనేజ్ మెంట్‌కు సంబంధించి నూతన దృక్పథాలు
2. అర్బన్ పెరిఫెరీస్, స్ప్రాల్ వర్సెస్ ఆరోగ్యదాయక పట్టణ కేంద్రాలు
3. రవాణాకు ప్రత్యామ్నాయ రూపాలుగా అనుసంధానం, మెరుగుపర్చబడిన విధానాలు
4. పట్టణ రవాణాతో వాయు కాలుష్యం, కర్బన ఉద్గారాలు, మరణ రేటులకు ఉండే సంబంధం
5. ప్రజాసదుపాయాల డిజైన్, వినియోగంలకు సంబంధించి యాక్సెస్, స్పేస్ స్టాండర్డ్స్, నూతన ప్రొటోకాల్స్
6. మురికివాడలు, అనధికారిక ఆవాసాలు, పట్టణ దారిద్ర్యం ల ప్రభావాలు, ఇంటర్వెన్షన్ వ్యూహాలు

**సిఫారసులు:**

- పట్టణ పేదలను గుర్తించేందుకు మరింత సమర్థవంతమైన యంత్రాంగాలను అభివృద్ధి చేయడం
- వలస కార్మికులపై, వారి సామాజిక- ఆర్థిక వైవిధ్యంపై కచ్చితమైన సమాచారాన్ని సేకరించడం
- ముప్పు అవకాశాలను ఎదుర్కొనే వర్గాలు సేవలు, హౌసింగ్, ఉద్యోగాలను పొందడాన్ని పరిశీలించడం
- ఆర్కిటెక్చర్, అర్బన్ ప్లానింగ్ రూపకల్పనలో ఆరోగ్యాన్ని సమగ్ర భాగంగా చేయడంపై వేగవంతమైన అధ్యయనం
- లాక్ డౌన్ సమయంలో వస్తువుల సరఫరాకు మరీ ముఖ్యంగా ఆహార వస్తువుల సరఫరా కొనసాగేలా నగరాలు ఆలోచించాలి
- సిటీ – రీజనల్ ప్లానింగ్‌ను అధికం చేయడం
- అన్ని రకాల వస్తువుల సరఫరా తిరిగి పూర్వస్థాయికి చేరుకునేలా ఏర్పాట్లు
- భౌతిక, సామాజిక, ఆర్థిక, పర్యావరణ అంశాలను పరిగణనలోకి తీసుకొని రెసిలియెన్స్ ప్లాన్
- నగర సన్నద్ధతను తరచూ పరిశీలించడం.

నిర్వహించాల్సి ఉంటుంది. ప్రతీ ప్రాంతానికి వారు చేరుకోగలిగేలా ప్రత్యామ్నాయ మార్గాలు ఉండాలి.



గ్లోబల్ వార్మింగ్ విషయానికి వస్తే ప్రతీ మూడు సెకన్లకు ఒక ఫుట్ బాల్ గ్రౌండ్ కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న అడవిని మనం కోల్పోతున్నాం. అందుకే సుస్థిరదాయకత అనేది మన విధానం కావాలి. చైనాల్లో సైకిళ్ల వినియోగం 187 శాతం పెరిగింది. అందుకే తగిన రవాణా మార్గాలు ఎంచుకోవాలి. వాటిలో నడక, సైక్లింగ్‌కు సురక్షిత ఉండాలి. కొవిడ్ వ్యాప్తి అధికంగా ఉన్న ప్రాంతాలకూ సెన్సిటివ్ రోడ్ నెట్ వర్క్ ఉండాలి. కొన్ని సందర్భాల్లో వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంలో ఉన్న వారికి అవసరమైన మౌలిక వసతులు ఇంట్లో ఉండవు. అలాంటి వారి కోసం రెండు, మూడు నైబర్ హుడ్ జోన్లకు కలిపి ఒక చోట వర్క్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలి. ప్రస్తుత పరిస్థితుల్లో మనం సిటీ సెంటర్‌లోనే ఉండాల్సిన అవసరం లేదని గుర్తించాలి. శివారు ప్రాంతాలకు వెళ్లవచ్చు. అది ఆర్థికంగా మరింత చౌక, లాభదాయకం కూడా. మరింతగా ఆచరణసాధ్యం కూడా.

పట్టణ రవాణా విషయంలో ఎదురయ్యే సవాళ్ళను కూడా పరిశీలించాల్సి ఉంటుంది. మన రహదారులు బాగా ఇరుగ్గా ఉంటాయి. ప్రజారవాణా వ్యవస్థ చాలా పేలవగా ఉంది. పట్టణ రవాణాలో కార్బన్ ఫుట్ ప్రింట్‌ను తగ్గించుకోవడం ఎలానో కూడా ఆలోచించాలి. ఇలాంటి అంశాలకు సంబంధించి డేటా ఎంతో ముఖ్యం. ప్రయాణికులు ఉపయోగించే రవాణా సాధనాలు లాంటి వివరాలు సేకరించి అందుకు తగ్గట్లుగా ప్లాన్ చేయాలి. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రాధాన్యం ఇవ్వాలి. కోల్‌కతా వంటి నగరాల్లో భిన్న రవాణా ఎంపికలు ఉన్నాయి. వాటన్నిటినీ సమగ్రపరిచే వ్యవస్థ మాత్రం లేదు. స్మార్ట్ కార్డ్ ఉపయోగించి భిన్న రవాణా సాధనాల్లో ప్రయాణించగలిగే అవకాశాన్ని కల్పించాలి. అలాంటి వినూత్న అంశాలు ఇప్పుడు అవసరం.

ఇక అర్బన్ ప్లానింగ్ విషయానికి వస్తే, ఇక ఆఫీస్ స్పేస్ శకం ముగిసిపోయినట్లేనా? కాదు. ప్రస్తుత పరిస్థితి తాత్కాలికం మాత్రమే. లింకేజ్‌ను ఇప్పుడు సిటీ స్థాయి నుంచి రీజనల్ స్థాయికి తీసుకెళ్లాలి. 60 కి.మీ. దాకా లింకేజ్ ఏర్పాటు చేయాలి.

ఇక చివరగా... మహమ్మారులను అదుపు చేయడంలో డిజిటల్ టెక్నాలజీ కూడా కీలకపాత్ర వహిస్తుంది. అందుకు అవసరమైన డేటాను సమర్థంగా సేకరించాల్సి ఉంటుంది.

– అనువాదం : యన్.వి.యం ద



# ప్రాచీన సంస్కృతికి ప్రతిబింబం చేనేత

ఎంతో కళాత్మక నైపుణ్యం... అపూర్వ మేధా శక్తి కలగలసిన చేనేత రంగం శతాబ్దాలుగా ఎందరికో ఉపాధినిస్తోంది. ప్రాచీన భారత దేశ సంస్కృతికి ప్రతిబింబమైన చేనేత రంగం... మారుతున్న కాలానికి అనుగుణంగా విభిన్న రకాల డిజైన్లతో రాణిస్తోంది. వ్యవసాయం తర్వాత గ్రామీణ రంగంలో ఎక్కువగా ఉపాధి కల్పిస్తున్నది చేనేత రంగమే. తెలంగాణ రాష్ట్రంలోనే దాదాపు 3.5 లక్షల చేనేత మగ్గాలున్నాయి. వీటిపై 5 లక్షల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. పరోక్షంగా మరో 20 లక్షల కుటుంబాలకు ఈ రంగమే జీవనాధారం.



చేనేత కార్మికులు తమ నైపుణ్యంతో భారతీయ వస్త్రాలకు ప్రపంచ ఖ్యాతి తెచ్చిపెట్టారు. పోచంపల్లి, గద్వాల, సిద్ధిపేట, ధర్మవరం పేర్లు వింటేనే నాజూకు వస్త్రాలు గుర్తుకువస్తాయి. ఐతే ఈ చేనేత కార్మికులు ఇక్కడే ఆగిపోలేదు. మరమగ్గాలు వచ్చినప్పుడు వ్యాపార కౌశలం ప్రదర్శించి దూసుకు వెళ్లారు. అలాంటిది అటు చేనేత కార్మికులు, ఇటు మరమగ్గాల కుటుంబాలు ఇప్పుడు సంక్షోభంలో కూరుకు పోవడానికి గత ప్రభుత్వవిధానాలే కారణం కావడం దురదృష్టకరం. యాంత్రికీకరణను ప్రోత్సహించడం ద్వారా చేనేత రంగాన్ని దెబ్బ తీశాయి.

మన్నికైన వస్త్రాలతో ఒకప్పుడు దేశాన్ని ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలబెట్టిన ఘనత చేనేత వృత్తిది. భారీపరిశ్రమలకు పెద్దపీట వేస్తున్న ఈ ప్రభుత్వాల వద్ద మన దేశంలో 2వేల ఏళ్లుగా మన ఆర్థిక వ్యవస్థలో మన సామాజిక సాంస్కృతిక జీవనంలో భాగమైన చేనేత రంగాన్ని కాపాడు కోవడానికి కంటితుడుపు చర్యలు మినహాయించి శాశ్వత ప్రణాళికలేలేవు.

తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ చేనేత కార్మికుల యోగ క్షేమాలపై ప్రత్యేక దృష్టిపెట్టారు. తెలంగాణ చేనేత కార్మికుల నైపుణ్యాన్ని ప్రపంచ దేశాలు మెచ్చాయి, సిద్దిపేట చేనేత కార్మికులు నేసిన గొల్లభామ చీరలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చింది. చాలీచాలని ఆదాయంతో అప్పుల ఊబిలో కూరుకుపోయిన చేనేత కార్మికుల రుణాలను మాఫీ చేయడంలో కేటీఆర్ సహకారం మరువలేనిది. కార్మికులకు నూలు, రసాయనాల కొనుగోలుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం





సబ్సిడీ ఇస్తోంది. కార్మికులను ఆదుకోవడానికి ప్రభుత్వం ప్రతి పట్టణంలో చేనేత వస్త్రాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉన్న గొల్లభామ చీరల తయారీని ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది.

### సిద్దిపేట సింగారాల 'గొల్లభామ' చీర

తల మీద చల్లకుండ పెట్టుకుని, కుడి చేతిలో గురిగి పట్టుకుని కాళ్ల గజ్జెలు ఘల్ ఘల్ లాడిస్తూ, మెండైన కొప్పులో తురిమిన పూలు అల్లల్లాడుతుండగా పల్లెపట్టుల్లో అలనాడు కలియదిరిగిన గొల్లభామల గురించి మనందరికీ తెలుసు. ఆ వనితల సింగారం దారాల్లో ఇమిడి పోతే.. ఆ మహిళామణుల ముగ్ధత్వం చీరలో మెరిసిపోతే అదే 'గొల్లభామ' చీర. తెలుగు నేతన్నల కళా నైపుణ్యానికి నిదర్శనంగా నిలిచే ఈ గొల్లభామ చీరల తయారీలో సిద్దిపేటకు ఆరు దశాబ్దాల చరిత్ర ఉంది.

ఒక్కో పోగు జత చేసి, కళాత్మకతను రంగరించి రూపొందించే గొల్లభామ చీరలంటే మక్కువ చూపని మగువలు ఉండరు. సిద్దిపేట, దుబ్బాకల్లో 1960వ దశకంలో చేనేత కార్మికులు గొల్లభామ చీరను ఆవిష్కరించారు. అప్పట్లో గ్రామీణ ప్రాంతాల్లో గొల్ల వనితలు ఇల్లిల్లూ తిరుగుతూ పాలు, పెరుగు విక్రయించేవారు. వారిని గమనించిన నేతన్నలు చీరల మీద ఆ తరహా చిత్రాన్ని ఆవిష్కరించారు. అదే గొల్లభామ చీరగా ప్రాశస్త్యం పొందింది.

గొల్లభామ చీరల పేరు చెబితే సిద్దిపేట చేనేతన్నలే ముందుగా గుర్తొస్తారు. గతంలో సిద్దిపేట జిల్లాలో వేలాది మంది చేనేత కార్మికులుండేవారు. మారుతున్న పరిస్థితులు, యాంత్రికీకరణ వల్ల వీరి సంఖ్య చాలా వరకు తగ్గింది. చేనేత పరిశ్రమ కూడా పాలకుల నిరాదరణకు గురయ్యింది. దాంతో గొల్లభామ చీరల తయారీ ఒడుదొడుకులు ఎదుర్కొంది. వీటి నేతకు ఎక్కువ సమయం అవసరమవడం, తక్కువ ఆదాయం వస్తుండటంతో చేనేత కార్మికులు వీటి నేతను వదిలిపెట్టి మామూలు వస్త్రాల్లోకి వచ్చారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన జాకార్డ్ మగ్గాలు అందుబాటులోకి రావడంతో ఈ చీరలకు మళ్లీ గత వైభవం వచ్చింది. అంతకుముందు వీటి నేతకు ఫ్రేమ్ (గుంత) మగ్గాలను వినియోగించేవారు. దీని మీద అయిదున్నర మీటర్ల చీర తయారీకి వారం రోజుల సమయం పట్టేది. ఇప్పుడు జాకార్డ్ మగ్గం మీద రెండు మూడు రోజుల్లోనే చీర నేస్తున్నారు.

### పేటెంటు

గొల్లభామ చీరకు 2012లో భౌగోళిక గుర్తింపు దక్కింది. ఆ తర్వాత మెల్లగా నేతన్నలు మళ్లీ వీటి నేత వైపు మళ్లారు. ఈ క్రమంలో ఆసక్తి, అనుభవం కలిగిన కార్మికులకు ప్రభుత్వం జాకార్డ్ మగ్గంపై గొల్లభామ చీరల తయారీ శిక్షణ ఇచ్చింది. ఈ చీర నేత మీద సిద్దిపేట పేటెంటు హక్కులూ పొందింది.

### ఇరవై రంగుల్లో

గొల్లభామ చీరల తయారీలో మొదట నూలును కొనుగోలు చేసి దానికి అవసరమైన రంగులు అద్దుతారు. తర్వాత ఆ నూలుని ఉండలు చుడతారు. అనంతరం పడుగు, పేకలుగా జాకార్డ్ మగ్గం మీదకి ఎక్కిస్తారు. గొల్లభామ డిజైన్ కోసం ప్రత్యేక గ్రాఫ్‌లు వాడతారు. వీటిని ప్రకాశం జిల్లా చీరాల నుంచి తెచ్చుకుంటారు. కాలితో యంత్రాన్ని తొక్కుతూ చీరలు, దుప్పట్టాలు నేస్తారు. పెద్ద గొల్లభామ బొమ్మకు దాదాపు 400 దారపు పోగులు అవసరమైతే, చిన్న బొమ్మకు 30 నుంచి 40 పోగులు అవసరం పడతాయి. ప్రస్తుతం నీలం, గోధుమ, పసుపు తదితర ఇరవై రంగుల్లో గొల్లభామ చీరలను రూపొందిస్తున్నారు. గొల్లభామ చీరలు నేయడంలో తమ కళాత్మకతను ప్రదర్శించిన చాలా మంది నేతన్నలు రాష్ట్ర చేనేత జౌళి శాఖ అందించే కొండా లక్ష్మణ్ బాపూజీ పురస్కారాన్ని కూడా అందుకున్నారు.

కళాత్మకత ఉట్టిపడే గొల్లభామ చీరలు ఎందరో ప్రముఖుల్ని ఆకట్టుకున్నాయి. దివంగత మాజీ రాష్ట్రపతి జ్ఞానీ జైల్‌సింగ్‌కు ఈ చీరల గురించి తెలిసి తమ కుటుంబంలోని మహిళల కోసం సిద్దిపేట నుంచి తెప్పించుకున్నారు. శంకర్ దయాళ్ శర్మ ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా ఉన్నప్పుడు కుటుంబం కోసం వీటిని కొనుగోలు చేశారని ఇక్కడి చేనేత కార్మికులు గొప్పగా చెప్పుకుంటుంటారు. ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి కార్యదర్శి స్మితా సబర్వాల్ ఉమ్మడి మెదక్ జిల్లా పాలనాధికారిగా ఉన్నప్పుడు గొల్లభామ చీరలనే ధరించేవారు. తెలంగాణకు చెందిన ఎన్నారై మహిళలూ ఇష్టంగా వీటిని కొనుగోలు చేస్తుంటారు. సినీ కథానాయిక సమంత ఈ చీరల మీద మక్కువపడి పలుసార్లు సిద్దిపేటకు వచ్చారు.

కళా నైపుణ్యంలో మేటిగా నిలిచే ఈ చీరల తయారీని నేర్చుకోవడానికి ఆధునిక తరం ముందుకు రాకపోవడం బాధాకరం. ఇక్కడి ఆదర్శ చేనేత సహకార సంఘంలో అందరూ యాభై ఏళ్లు పైబడిన వారేనని, యువతరం ఈ కళను అందిపుచ్చుకోవడానికి సిద్ధంగా లేదని సంఘం వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ చీరలకు ఆదరణ బాగా ఉన్నా నేతగాళ్ల కొరత ఎక్కువగా ఉంది. ఈ సమస్య పరిష్కారమైతే.. మన నేతన్న కళాతృష్ణకు అద్దంపట్టే గొల్లభామ చీరలు మరింతగా వన్నెచిన్నెలద్దుకుంటాయి.



### ఉత్థాన పతనాల సిరిసిల్ల

నేత రంగం ఉత్థాన పతనాలకు సిరిసిల్ల ప్రత్యక్ష నిదర్శనం. 1920వ దశకంలోనే మహారాష్ట్ర వెళ్లి నైపుణ్యం సాధించిన సిరిసిల్ల చేనేత కార్మికులు 1970 దశకం నాటికి సొంత మరమగ్గాలు నడిపించడం ప్రారంభించారు. 1990 దశకం నాటికి దాదాపు 12వేల మరమగ్గాలతో సిరిసిల్ల కళకళలాడింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక విధానాలతో ఈ రంగంపై మొదటి దెబ్బ పడింది. ప్రభుత్వం నూలు ఎగుమతికి అనుమతి ఇవ్వడంతో ధర పెరిగిపోయింది. కేంద్రం 9.25 శాతం ఎక్సైజ్ సుంకం విధించడం ద్వారా ఈ కుటీరపరిశ్రమ పూర్తిగా దెబ్బ తిన్నది. మరోవైపు పెద్ద పరిశ్రమలకు రాయితీలు ఇచ్చి ప్రోత్సహించడమే కాక పాతయంత్రాలు దిగుమతి చేసుకోవడానికి కస్టంస్ సుంకం తగ్గించింది. కొత్త సాంకేతిక పరిజ్ఞానం పేరుతో 50శాతం సబ్సిడీ ఇచ్చింది. దీంతో ఈ పెద్ద కంపెనీలలో నూలు వడకడం, నేయడం, రంగులు అద్దడం వంటి పనులు చౌకగా జరుగుతున్నాయి.



### పవర్ లూమ్:

రాష్ట్రంలో పవర్‌లూమ్‌లు సిరిసిల్లలో ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి. రేపియర్ మగ్గాల స్థాయికి పవర్‌లూమ్‌లను ఆధునీకరించాలి. ఇప్పుడున్న మరమగ్గాలతో రోజుకు 40 మీటర్ల బట్ట ఉత్పత్తి అయితే, రేపియల్ మగ్గాల ద్వారా 150 మీటర్లకుపైగా తయారవుతుంది. దీంతో యజమానులకు లాభాలొస్తాయి. ఈ ఫలితం కార్మికులకు దక్కాలి. కార్మికులకు ప్రతి నెలా రూ. 15 వేలకు తగ్గకుండా వేతనం అందాలి. రూ.15 వేల నుంచి రూ. 20 వేల ఆదాయం తప్పక రావాలి.

### సవాళ్ళు:

చేనేత ఎదుర్కొంటున్న సవాళ్ళు ఎన్నో ఉన్నాయి. మొట్టమొదటిది ప్రజల మనస్సుల్లో చేనేతపట్ల ఆదరణ పెరగడం. ఎంత ధర అయినా పట్టు బట్టలు, గార్మెంట్స్, రెడీమేడ్, సూటింగ్స్ కొంటున్నట్లుగా చేనేతను ప్రతిష్టాత్మకంగా కొనే స్థితి పెరగాలి. స్వయం పోషకంగా ఎదగడానికి ప్రభుత్వం నుండి అనేక సదుపాయాలు శాశ్వత ప్రాతిపదికగా అందించడం అవసరం. చేనేత కోసం కొన్ని రకాలను ప్రత్యేకంగా కేటాయించడం, దాన్ని పవర్‌లూమ్‌లు, బట్టలమిల్లులు ఉత్పత్తి చేయకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవడం మరొక కార్యక్రమం.

చాలాకాలం నుండి బట్టలపై ప్రభుత్వం రిబేటు ఇవ్వడం ద్వారా సహకరించే కార్యక్రమం కొనసాగుతూ వచ్చింది. దీని ద్వారా దొంగ లెక్కలు రాసి, ఉత్పత్తి, మార్కెట్, అమ్మకాలు లేకుండానే కాగితాలపై వాటన్నిటిని సృష్టించి భోంచేసే యంత్రాంగం పెరుగుతూ వచ్చింది. పైగా సహకార రంగంలో ఉన్న మగ్గాలు నాలుగింట ఒకటవ వంతు మాత్రమే. మిగతా మూడు వంతుల నేత కార్మికులకు ఆ సౌకర్యం కూడా అందేది కాదు. అందువల్ల ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా, ప్రావిడెంట్ ఫండ్, జియో ట్యాగింగ్ వంటి వాటిని అనుసంధానించి పక్కాగా ప్రత్యక్షంగా చేనేత వృత్తివారికి లాభం కలిగించడం అవసరం.

### నేతన్నలకు రుణమాఫీ : మంత్రి కేటీఆర్

నేతన్నలకు రుణమాఫీ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రూ. లక్ష లోపు రుణాలు తీసుకున్న వారికి రుణమాఫీ వర్తించనుంది. రూ. లక్ష లోపు రుణంపై అసలు, వడ్డీ కలిపి ప్రభుత్వమే చెల్లిస్తుంది. 2014 జనవరి నుంచి 2017 మార్చి 31 మధ్యకాలంలో లక్షలోపు రుణాలు తీసుకున్న నేతన్నలకు ఈ మాఫీ వర్తించింది.

నేతన్నల రుణమాఫీ నిర్ణయంతో 4,400 మంది లబ్ది పొందారు. ఈ నిర్ణయంతో ప్రభుత్వ ఖజానాపై రూ.20 కోట్ల మేరకు అదనపు భారం పడిందని అధికారులు తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయంతో నేతన్నలు సంతోషం వ్యక్తం చేశారు.

‘రాష్ట్రంలో ఒక్క నేతన్న కూడా బలవన్మరణానికి పాల్పడ్డాడనే మాట విన్పించొద్దనేదే మా విధానం’ అని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. నేతన్న బాగుంటే, ఆత్మగౌరవంతో, సంతృప్తిగా ఉంటే రాష్ట్రానికి, ప్రజలకు అన్ని రకాలుగా మేలు కలుగుతుందని పేర్కొన్నారు. చేనేత కళాకారుల సంక్షేమానికి మరెన్నో కార్యక్రమాలపై సమాలోచనలు చేస్తున్నామని చెప్పారు.

మల్టీప్లెక్స్, మాల్స్‌లో చేనేత ఉత్పత్తుల ప్రదర్శనలను ఏర్పాటు చేయనున్నామని, టెస్కో వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో విక్రయాలు జరుపుతామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం కేటాయించని విధంగా చేనేత, జౌళి శాఖకు రూ.1,200 కోట్లు కేటాయించామని, అందులో

రూ.400 కోట్లను చేనేత రంగానికే వెచ్చిస్తున్నట్లు వివరించారు. ప్రతి పైసా చేనేత కళాకారులకే అందేలా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మగ్గాలకు జియో ట్యాగింగ్ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో 17,573 మగ్గాలు, వాటికి అనుబంధంగా 22,875 మంది కలిపి మొత్తం 40 వేల చేనేత కళాకారులు ఉన్నారని తెలిపారు.

కేసీఆర్ ఆదేశాల మేరకు నేతన్నల వేతనం పెంచాలనే ఉద్దేశంతో చేనేత మిత్ర పేరుతో పథకాన్ని ప్రవేశపెట్టి 50% సబ్సిడీపై నూలు, రసాయనాలు, అద్దకాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ పథకంలో 18,683 మంది చేనేతకారులు నమోదు చేసుకున్నారని, ఇప్పటికే రూ.20 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. చేనేతకారుల సామాజిక భద్రత కోసం నేతన్నలకు చేయూత పేరుతో పొదుపు పథకాన్ని ప్రారంభించామని, ఇందులో 19,125 మంది చేనేత కార్మికులు చేరారని, ప్రభుత్వం రూ.60 కోట్లు కేటాయించిందన్నారు. కళాకారుల కుటుంబానికి ప్రతీ నెలా రూ.6 వేల నుంచి రూ.8 వేల ఆదాయం వచ్చేలా ఈ 2 పథకాలు అమలు చేస్తున్నామన్నారు. 12 వేల మంది నేతన్నలకు సంబంధించిన రూ.40 కోట్ల రుణాలు మాఫీ చేశామన్నారు. రుణాలు కట్టిన వారికి తిరిగి చెల్లిస్తామన్నారు.

రూ.10.2 కోట్లతో 2,600 మంది కళాకారుల కోసం ఇప్పటికే రాష్ట్రంలో 8 చేనేత క్లస్టర్లు ఏర్పాటు చేశామని, కొత్తగా 18 క్లస్టర్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరామన్నారు. రూ.15 కోట్లతో పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్కు పునరుద్ధరణ, రూ.14 కోట్లతో గద్వాలలో చేనేత పార్కు ఏర్పాటు చేయనున్నామన్నారు. చేనేత దినోత్సవం సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ పేరుతో 30 మంది కళాకారులకు చేనేత పురస్కారాలు ప్రదానం చేశారు.

### చేనేత కార్మికులకు చేయూత

తెలంగాణలో చేనేత, జౌళి శాఖ ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాలకు సంబంధించిన సంఘాలు, లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.73.50 కోట్లు విడుదల చేసింది. పథకాల అమలు, కార్యక్రమాల పురోగతిపై నిర్వహించిన సమీక్షలో మంత్రి కేటీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. చేనేత సహకార సంఘాలకు రాయితీతో నూలు, రంగుల పథకానికి నిధుల విడుదల, పావలా వడ్డీ, మార్కెటింగ్ ప్రోత్సాహక పథకం కింద నిధుల విడుదల, టెస్కో పరిహారం చెల్లింపు, చేనేత మిత్ర కార్మికులకు రాయితీ, క్యాష్ క్రెడిట్ రుణాల చెల్లింపు, థ్రిఫ్ట్ ఫండ్ పథకం పునఃప్రారంభం వంటి అంశాలపై పూర్తి స్థాయిలో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకున్నట్లు కేటీఆర్ తెలిపారు.

ఆయా పథకాల అమలుకు సంబంధించి రూ.73.50 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు. థ్రిఫ్ట్ ఫండ్ పథకం ద్వారా నేతన్నకు చేయూత కింద 54వేల మంది చేనేత కార్మికులకు రూ. 30 కోట్లు, చేనేతమిత్ర కింద 20వేల మంది కార్మికులకు రూ. 14.49 కోట్లు, టెస్కో నిధులు 73 సంఘాలకు రూ.14 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. మార్కెటింగ్ ప్రోత్సాహక పథకం కింద 48 సంఘాలకు రూ. 7 కోట్లు, నూలు, రంగుల రాయితీ కింద రూ.3 కోట్లు విడుదల చేశామన్నారు. విడుదల చేసిన నిధులను ఆయా సంఘాలు, కార్మికులకు తక్షణమే అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పథకాల అమలుతో చేనేత కార్మికుల తలసరి ఆదాయాలు

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేతలకు అందజేస్తున్న పథకాల వివరాలు**

| క్ర.సం. | పథకము పేరు | లబ్ధిపొందే సంఘాలు/ చేనేత కార్మికుల | విడుదల కాబడిన నిధులు (రూ.) |
|---|---|---|---|
| 1 | 20%హాంగ్ నూలు, రంగుల సబ్సిడీ పథకము | 85 సంఘాలు | 3,22,65,253 |
| 2 | పావలా వడ్డీ పథకము | 59 సంఘాలు | 1,36,06,382 |
| 3 | మార్కెటింగ్ ప్రోత్సాహక పథకము | 48 సంఘాలు | 7,02,86,597 |
| 4 | టెస్కో ఎక్స్‌గ్రేషియా | 254 చేనేత కార్మికులు | 32,00,000 |
| 5 | చేనేత సహకార సంఘాలకు టెస్కో చెల్లించాల్సిన నిధుల | 73 సంఘాలు | 14,00,00,000 |
| 6 | చేనేత మిత్ర పథకం | 20135 చేనేత కార్మికులు | 14,49,00,000 |
| 7 | క్యాష్ క్రెడిట్ పెంపుదల | 9 సంఘాలు | 3,00,00,000 |
| 8 | త్రిఫ్ట్ పండు పథకము (నేతన్నకు చేయూత) | 54000 చేనేత కార్మికులు | 30,00,00,000 |
| | **మొత్తం** | | **73,42,58,232** |

వృద్ధి చెందడమే కాకుండా సహకార సంఘాలు పరిపుష్టమై కార్మికులకు ఏడాదంతా పని లభిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ ఆదేశాలకు అనుగుణంగా చేనేత కార్మికుల నెలసరి ఆదాయం కనీసం రూ.15వేలకు మించి పొందేందుకు ఆస్కారం ఏర్పడిందన్నారు. చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని.. అందులో భాగంగానే చేనేత రంగాన్ని సంస్థాగతంగా, నిర్మాణాత్మకంగా ముందుకు తీసుకెళ్లేందుకు వివిధ పథకాలను అమలు చేస్తున్నట్లు కేటీఆర్ స్పష్టం చేశారు.

చేనేత కార్మికుల కోసం ఏ రాష్ట్రంలో లేనివిధంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. వారు ఉపాధి కోల్పోకుండా బతుకమ్మ చీరలు కూడా చేనేత సంఘాలకు అప్పగించి ఆదుకుంటుంది. చేనేత కార్మికులకు వృత్తిలో నైపుణ్యాన్ని పెంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోని ఏ రాష్ట్రం కూడా అందించని పథకాలతో చేనేతకు మరింత చేయూత నందిస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

–సువేగా, m : 9030 6262 88
e: desk.deccan@gmail.com



# పిల్లలు పుట్టలేదని చెట్లను పెంచుకుంది

## ఆమె నాటిన మొక్కల విలువ రూ॥ కోటిన్నర పైనే

**107** సంవత్సరాల వయసున్న సాలుమరద తిమ్మక్క. మనకెవరికీ అంతగా తెలియకపోయినా ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ ప్రేమికులకు మాత్రం సుపరిచితురాలు. గొప్ప పర్యావరణవేత్త. సాలుమరద అంటే చెట్ల వరస అని అర్థం. తిమ్మక్కను మదర్ ఆఫ్ ట్రీస్‌గా పిలుస్తారు. ఎవరీ తిమ్మక్క? కర్ణాటక రాష్ట్రం బెంగళూరు రూరల్ జిల్లా హులికల్ గ్రామానికి చెందిన సాధారణ మహిళ. పుట్టింది, పెరిగింది గుబ్బి పరిధిలోని తుముకూరులో. పేదరికం కారణంగా చదువుకోలేదు. తల్లిదండ్రులు దినసరి కూలీలు. పదేళ్ల వయసు వచ్చేసరికి తిమ్మక్క గొర్రెలను, మేకలను కాసే బాధ్యత చేపట్టింది.



### చెట్లంటే ప్రాణం...

ఆమెకు చెట్లంటే ప్రాణం. చిన్నప్పటి నుంచి తుముకూరులో చెట్లతో మంచి అనుబంధం ఏర్పరుచుకుంది. రోజూ అడవి నుంచి ఏదో ఒక చెట్టు పట్టుకొచ్చి ఇంట్లో నాటేదట. అలా ప్రకృతి నేస్తంగా మారిన ఆవిడ తనలా ఎందరినో ప్రకృతి గురించి ఆలోచింపజేసింది. అందుకే ప్లాంట్ ఎ ట్రీ.. అడాప్ట్ ఎ ట్రీ.. సేవ్ ఎ ట్రీ.. గెట్ ఎ ట్రీ అనే క్యాంపెయిన్ నడిపిస్తున్నారు.

### చెట్లే పిల్లలుగా...

తిమ్మక్కకు బికాలు చిక్కయ్యతో పెళ్లయింది. అతడు ఏదో ఒక పని చేస్తున్నప్పటికీ పేదరికం మాత్రం పోలేదు. పెళ్లయి సంవత్సరాలు గడుస్తున్నా వాళ్లకు పిల్లలు పుట్టలేదు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. చిన్నప్పట్నుంచి చెట్లంటే ప్రాణంగా భావించే తిమ్మక్క చెట్లనే పిల్లలుగా పెంచుకోవాలనుకుంది. ఊళ్లో చెట్లను నాటుతూ కన్న బిడ్డల్లా.. కంటికి రెప్పలా చూసుకున్నారు. హులికుల్ నుంచి కుదుర్ వరకు ఉన్న జాతీయ రహదారికి ఇరువైపులా సుమారు నాలుగు కిలోమీటర్ల మేర 385 మర్రి చెట్లు పెంచింది తిమ్మక్క. మర్రిచెట్లులే కాకుండా దాదాపు 8000 ఇతర రకాల చెట్లు పెంచి పోషించింది. ప్రతిరోజూ పొద్దున్న చెట్లకు నీళ్లు పోయడం.. పాదులు తీయడం.. అక్కడే ఉండి వాటిని పరిరక్షించడం వారి దినచర్యలో భాగమైంది.

### కోట్ల విలువ...

ఆమె నాటిన మొక్కల విలువ రూ. 1,75,00,000 అని పర్యావరణవేత్తలు చెప్తున్నారు. తిమ్మక్క సేవలను గుర్తించిన కర్ణాటక





ప్రభుత్వం ఆమెను పర్యావరణవేత్తగా ప్రకటించింది. చదువు లేకపోయినా.. డబ్బు లేకపోయినా వాళ్లకు తెలియకుండా సమాజానికి చేస్తున్న అమూల్య సేవలకు అనేకసార్లు అవార్డుల రూపంలో సన్మానించారు.

**ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు...**

ఆవిడ చేస్తున్నది గొప్ప కార్యంగా.. భవిష్యత్ తరాలకు ఆస్తిగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యావరణ వేత్తలు ప్రశంసించారు. అమెరికాలోని లాస్ ఏంజిల్స్, ఆక్లాండ్, కాలిఫోర్నియాలోని పర్యావరణ సంస్థలకు ఆమె పేరు మీద తిమ్మక్కాస్ రీసోర్సెస్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ అని పేరు పెట్టారు. సీబీఎస్ఈ పాఠ్య పుస్తకాల్లో ఆమె గురించి పాఠాన్ని పొందుపర్చారు.

**పద్మశ్రీ పురస్కారం...**

పర్యావరణ సంరక్షణ కోసం కృషి చేస్తున్న తిమ్మక్క కోట్లాది రూపాయల సంపదనైతే సమాజానికి ఇచ్చింది కానీ.. ఆమె మాత్రం ప్రభుత్వం ఇచ్చే రూ.500 పింఛన్‌తోనే పూట గడుపుతోంది. పర్యావరణ కోసం.. సమాజం కోసం ఆమె చేస్తున్న సేవలను గుర్తించి భారత ప్రభుత్వం పద్మ అవార్డుల్లో భాగంగా తిమ్మక్కకు పద్మశ్రీ అవార్డు ప్రకటించింది. 1995లో భారతీయ పౌర సత్కారం.. 1997లో ఇందిరా ప్రియదర్శిని వృక్షమిత్ర పురస్కారం కూడా పొందింది.

ఆమె చేస్తున్న కృషికి గుర్తింపుగా "National Citizen's Award" ను గెలుపొందింది.

అదే విధంగా అమెరికాలోని ఒక పర్యావరణ సంస్థ "Thimmakka's Resources for Environmental Education" అనే విభాగాన్ని ఈమె పేరు మీద ఏర్పరిచి గుర్తింపును ఇచ్చింది.

ప్రస్తుతం ఆమెకు వయసు మీద పడటంతో, ఆ చెట్ల యొక్క సంరక్షణ బాధ్యతలను కర్నాటక ప్రభుత్వం స్వీకరించింది.

ఆమెకు వచ్చిన అవార్డులు అనేకం, రాష్ట్ర ముఖ్య మంత్రి ఇచ్చిన పది లక్షల నగదు బహుమతిని తిరస్కరించారు. ప్రస్తుతం నెలకు ఐదు వందలు పింఛను అందుతుంది.

ప్రకృతి మాతకు ఆమె చేసిన సేవకు గుర్తింపుగా ఆమెకు పద్మశ్రీ పురస్కారం లభించింది.!

– సేకరణ : డెస్క్

## పర్యావరణంపై ప్రత్యేక వ్యాసాలు




**మన దక్కన్‌ల్యాండ్** మాసపత్రికలో పర్యావరణం, వారసత్వం, విపత్తుల నివారణ, గ్రామీణ పట్టణ ప్రణాళిక, వ్యవసాయ రంగం, వైద్య, విద్య, సహజ వనరుల పరిరక్షణ మరియు సద్వినియోగం, జీవ వైవిధ్యం, జీవన విధానంపై కథనాలు, వ్యాసాలు, ఇంటర్వ్యూల పట్ల దృష్టి సారించాలని దక్కన్‌ల్యాండ్ ఎడిటోరియల్ బోర్డు భావిస్తున్నది. ఇందుకు మీ అందరి సహాయ సహకారాలు కోరుతున్నాం. పర్యావరణ, జీవ వైవిధ్య పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం చాలా అవసరం.

**రచయితలు పై అంశాల మీద లోతైన విశ్లేషణలు, విషయాలతో తమ కథనాలను పంపగలరు.**

చిరునామా :

TELANGANA RESOURCE CENTRE

**DECCAN LAND : "CHANDRAM"** 3-6-712/2, St.No. 12, Himayatnagar, Hyderabad - 500 029. Telangana
**Fax: 040-27635644 Mobile: 9030626288**
E-mail:desk.deccan@gmail.com www.deccanland.com





# తప్పెటగుళ్ళు - నీలబోను సత్యం

"నారాయణ, శ్రీమన్నారాయణ" అనే ఒక పదం 'రంగస్థలం' సినిమా స్వరూపాన్నే మార్చి చిట్టిబాబు అన్నను చంపిన హంతకులను హతమార్చి రంగస్థలంకు క్రొత్త సర్పంచ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకునేలా చేస్తుంది. నృత్యం చేస్తూ గంభీరమైన ముఖ వర్చస్సుతో, పొడగాటి జుట్టు, మెలితిరిగిన మీసాలతో 'శ్రీమన్నారాయణ' అనే పదాన్ని పాటరూపంలో పలికిన వ్యక్తి పేరే 'నీలబోను సత్యం'. అతడు ఆడిన నృత్యం పేరే 'తప్పెటగుళ్ళు'.

ఛాతిపైన ఒక తప్పెటగుండు (బోలుగా ఉన్న చిన్న గుండ్రటి డప్పు) గజ్జెలలాగు, కాళ్ళకు గజ్జెలు, ఒకేరంగుతో కూడిన బనియన్, మెడలో కాసులు, చెవిదిద్దులతో క్షణానికి ఒక స్టెప్పు వేస్తూ, గాలిలోనే (మండీలు) గిరికీలు కొడుతూ, లయబద్ధంగా, గంటలకొద్దీ ఆడే ఆ నృత్య కళ పేరే 'తప్పెటగుళ్ళు'. ఉత్తరాంధ్రలో ఈ నృత్యకళ గురించి తెలియని వారు లేరు. ఈ కళ, సాహిత్యంపై ఉభయ తెలుగు రాష్ట్రాలలో యూనివర్సిటీ స్థాయిలో పరిశోధనలు జరుగుతుండడం సంతోషించాల్సిన విషయం.

తాను నమ్ముకున్న నృత్యకళను తన వారసత్వంగా, తనకున్న ముగ్గురు కుమారులకు నేర్పిస్తూ, జీవనం గడవడం ఎంతకష్టమైనా జాతీయ స్థాయిలో తప్పెట గుళ్ళ నృత్యకళకు గుర్తింపును, ప్రాముఖ్యతను, ప్రచారాన్ని తెస్తున్న కళాకారుడే 'నీలబోను సత్యం'.

విజయనగరం జిల్లాలోని ఒక చిన్న గ్రామమైన (జి.ఆర్.కె.పురం) గోపాలకృష్ణ రంగరాయపురం నుండి జాతీయ స్థాయికి, ప్రపంచస్థాయికి 'తప్పెటగుళ్ళ' కళను తీసుకెళ్ళడంతో పాటు, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌ను సొంతం చేసుకోవడం, గల్లీ నుండి ఢిల్లీ దాకా ఎక్కడైనా నృత్య కళను ప్రదర్శించడం, బ్రతికి ఉన్నంతకాలం ఈ నృత్య కళాభివృద్ధికే తోడ్పడతానని ప్రమాణం చేయడమంటే అతని జీవితమే 'తప్పెటగుళ్ళు' అని సత్యంను దాని నుంచి వేరు చేసి చూడలేమని ఇట్టే అర్థం అయిపోతుంది.

'నీలబోను సత్యం' విజయనగరం జిల్లా గోపాలకృష్ణ రంగరాయపురం గ్రామంలో ఆలగొల్ల (యాదవ) కులంలో జన్మించాడు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఆలగొల్లలు 'గావుపండగలు' చేసుకున్నప్పుడు ప్రదర్శించే నృత్య కళ 'తప్పెటగుళ్ళు'. ఇది ఎక్కువగా యాదవులు, కుర్మలు ప్రదర్శిస్తారని చెప్తుంటారు. సత్యంగారు దాదాపుగా 1988 నుండి ఈ కళనే నమ్ముకొని బ్రతుకుతున్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఈ కళ కోసమే బ్రతుకుతున్నారు. ఇతడు 5వ తరగతి వరకు చదువుకున్నాడు. తల్లిదండ్రులు అప్పలస్వామి, గంగవ్వ. భార్య తేజమ్మ, కుమారులు తిరుపతి, అలివేలు, రామలక్ష్మణులు (కవలలు). ముగ్గురు కుమారులు చదువుతో పాటు ఈ నృత్య కళలో ప్రావీణ్యం సంపాదించారు.

సత్యంగారికి ఈ విద్యను నేర్పిన గురువులు దేవరాయులు, గుడిపూడి పైడయ్య, 1991 నుండి గురువుగా మారిన సత్యం విజయనగరం, విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాల్లోని గ్రామాల్లో నెలల తరబడి ఇళ్ళు వదిలి అక్కడే ఉండి రాత్రిపూట యువకులకు ఈ కళా విద్యను నేర్పుతూ కృషి చేస్తున్నారు. బృందంలో 20 నుండి 30 మంది కళాకారులు ఉంటారు.

**తప్పెటగుళ్ళు వేషధారణ - ప్రదర్శన రీతులు - ప్రత్యేకతలు**

మువ్వల నిక్కరు, కాళ్ళకు గజ్జెలు, తలపాగా, తాశా ఆకారంలో ఉన్న డప్పును చాతికి కట్టుకోవడం, నడుముకు ముందు, వెనక రెండులంగోటాలు, నడుము చుట్టూ బంతులు మెడకు కాసులు, చెవిదిద్దులు చాలా చూడముచ్చటగా, కొత్తదనంగా తప్పెటగుళ్ళ కళాకారుల ఆహార్యం కనిపిస్తుంది. కొంతమందికి పొడగాటి జుట్టు, గంభీరమైన మీసాలు కూడా ఉండి చూపరులను ఆకట్టుకుంటాయి.

తప్పెటగుళ్ళ కళా ప్రదర్శన కత్తిమీద సాములాంటిది. దీనిలో సమపాదం, స్థిఆవర్తము, శకటాస్య, అర్ధర్థిక అనే విన్యాసాలు పాదాలను మార్చుతూ చేస్తారు. కళా ప్రదర్శనలో మొగ్గలువేయడం చెట్లు కట్టడం, ఫల్టీలు కొట్టడం, కంటితో సూదితీయడం, నోటితో నీటి బిందెలు తీయడం, మండీలు (మోకాళ్ళపై ఎగిరి కిందపడడం), గుంజీలు తీయడం, మట్టికుండపై నాట్యం. ఇందులో ఏది కుడి ఎడమైనా కాళ్ళు, చేతులు విరగడం ఖాయం.

సాధారణంగా పాట, సంగీతం, నాట్యం చేసేవాళ్ళు వేర్వేరుగా ఉంటారు. కానీ తప్పెటగుళ్ళు నృత్యకళలో చేతులతో (డప్పు) తప్పెట వాయించడం, పాటపాడటం, కాళ్ళతో గంతులు వేయడం అన్ని రకాలుగా కలిస్తేనే ఇందులో రాణించగలము.






శశిరేఖా పరిణయము, ఎల్లమ్మకథ, సాంబదేవుడి పెళ్ళి, చెంచులక్ష్మి సారంగధర చరిత్ర, మాలవారి మంగమ్మ, రెల్లి అప్పమ్మ, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ప్రచారాలు (కుటుంబ నియంత్రణ) కథలుగా చెప్తారు.

ఇవన్నీ పైడితల్లి జాతర విజయనగరం, విశాఖ జానపద ఉత్సవాలు, గావుసంబరం, దేవుని సంబరం, గంగమ్మ పండుగ, సింహాద్రి అప్పన్న జాతర, దేవీ నవరాత్రి ఉత్సవాలు, గణేష్ ఉత్సవాలు, మరియు తిరుమల తిరుపతి దేవస్థానం ఉత్సవాల్లో ప్రదర్శిస్తారు.

ప్రదర్శన కోసం ముందుగా అన్నీ సమకూర్చుకుని కబురు అందగానే అందరూ ఒకే దగ్గరకు చేరుకునేలా చేస్తారు సత్యం. వీరి శిష్యులు ఉత్తరాంధ్రలోని ప్రతిజిల్లా, మండలంలో కనీసం 30 మంది ఉంటారంటే అతిశయోక్తి కాదు. ఎంతో ప్రతిభ ఉండి ఎందరో శిష్యుల్ని కలిగి ఉన్న సత్యంగారు ఉపాధి లేకపోయినా తప్పెటగుళ్ళ కళను బ్రతికించటం కోసమే పాటు పడుతూ వందల వేల కి.మీ. ప్రయాణం చేస్తూ కళ బ్రతికితే చాలు అనే ఆలోచనలో జీవితాన్ని కొనసాగిస్తున్నారు.

విజయనగరం జిల్లాలో సరై వలస, కొత్త వలస, సీతానగరం, తాళ్ళ బురిడి, పార్వతీపురం, కుంచిరెడ్డిపాలెం, బొండపల్లి, పెద్దపల్లి, బాడంగి, కోటిపల్లి, ఇంగులపల్లి, ఇందూపురం, బాలకృష్ణాపురం, యరండ్ర, మరుపల్లి, గజపతినగరం. శ్రీకాకుళం జిల్లాలో కాకిపాలెం, అప్పల అగ్రహారం, ముక్తపాలెం విశాఖ జిల్లాలో శివాజిపాలెం, ఆర్లి, చిత్తన్నపేట, కుషులవాడ, గొందుపాలెం గ్రామాలలో శిక్షణ యిచ్చి తప్పెటగుళ్ల నృత్య కళను అభివృద్ధి చేసారు.

నీలబోను సత్యం ఈ గ్రామాలన్నీ తిరుగుతూ ప్రతీ గ్రామంలో నెల రోజులు నివాసం ఉండి వారికి పాలు, విన్యాసాలు, రాగం, కథలు అన్నీ నేర్పించి ఒక బృందాన్ని తయారు చేస్తాడు. ఆ బృందం చేత వివిధ సందర్భాల్లో, జాతరలలో, ఎ.పి.టూరిజం కార్యక్రమాలలో పాల్గొని ప్రదర్శనలు ఇప్పిస్తుంటాడు. ఇది మా పూర్వీకుల నుంచి వస్తున్న కళ, దీన్ని పది కాలాలపాటు సమాజంలో ఉండేలా చేయాలన్నదే తన లక్ష్యం అని చెప్తాడు సత్యం వినమ్రంగా.

**నీలబోను సత్యం ఇచ్చిన జాతీయస్థాయి ప్రదర్శనలు**

- నాగాలాండ్ రాజధాని 'కోహిమా'లో ఎపి.టూరిజం జానపద కళారూపం తరుపున పాల్గొని ప్రదర్శన ఇచ్చాడు.
- పశ్చిమ బెంగాల్‌లోని కలకత్తాలో ఎపి. టూరిజం జానపద కళారూపం నుంచి పాల్గొని ప్రదర్శనలు ఇచ్చి బహుమతి పొందారు.
- ఒరిస్సా రాజధాని భువనేశ్వర్‌లో ప్రదర్శన ఇచ్చి అభిమానులను సంపాదించారు.
- పూరీలో జగన్నాధ రథ యాత్ర సందర్భంగా వరుసగా 3 సం॥లు పలు ప్రదర్శనలు ఇచ్చారు.
- న్యూ ఢిల్లీలోని శిల్పారామంలో, హర్యానాలోని సూరజ్ ఖండ్ మేళాలో ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.
- దూరదర్శన్ బెంగళూరు, ఆకాశవాణి బెంగళూరు వారి ఆహ్వానం మేరకు ప్రదర్శనలు ఇచ్చారు.
- తెలంగాణలో హైద్రాబాద్ శిల్పారామంలో సంక్రాంతి సంబరాల సందర్భంగా ప్రదర్శన యిచ్చారు.
- చెన్నై జాతీయ నృత్య కళా పోటీలో పాల్గొని ప్రథమ బహుమతి పొందిన సత్యం గారికి బిరుదులు, గౌరవాలు కూడా దక్కాయి.
- గండీపెండేరంతో కనకాభిషేకం చేసిన వివిధ సంస్థలు 'నృత్య కళారత్న' అనే బిరుదును కూడా ప్రధానం చేశాయి.

**సినీ ప్రస్థానం :**

ఈ మధ్య కాలంలో సినిమాలలో ఈ కళను ఒకటి రెండు నిమిషాల నిడివితో చూపిస్తుండటం వల్ల కూడా విశేష ఆదరణ లభిస్తుంది.

'రంగస్థలం' సినిమాలో రామ్‌చరణ్ సరసన పాటకు నృత్యం చేశారు. ఇంకా ఆర్. నారాయణమూర్తి గారి 'అన్నదాత సుఖీభవ', 'పలాస', 'వెంకీ మామ', 'నమో వెంకటేశా'!, నాగార్జున, నాని కలిసి నటించిన 'దేవదాసు' సినిమాలో కూడా ఈ తప్పెటగుళ్ళ నృత్యాలు ప్రాచుర్యం పొందాయి.

ఇక్కడ ఆలోచించాల్సిన విషయం ఏమిటంటే ఇంత ప్రతిభ ఉండి ఇన్ని ప్రదర్శనలు ఇచ్చినప్పటికి కూడా 'నీలబోను సత్యం' అతని శిష్యులు దినసరి కూలీలుగానే మారారు. వీరు గుంటూరు, విజయవాడ మొదలగు ప్రాంతాల్లో వలసపోయి బ్రతుకు తున్నారు. వీరి ప్రదర్శన సమాజ శ్రేయస్సు కోసం, సంఘంలో స్నేహభావం, శ్రమతత్వాన్ని నేర్పుతూ నృత్యకళను సజీవం చేసుకోవాలన్నదే సత్యంగారి తపన.

ప్రభుత్వాలు కళాకారులకు పింఛను కానీ, ఏదైనా ఉపాధికానీ చూపి సహాయ సహకారాలు అందిస్తే మా బతుకులకు భరోసా ఉంటుందని సత్యంగారు ఆవేదన వ్యక్త ంచేశారు.

సింహాద్రి అప్పన్న ఉన్నంతకాలం 'తప్పెటగుళ్ళు నృత్యకళ' బ్రతికే ఉంటుందని సత్యం ఆశాభావంతో ఉన్నారు.

*(నీలబోను సత్యం, ఫోన్ : 9000548924, జి.కె.ఆర్.పురం గ్రామం, బొబ్బిలి పోస్ట్, విజయనగరం జిల్లా)*

**–తెల్జారి గిరీశం,** ఫోన్ : 9160306554



బుద్ధుని అధిష్ఠాన పీఠం

# కొలిపాక తీర్థం
# చారిత్రక భాగ్యనగరమా, శాపగ్రస్త పురమా?

కొలనుపాకకు 'కొల్లిపాక', 'కొట్టియపాక', 'కొల్లియపాక', 'కొల్లిహాకే' అనే పేర్లు శాసనాలలో, 'బింబావతిపురం, కుదుటనగరం, సరోవరకుటీరం, సోమశేఖరపురం, కుళుదపురం, కుల్పాక్' అనే పేర్లు స్థానికమైనవని తెలుస్తున్నది. కొల్లిపాక అనే పేరు 18వ శతాబ్దం వరకు కొనసాగినట్లు రావూరి సంజీవకవి 'వీరనారాయణ శతకం'వల్ల తెలుస్తుంది. నిజాం కాలంలో కుల్పాక్ అని పిలువబడ్డది. 3వ నిజాం సింకిందర్ జా (క్రీ.శ.1803-1829) 'నవాబ్ మీర్ జైన్ లాబొద్దీన్ ఖాన్ సత్వత్ జంగ్ బహరాముద్దౌలా భైరాముల్ ముల్క్'కు 'కుల్పాక్'ను జాగీరుగా ఇచ్చాడు.[1]

కొలనుపాక చారిత్రకంగా తొలుత బౌద్ధక్షేత్రం. కొలనుపాకకు తూర్పున వాగు ఒడ్డున దొరికిన మట్టిఒరల బావులే ఇక్కడ బౌద్ధారామాలున్నాయనడానికి సాక్ష్యం. అమరావతిలో జరిగిన 'కాలచక్ర' కార్యక్రమానికి కొలనుపాక నుంచి తీసుకెళ్ళిన బౌద్ధస్తూపానికి చెందిన ఆయకస్తంభం, బుద్ధుని శిల్పం, అధిష్ఠానపీఠం, వజ్రపాణి శిల్పాలు, కొలనుపాక పురావస్తుశాఖ మ్యూజియంలో ఈశాన్యమూలన ఉన్న తలలేని బుద్ధశిల్పం కూడా కొలనుపాక బౌద్ధధర్మనిలయ మనడానికి నిదర్శనాలు. అంతేకాదు పురావస్తుశాఖ మ్యూజియం దక్షిణం గోడల్లో వున్న బౌద్ధజాతకకథల శిల్పాలు కూడా సాక్ష్యాలే. కాని, ఏ చరిత్రకారుడు కూడా కొలనుపాకలో బౌద్ధం వుందని ఒక్కమాట కూడ రాయలేదు.



గేట్ వే ఆఫ్ కొలనుపాక

ఆరేడు శతాబ్దాలదాక కొలనుపాక బౌద్ధమత కేంద్రమే. ఎనిమిదో శతాబ్దం నుంచి జైనతీర్థంగా మారింది. కొలనుపాకలోని దేవాలయాలన్నింటిలో జైనశిల్పాలు కనిపిస్తాయి. 9వ శతాబ్దంలో రాష్ట్రకూట చక్రవర్తులైన 1వ అమోఘవర్షుడు, అకాలవర్షుల (2వ కృష్ణుడు) బంధువు, రాజప్రతినిధి అయిన శంకరగండరస కొలనుపాక రాజధానిగా కొలనుపాక-20,000ల నాడును పాలించాడన డానికి క్రీ.శ.888నాటి ఆమనగల్లు శాసనం ఆధారం.

కొలనుపాక రాజధానిగా రాష్ట్రకూటుల తర్వాత కళ్యాణీ చాళుక్యులు పాలించారు. కళ్యాణీ చాళుక్యులు కొలనుపాక-7000ల నాడును రాజధానిని చేసుకున్నారు. 1వ సోమేశ్వరుడు కళ్యాణీలో రాజధాని నిర్మించినా కనే పశ్చిమచాళుక్యులు కళ్యాణీచాళుక్యులని పేరుపొందారు. తర్వాత వరుసగా కందూరిచోడులు, కాకతీయులు, ముసునూరి నాయకులు, వెలమలు, బహమనీలు, మొఘలులు, కుతుబ్షాహీలు, ఆసఫ్జాహీల పాలనలో ఉన్నది కొలనుపాక.

కళ్యాణీ చాళుక్యరాజులలో శైవాన్ని, జైనాన్ని అభిమానించిన, అవలంబించిన వారున్నారని వారు వేయించిన శాసనాలవల్ల


బౌద్ధ వజ్రపాణి


ఆయక స్తంభం


బుద్ధుని విగ్రహం

తెలుస్తున్నది. కళ్యాణీచాళుక్యులకు ఆద్యుడైన 2వ తైలపుడు (క్రీ.శ.973-997) జైనమతావలంబకుడు. మెదక్ జిల్లా కొల్చారంలో తాను ప్రతిష్టించిన పార్శ్వనాథుని విగ్రహం పాదాలవద్ద 'తైలపరసర్' అనే నామశాసనముంది. అతని తర్వాతి పాలకుడు సత్యాశ్రయుడు-ఇరివెబెడంగ (క్రీ.శ.997-1008), 5వ విక్రమాదిత్య (1008-1015), అయ్యన (1015), 2వ జయసింహుడు (1015-1042) వీరంతా జైనమతావలంబకులే.

**కొలనుపాక-ఆరాధ్యశైవ పీఠం: పంచమఠాలు**

జయసింహుని తర్వాత చాళుక్యప్రభువైన 1వ సోమేశ్వరుడు (త్రైలోక్యమల్లుడు) శైవమతావలంబకుడు. సోమేశ్వరుడు తన పేరుమీదనే కొలనుపాకలో సోమేశ్వరాలయం కట్టించాడు. ఇతడు వేయించిన శాసనాలలో కొలనుపాకలో, పొట్లపల్లిలో, రాయప్రోలులో పంచమఠాలకు దానాలు చేసిన ప్రస్తావనలు వున్నాయి.

శివాజ్ఞతో శివుని పంచముఖాల నుంచి పంచాచార్యులు పుట్టి వీరశైవమతాన్ని ప్రకటించారు. వీరిలో 'శ్రీమద్రేవణ సిద్ధస్య కొలిపాక పురోత్తమే! సోమేశ్వరలింగ జనన మావాసః కదలీపురే! (స్వయంభువాగమం, అధ్యాయం-9)' ఆరాధ్యశైవ పంచాచార్యులలో రేవణసిద్ధుడు ప్రథముడు. వీరసింహాసనం అనే పీఠాధిపతి. మరుళారాధ్య ఉజ్జయిని, ఏకోరామారాధ్య కేదారనాథ్, విశ్వారాధ్యులు కాశీ, పండితారాధ్య శ్రీశైలంలలోని పీఠాధిపతులు. వీరివే పంచపీఠాలు. కాని, కొలనుపాకలో పంచమఠాల జాడలేదు.

**కొలనుపాకలో లింగాయత మతం:**

షడక్షరుడు రాసిన రాజశేఖరవిలాసంలో కొల్లిపాక శైవమతాచార్యుడైన రేణుకాచార్యుని జన్మస్థలంగా పేర్కొనబడ్డది. రేణుకాచార్యుడు స్వయంభులింగం సోమేశ్వరుని నుంచి ఉద్భవించి చివరికి అదే లింగంలో సిద్ధిపొంది నారట. షడక్షరుడు 'తేనుకేశుడనే శైవాచార్యుడు లింగాయత మతాన్ని స్థాపించి రుద్రమునీశ్వరుడనే తన కొడుకునే మఠాధిపతిగా నియమించినాడ'ని రాసాడు. తేనుకేశుడు లింగాయతమత 5గురు ముఖ్యగురువులలో ఒకరు. తాను లింగాయత మఠాధిపతుల వంశంలోని చిక్కవీరదేవుని బంధువునని చెప్పుకున్నాడు. చిక్కవీరదేవుడు రుద్రమునీశ్వర వంశవృక్షంలోని ఉద్ధన, గండబీశ్వర, అన్నడనీశ, రేవణసిద్ధి వంటివారికి సమవర్తి అని తెలిపాడు. వీరశైవాగమమును బట్టి రేణుకాచార్యుడే రేవణసిద్ధయ అని, అగస్త్యమహామునికి సిద్ధాంతశిఖామణిలోని 'స్థతస్థల' సిద్ధాంతాన్ని గురించి చెప్పినాడని ప్రతీతి. 2

**సోమేశ్వరుని గుడి:**

కొలనుపాకలోని ప్రధాన శివాలయం సోమేశ్వరాలయం. ఈ ఆలయంలోని లింగం నుండే రేవణసిద్ధారాధ్యుడు స్వయంభువుగా జన్మించాడంటారు. దాని పక్కన 4 ఆరాధ్యశైవుల పీఠాలుండాలి. ప్రస్తుతం సోమేశ్వరుని గర్భగుడికి ఎడమపక్కన గుడి (ఖాళీ), కుడిపక్కన (బీరప్పదేవుని పెట్టినట్లున్నారు) గుడి, అవతల చండికాంబగుడి ఉన్నాయి. సోమేశ్వరునికి ఒకటే గర్భగుడి. చాళుక్యులశైలిలో నిర్మాణమైన ప్రధాన సోమేశ్వర దేవాలయానికి అంతరాళం లేకపోవడం ఆలోచనీయం. గర్భగుడిలో నేలమట్టంగా వున్న రాతిమీద చెక్కిన శివలింగమే స్వయంభువు సోమేశ్వరుడుగా పూజింప బడుతున్నాడు. చండికాంబ గుడికి అంతరాళ, గర్భాలయాలున్నాయి. వాటి ద్వారశాఖల మీద లలాటబింబాలుగా గజలక్ష్ములున్నారు. ఈ గజలక్ష్ములు యోగాసన స్థితిలోవున్నారు. అంతరాళం ద్వారశాఖలమీది కలశాలు చాళుక్యశైలివి కావు. అయితే బాదామీ చాళుక్యుల నాటివి కావాలి. రాష్ట్రకూటులశైలిలో కూడా ఇట్లాంటి కలశాలు కనిపించలేదు. చండికాంబ గుడికి ఆవల గోడకానించి నిలిపిన రాష్ట్రకూటశైలి మహిషాసురమర్దని శిల్పం వుంది.

సోమేశ్వరునికి ఎదురుగా నిలిపిన నవగ్రహశిల్పఫలకం ఉంది. ఇది దక్షిణాది శిల్పశైలికి చెందినది కాదు. ఇటువంటివి పాల శకానికి చెందిన శిల్పఫలకం బీహార్లో, ఉత్తరప్రదేశ్ లో ఒక్కొక్కటి వున్నట్టు తెలుస్తున్నది. మరొకటి బ్రిటిష్ మ్యూజియంలో ఉంది. ఈ దేవాలయానికి ముఖమంటపం, నంది మంటపాలు తర్వాత చేర్చినట్లున్నాయి. సోమేశ్వరలింగానికి ఎదురుగా నవగ్రహఫలకం వెనక కాకతీయ శైలి సమలింగం మంటపంలో చేర్చి(ప్రతిష్టితం కానట్లు)వుంది. దానిమీద ఇత్తడితో చేసిన పంచముఖ మహేశ్వరుని శిరస్సు (తొడుగువంటిది) పెట్టివుంది. లింగానికి ఎదురుగా బాదామీ చాళుక్యశైలి 64 గంటలపట్టెడతో నంది వుంది. ఒక లింగంవున్న చతురస్రాకార ఫలకం, చిన్ననంది. మంటపంలో పాదాలు చెక్కిన రాతిబిల్ల అగుపిస్తుంది.



జైన మ్యూజియంలో చౌముఖి, ద్విముఖ మహావీరుడు



జైన వధ



చండికాంబ గుడి

వరుసగా పేర్చినట్లున్న శిల్పాల వరుస చిత్రమైన పద్ధతి. ఒకశిల్పంతో మరొక దానికి శైలితో, కాలంతో సంబంధమే లేదు. ఎన్నిసార్లు ఈ గుడి మార్చబడ్డదో అనడానికి ఇవే నిదర్శనాలు. మంటప స్తంభాలన్నీ రాష్ట్రకూటశైలితో వున్నాయి. ఇవెక్కడివి?

దేవాలయ మంటపం దక్షిణంగోడకు నడుమ కూల్చగా మిగిలిన చిన్న అడ్డగోడ శకలం వుంది. దానిమీద శైవద్వార పాలకుడు పక్కన ఏనుగుతో కనిపిస్తున్నాడు. ఆ గోడమీద విల్లమ్ములతో వీరుడు కూడా వున్నాడు. ఎక్కడా కనిపించని ఏనుగు, ద్వారపాలకుల కలయిక ఏ కాలంనాటిది? మంటపానికి ఉత్తరదిశలో చిన్న కోనేరు వుంది. కోనేరు గుడిలోపల వుండదు. అంటే మొదట ఈ కోనేటి నైరుతి మూల వరకే గుడి వుండేది. ఆ తర్వాత గుడిద్వారాన్ని కూల్చి మంటపాన్ని పెంచారు. మనకు పాతమంటపం మీదికి చూరు ఎక్కించికట్టిన కొత్తమంటపం అంచు కనపడుతున్నది. సోమేశ్వరుని గుడికి ఉత్తరందిశలో ఏకాదశ లింగమంటపం వుంది. నిజానికి ఈ మంటపం గుడి బయట వుండాల్సిన కళ్యాణమంటపం వంటిది. ఆ ఖాళీలో కొత్తగా ఏర్పాటు చేసిన లింగాలివి. గుడిలోపలికి ప్రవేశించే ద్వారం మీద లోతైన గీతలతో చెక్కిన పాతకాలం అంటే రాష్ట్రకూటులనాటి రెండుకలశాలున్నాయి. గుడికి ఈశాన్యం ఖాళీ. కాని అక్కడికి చేర్చిన రెండుచేతుల జైన వినాయకుడున్నాడు. హనుమంతుడు, ధ్వజస్తంభం ఇక్కడెందుకు పెట్టినారో.

ఈ గుడికి పునాదిలేదు. వెనకవైపు నుంచి చూసినపుడు గోడలు సమానంగాలేవు. సోమేశ్వర దేవాలయాన్ని ఏ వాస్తునిర్మాణ శైలిలోకట్టారో అంతుపట్టడం లేదు. గోడలవెనక (సాధారణంగా బౌద్ధారామా లున్నచోట కనిపించే) రాతికనీలతో కట్టిన చతురస్రాకారపు బావి కనిపిస్తుంది.

సోమేశ్వరుని గుడికి నైరుతిలో కోటొక్క లింగంగా పిలువబడుతున్న సహస్రలింగాంకిత శివలింగం కాకతీయశైలి వేది అధిష్ఠానం మీద ప్రతిష్ఠితమై వున్నది. అంతరాళం, గర్భాలయమున్న ఈ గుడికే కాకతీయ మహారాణి కాకతి రుద్రమదేవి కానుకలిచ్చినట్టు శాసనమున్నది. రుద్రమభర్త వీరభద్రునికి అరణంగా యివ్వబడ్డ రాజ్యం కొలిపాక. వీరభద్రుని లెంక నిశ్శంక పోతినాయక కొలనుపాకలో 'వంశవర్ధన కుల్య (కాలువ?)' తవ్వించాడు. వీరభద్రుని తండ్రి ఇందుశేఖరుడు సోమనాథునికి 30 నివర్తనాలు భూదానం చేసాడు.

సోమేశ్వరునిగుడికి ఉత్తరదిశలో రెండు గుడులున్నాయి. వాటిలో ప్రతాపరుద్రునిగుడిగా పిలువబడే, పునర్నిర్మాణానికి నిరీక్షిస్తున్న గుడి వాపీ, స్తూప పర్యంతం కాకతీయశైలి దేవాలయం. దాని ముందర గుడి శిథిలరూపంలో వుంది. సోమేశ్వరదేవాలయానికి దక్షిణం వైపున కూడా శిథిలాలయాలే.

సోమేశ్వరదేవాలయానికి ముందర దీర్ఘచతురస్రాకారపు ప్రదేశంలో ప్రస్తుత పురావస్తుశాఖ ప్రదర్శనశాల వుంది. ఉత్తర,దక్షిణాలలో రెండు వరండాలతో కనిపించే ఈ నిర్మాణం పడమట ఎదురెదురుగా రెండు, ఉపాలయాలు, మధ్యలో ఒక ఆలయ ప్రవేశద్వారం వున్నాయి. ఈ ద్వారం నుంచే ప్రస్తుతం సోమేశ్వరుని గుడిలోనికి వెళ్ళే దారి వుంది. ఈ ద్వారం సోమేశ్వరునిగుడి ప్రవేశద్వారానికి ఎదురుగా లేదు కొంచెం పెడగా వుంది. నిజానికిది దారికాదు. అక్కడొక గుడివుండాలి. అక్కడున్న ద్వారశాఖలను, లలాటబింబాన్ని పరిశీలించినపుడు ఈ ద్వారం కళ్యాణీ చాళుక్యుల పూర్వశైలిలో చెక్కబడ్డది. ఇక్కడ ఒక గర్భగుడి వుండి వుండాలి. లేదా ఈ ద్వారాన్నే ఎక్కన్నుంచైనా తెచ్చి ఇక్కడ బిగించి వుండాలి. ఈ ద్వారం ముందర వరండా, వరండా ముందుకు పెంచి కట్టిన కొత్తమంటపం. ఎదురుగా జైనమానస్తంభం, ఒక నందిమంటపం ఉన్నాయి. మ్యూజియంలో సేకరించిన విగ్రహాలతోపాటు కాకతీయశైలి నంది ఇక్కడికి తెచ్చినదై వుంటుంది.

**వీరనారాయణ దేవాలయం:**

కొలనుపాక పాలించిన పారమారజగద్దేవుని (క్రీ.శ.1104–1110) సామంతుడు సోమలదండనాయకుడు (ఆలేటి కంపణం పాలకుడు) 'జగద్దేవ నారాయణాలయం' కట్టించాడు. ఈ గుడికి పెంచి కట్టిన మంటపం కప్పు మొత్తం జైనశిల్పాలు, జైనబసదుల రాళ్ళే వాడబడ్డాయి. ముందటి నారాయణుడేమైనాడో తెలియదు. కాని, ఇపుడు గుడిలో ఉన్నది 16వ శతాబ్దపుశైలి మీసాల లక్ష్మీనారాయణుడే వీరనారాయణుడుగా పిలువబడుతున్నాడు. నారాయణమూర్తి విగ్రహం అడుగునుండే కూసం అధిష్ఠానపీఠం తొలిలో సరిగా కూర్చుండబెట్టలేదు. విగ్రహం పక్కకు ఒరిగి కనిపిస్తుంది. దానికో పుక్కిటిపురాణం కథ చెప్తారు. వీరనారాయణగుడి చుట్టు గతంలో వుండే అష్టదిక్పాలకులు, మరికొన్ని శిల్పాలు కూడా ఇపుడు కనపడడం లేదు.

*(తరువాయి వచ్చే సంచికలో)*

– శ్రీరామోజు హరగోపాల్,
m : 99494 98698
e: akshara25@gmail.com











































రకరకాల కారణాలతో తెలంగాణ ప్రముఖుల చరిత్రలు అంతగా వెలుగులోకి రాకుండా పోయాయి. ఆయా ప్రముఖులపై ప్రజలకు ఒక అవగాహన కల్పించేలా వివిధ వ్యాసాల సంకలనంతో మనిషి పేరిట తెలంగాణ రిసోర్స్ సెంటర్ కొన్ని పుస్తకాలను ప్రచురించింది.
















పై పుస్తకాలు లభించు చిరునామా :

టీఆర్‌సి 3-6-712/2, స్ట్రీట్ నెం.12, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029
ఫోన్ : 9030 6262 88. Email: trchyd@gmail.com

# కేసులు నిలవాలని పెట్టరు

'గాంధీ మాలా బేత్లా' అన్న కవితను వసంత్ దత్తాత్రేను గుర్జార్ అన్న మరాఠీ కవి రాశాడు. 'గాంధీ నన్ను కలిశాడు' అన్నది కవితా శీర్షిక తెలుగులో. అది ఓ వేయి పదాల కవిత. ఆ కవితని 1983లో గుర్జార్ రాశాడు. ఆయన వయస్సు ఇప్పుడు 72 సంవత్సరాలు. ఆ కవితలో అశ్లీలం వుందని 1994లో ఓ క్రిమినల్ కేసు దాఖలైంది.

మహాత్మాగాంధీ తనని దేవాలయంలో, చర్చీలలో, మసీదులో అదే విధంగా ఓషో ఆశ్రమంలో, క్లెమ్లిన్‌లో, ముంచాయి రెడ్ లైట్ ఏరియాలో కలిసినప్పుడు అతను అంటే కవి గాంధీతో మాట్లాడిన అంశాలే కవితలోని సారాంశం. గాంధీ చెప్పిన విలువలు ఏ విధంగా భగ్నమైనాయో చెప్పే కవిత 'గాంధీ మాలా బేత్లా'.

అతను కవితను రాసింది 1983లో, ఆయన ముంబాయి పోర్ట్ ట్రస్ట్‌లో క్లర్క్‌గా పని చేసేవాడు. ఆ పోర్ట్ సమావేశాలు ఎక్కడ జరిగినా ఆ కవితను చదివి ఆ సమావేశంలో పాల్గొన్న తోటి ఉద్యోగులని ఆలోచింపచేసేవాడు గుర్జార్. చిన్న పత్రికల ఉద్యమం నడిపే అరుణ్ కొలాట్‌కర్ ప్రభావంతో గుర్జార్ తన రచనా వ్యాసాంగాన్ని కొనసాగించాడు. అరణ్య, గోడి, సముద్ర అన్న కవితా సంపుటాలని అతను ఇప్పటికే వెలువరించాడు. పసర అన్న కవితా సంకలనం అచ్చులో వుంది.




'గాంధీ మాలా బేత్లా' అన్న కవితలో అతను అశ్లీలంగా ఏమీ రాయలేదు. గాంధీ బోధించిన విలువలు ఎలా ధ్వంసం అవుతాయన్న విషయాల గురించి ఆ కవితని రాశారు. అఖిల భారతీయ మరాఠీ సాహిత్య సమ్మేళనంలో 1986లో ఆ కవితను గుర్జార్ చదివాడు. ఆ సమ్మేళనంలో ఎంతో మంది ప్రముఖులు పాల్గొన్నారు. అందరూ ఆ కవితను మెచ్చుకున్నారు. ఆ కవిత మొదటిసారిగా అశోక్ సహహనే ప్రాస్ ప్రచురణగా వచ్చింది.

ఆ తరువాత బ్యాంకింగ్ ఇండస్ట్రీ ప్రచురించిన మ్యాగజీన్‌లో పునర్ముద్రితం అయ్యింది. అది లాటూరులో ప్రచురితం అయ్యింది. గుర్జార్ అనుమతి తీసుకోకుండానే తమ మ్యాగజీన్‌లో ఆ కవితను బ్యాంకింగ్ ఇండస్ట్రీ వాళ్ళు ప్రచురించారు.

ఆ కవితలో అశ్లీలత వుందని పతిత్ పావన్ సంఘటన లాటూర్‌లోని మేజిస్ట్రేట్ కోర్టులో క్రిమినల్ కేసుని దాఖలు చేసింది. ఆ కవితలో అశ్లీలత ఏమీ లేదని, ఎందుకు దాన్ని ఇంత హడావిడి చేశారో అర్థం కావడం లేదని కవి గుర్జార్ భావన. వాళ్ళు పోలీసులకు ఫిర్యాదు చేస్తే పోలీసులు కేసుని క్రిమినల్ కోర్టులో దాఖలు చేశారు.

కేసుని ఉపసంహరించాలని చాలా మంది విజ్ఞులు చేసిన విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఉపసంహరించాలని అనుకొంది. కానీ ఆ పతిత్ పావన్ సంఘటన వాళ్ళు గొడవ చేయడంతో ప్రభుత్వం తన ప్రతిపాదనని ముందుకు తీసుకొని వెళ్ళలేక పోయింది. ఫలితంగా లాటూర్ కోర్టు విచారణలో కేసు అలా వుండి పోయింది. కేసు విచారణలో వుండగానే 2001వ సంవత్సరంలో కవి గుర్జార్ పదవీ విరమణ చేశాడు.

తన కవిత ఉద్దేశ్యం ఫిర్యాదు చేసిన వ్యక్తులకి చెప్పడానికి, వివరించడానికి గుర్జార్ ప్రయత్నం చేశాడు. మహాత్మాగాంధీ విలువలు ఎలా ధ్వంసం అవుతున్నాయో ఆ కవితలో వివరించానని గుర్జార్ వాళ్ళకి చెప్పాడు. కానీ ఫలితం లేకపోయింది.

ఇప్పుడు వసంత్ గుర్జార్ వయస్సు 72 సంవత్సరాలు. ఆయన వుంటున్నది బొంబాయిలో. కేసు నడుస్తున్నది లాటూర్‌లో. ఈ కేసు భారం కన్నా ఈ దూరభారం అతను భరించలేక పోతున్నాడు ఈ వయస్సులో.

ఈ కేసుని రద్దు చేయమని హైకోర్టులో దరఖాస్తు చేశాడు. కానీ ఫలితం లేక పోయింది. సుప్రీంకోర్టు తలుపు తట్టాడు. అక్కడ

కూడా ఆయనకి ఉపశమనం లభించలేదు.

ప్రతి కవితను అది రాసిన కాలమాన పరిస్థితులను బట్టి అర్థం చేసుకోవాలి. ఈ రోజు వున్న పరిస్థితిని బట్టి కవితను చూడకూడదు. వసంత్ దత్రాత్రేయ గుర్జార్ ఆ కవితను రాసింది 1983వ సంవత్సరంలో. ఎమర్జెన్సీ అయిపోయింది. జయప్రకాశ్ నారాయణ్ చేసిన ఉద్యమం అనుకున్న ఫలితాలను సాధించలేకపోయింది. జనతా ప్రభుత్వ ప్రయోగం విఫలమైంది. ఈ నేపథ్యంలో తాను ఆ కవితను రాసానని గుర్జార్ అంటున్నారు. కోర్టులు కేసులని త్వరగా తెమల్చకపోవడం వల్ల ఆ కేసు ఇంకా విచారణ దశలోనే వుంది.

ఇది ఇలా వుండగా సాహిత్య అకాడమీ ప్రచురించే మరాఠీ కవితా సంకలనంలో ఈ కవితను ప్రచురిస్తున్నానని బాలచంద్ర నెమాడే, గుర్జార్‌కి తెలియచేశారు.

ధండా ఘోష్, కాలీసల్వార్, కోల్‌దో అన్న కథలు రాసిన సాదత్ హసన్ మంటో కూడా భారతీయ శిక్షాస్మృతిలోని సె.292 ప్రకారం దాఖలైన కేసులను ఎదుర్కొన్నాడు.

కేసులు నిలుస్తాయని పెట్టరు.

కేసులు నిలవాలని పెట్టరు / కేసులు కేసు కోసమే పెడతారు.

మనిషిని వంగతీయడానికి పెడతారు.

మనిషిని లొంగదీయడానికి పెడతారు.

గుర్జార్ మీద పెట్టిన కేసు కూడా అలాంటిదే. అయితే ట్రయల్ అన్న శిక్షని ఎదుర్కోవడమే ఓ పెద్ద శిక్ష. ఆ శిక్ష అతని జీవితకాలంలో ముగుస్తుందా అన్నది సాహితీవేత్తలను వేధిస్తున్న ప్రశ్న.

భావ ప్రకటనా స్వేచ్ఛకి సంకెళ్ళు వేయడం లాంటిదే ఈ కేసు. 1983లో రాసిన కవిత మీద 1994లో ఫిర్యాదు చేయడం ఈ కేసులోని విషాదం. అదీ కవితని పునర్ ముద్రించినప్పుడు. ఆ పత్రిక బాధ్యులని కేసు నుంచి విముక్తి చేసి కవిని మాత్రమే విచారణని ఎదుర్కోమని చెప్పడం అత్యంత విషాదం.

-మంగారి రాజేందర్ (జింబో)
m : 9440483001
e : rajenderzimbo@gmail.com

## చందాదారులుగా చేరండి... చేర్పించండి...

***పాఠకులకు, రచయితలకు, పరిశోధకులకు... నమస్సులు.***

తెలంగాణ ఉద్యమ సందర్భంలో పుట్టిన తెలుగు మాసపత్రిక దక్కన్‌లాండ్ తొమ్మిదేళ్ళు పూర్తి చేసుకొని పదవ సంవత్సరం లోనికి అడుగు పెట్టింది. తెలంగాణ సాధన ఉద్యమ సమయంలో ఉద్యమానికి దిశా నిర్దేశం చేసేలా ఎందరో ప్రముఖుల వ్యాసాలను అందించింది. టిఆర్‌సి 'చర్చ' సారాంశాలను ప్రజల్లోకి తీసుకెళ్ళింది. తెలంగాణ భావజాలాన్ని బలోపేతం చేసింది.

స్వరాష్ట్ర ఆవిర్భావం తర్వాత దక్కన్‌లాండ్ తెలంగాణ పునర్ నిర్మాణంతో తనదైన పాత్రను పోషిస్తున్నది. తెలంగాణ తనదైన అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి, మరింత పరిపుష్టం చేసుకునేదానికి దోహదం చేస్తున్నది.

ఈ నేపథ్యంలో సామాజిక అంశాలతోపాటు, పర్యావరణం, చరిత్ర, వివిధ చేతివృత్తుల కళారూపాలు, నైపుణ్యాలు, వారసత్వం, పర్యాటకం లాంటి అంశాలపై కథనాలను వెలువరిస్తున్నది. ప్రజా సంక్షేమం కోసం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లుతుంది. 2012 సెప్టెంబర్‌లో ప్రారంభమైన పత్రిక ఇప్పటి వరకూ మీ అందరి సహకారాలతో కొనసాగుతూ వస్తుంది. ఇప్పటికే ఎంతో మంది మిత్రులు, శ్రేయోభిలాషులు, తమ చందాలతో పాటు, చందాదారులను చేర్పించడంలో తమ సహకారాన్ని అందిస్తున్నారు. వారికి ధన్యవాదాలు.

అయినప్పటికీ పత్రిక నిర్వహణ కష్టసాధ్యంగా ఉంది. దక్కన్‌లాండ్ మనందరిది. పదికాలాల పాటు పత్రిక సజావుగా వెలువడే బాధ్యత మన అందరిదీ.

చందా పూర్తయిన వారు తమ చందాలను రెన్యువల్ చేసుకుని కాంప్లిమెంటరీ కాపీలు అందుతున్న వారు కూడా చందాదారులుగా చేరి, మిత్రులను చేర్పించి సహకరిస్తారని ఆశిస్తూ...

ధన్యవాదాలతో... మీ

***– మణికొండ వేదకుమార్***
సంపాదకులు

**చందా వివరాలు:**

| | | |
|---|---|---|
| వార్షిక చందా | : | రూ. 300 |
| 2 సం॥లకు | : | రూ. 600 |

*'దక్కన్ ల్యాండ్' పేరిట ఎం.ఓ, మనీయార్డర్, చెక్ లేదా నగదు రూపంలో చందామొత్తం చెల్లించవచ్చు.*

**చిరునామా :**

**DECCAN LAND :**
**"CHANDRAM"** 3-6-712/2, St.No. 12, Himayatnagar,
Hyderabad - 500 029. Telangana
**Fax: 040-27635644 Mobile: 9030626288**
E-mail:desk.deccan@gmail.com ww.deccanland.com

**దక్కన్‌ల్యాండ్ బ్యాంకు ఖాతా వివరములు:**

| | |
|---|---|
| Name | : DECCAN LAND |
| Bank | : KOTAK MAHINDRA BANK |
| A/c No | : 7111218829 |
| IFSC Code | : KKBK0007463 |
| Branch Code | : 007463 |

ప్రకృతే నియంత్రిస్తుంది! 12 ప్రకృతే శాసిస్తుంది!!

# ప్రకృతివరణంకు (డార్వినిజం) దారితీసిన పరిస్థితులు!

శాస్త్రపరిశోధనలన్నీ సందర్భోచితంగా, సమస్యల పరిష్కారానికి దోహదపడేలా జరుగుతాయి. కొన్ని శోధించి సాధించబడితే, మరికొన్ని కాకతాళీయంగా జరిగిన సంఘటనల ఆధారంగా సిద్ధాంతీకరించ బడతాయి. అత్యధిక పరిశోధనలన్నీ ప్రకృతి దృగ్విషయాల నేపథ్యంలో జరిగితే, మరికొన్ని భౌతిక, రసాయనిక, భౌగోళిక, ఖగోళ, భూగర్భ, సముద్ర సంబంధిత పదార్థాల, జీవుల మధ్యన జరిగే పరస్పర చర్యల ఆధారాలతో ముడిపడి వుంటాయి. ఏ పరిశోధన అయినా, పరిశోధకుల ఊహ ప్రతిపాదనలతో, పరికల్పనలతో (hypotheses) ప్రారంభమై ప్రయోగాలతో, క్షేత్ర పరిశీలనలతో కొనసాగుతాయి. సేకరించిన దత్తాంశాల్ని, సాధించిన ఫలితాలు విశ్వజనీనం చేయబడుతాయి. నేటి అత్యాధునిక అభివృద్ధి, ఆవిష్కరణలు, మానవాళి అనుభవిస్తున్న సౌకర్యాలన్నీ ఈ విధంగానే అందుబాటులోకి వచ్చాయి. వీటన్నింటి వెనుక వందల వేలమంది శాస్త్రజ్ఞులు, పరిశోధకులు, అజ్ఞాత సూరీళ్ళు నిరంతరం శ్రమించడమే కాక, అనేకమంది తమ ప్రాణాల్ని ఫణంగా పెట్టారు. గతంలో (7వ కథనం) కొందరి శాస్త్రజ్ఞుల ఆవిష్కరణల్ని, వారి త్యాగాల్ని చూసాం!



బీగల్ యాత్ర రచన పుస్తకం

గత సంవత్సరం జులై నుంచి ప్రకృతివరణం (Natural Selection) అనే పతాకంతో (tag) కథనాల్ని రాస్తున్న విషయం తెలిసిందే! కొందరు పాఠకులు ఈ ట్యాగ్ గూర్చి ప్రస్తావించడం జరిగింది. ప్రకృతివరణం అనే పదాన్ని మొట్ట మొదటగా, శాస్త్రీయంగా వాడుకలోకి తెచ్చింది మాత్రం **చార్లెస్ రాబర్ట్ డార్విన్** (Darwin) అనే ఆంగ్ల ప్రకృతివాది (naturalist). **'డార్వినిజం'** అనే సిద్ధాంతంతో యావత్ ప్రపంచానికి డార్విన్ పరిచయస్థుడే! పోతే, ఈ సిద్ధాంత ఆవిష్కరణ ఓ పరికల్పనతో (hypothesis) కాకుండా, సముద్రయానం చేసే అవకాశం రావడం, దీన్ని డార్విన్ సద్వినియోగం చేసుకోవడంతో సిద్ధాంతీకరించ బడింది.

ఈ పరిశోధనకు దారితీసిన పరిస్థితులు కాకతాళీయంగా జరిగినా, పోగుపడిన శాస్త్రీయ ఆలోచనల్ని సమాజంకు తెలియజెప్పడానికి నాటి పరిస్థితులు అనుకూలంగా లేకుండే! క్యాథలిక్ చర్చి ఆలోచనలు బలంగా వున్న నాటిరోజుల్లో దేవుడి సృష్టి సిద్ధాంతాన్ని తప్పుబట్టడం ఓ సాహసోపేత చర్యనే! అందుకే జీవుల పుట్టుక, కాలానుగత మనుగడ (adaptation), పరిణామం అనే దృగ్విషయాల్ని గ్రంథస్థం చేసిన రెండు దశాబ్దాల దాకా (1859) బాహ్య ప్రపంచానికి జీవుల పుట్టుక (Origin of Species) గూర్చి డార్విన్ తెలుపలేక పోయాడు. ఈ సందర్భంగా డార్విన్ మత పెద్దల నుంచి, సంప్రదాయ వాదుల నుంచి అనేక బెదిరింపుల్ని, ఒత్తిళ్ళను, సవాళ్ళను ఎదుర్కొన్నాడు. ఈ సిద్ధాంతాన్ని దైవదూషణగా (Heresy) భావించిన కొన్ని దేశాలు, డార్విన్ సిద్ధాంతంపై నిషేధాన్ని విధించాయి. అమెరికా లాంటి దేశాల్లోనైతే ఏకంగా 'డార్వినిజం'పై కోర్టుల్లో కేసులు వేసారు. ఈ మధ్యనే ఈ కేసుల్ని కోర్టు అర్థరహితమని కొట్టివేసాయి.

ప్రపంచ వ్యాపితంగా మత వాదులకు కంటిమీద కునుకు లేకుండా చేసిన ఈ సిద్ధాంతం, **చారిత్రిక భౌతిక వాదానికి, మార్క్సిజానికి** బీజాలు వేయగా, ప్రపంచ గమనానికి, మార్పుకు, చివరికి సోషలిస్టు విప్లవాలకు ఆయువుపట్టుగా మారడం గమనార్హం!

### బీగల్ అంటే

- ఒక రకమైన వేట కుక్క పేరు. స్టీమ్‌తో (ఆవిరి) నడుస్తుంది.
- HMS - His/ Her Majestiy's Ship
- రాయల్ నౌకాదళంకు చెందిన Cherokee - class 10 gun ship.
- 7,803 పౌండ్లతో (నేడు 6,50,000 పౌండ్లు) ఖర్చుతో నిర్మాణం. 90.3 అడుగుల పొడవు గలది.
- 1820లో థేమ్స్ నదిలో ప్రవేశట్టబడిన తర్వాత, ప్రపంచ యాత్రలకు వినియోగించబడింది. 1845లో కోస్టుగార్డ్‌గా పంపించబడింది.
- 1870లో కాలంచెల్లిందిగా భావించి, విడగొట్టి, తుక్కుకింద అమ్మారు.

### ప్రకృతివరణం అంటే..?

ప్రకృతివరణం అనే పదం నిజానికి డార్విన్ ప్రవచిత సిద్ధాంతమే అయినా, ఈ కథనాల్లో దీన్ని యావత్ సౌర, భూమండలానికి వర్తింపజేయడం జరుగుతున్నది. అనగా బిగ్‌బ్యాంగ్ సిద్ధాంతం నుంచి సూర్యకేంద్ర సిద్ధాంతం దాకా ఖగోళంలో నిగూఢమైన పదార్థాల స్థితిమార్పుల ద్వారానే జరుగుతున్నదని, ఇప్పటిదాకా గుర్తించిన మూడు పదార్థాలకు (ఘన, ద్రవ, వాయు) గల మూడు ధర్మాల (ద్రవ్యరాశిని కలిగి వుండడం, స్థలాన్ని ఆక్రమించడం, పీడనాన్ని కలుగ జేయడం) ఆధారంగానే సృష్టి లయలు జరుగుతున్నాయని, ఈ లయల కారణంగానే జీవం ఏర్పడి పరిణామ చెందిందని, ఇంకా చెందుతూనే వుందని దీని సారాంశం! ఇతిహాసాలు, మత గ్రంథాలు ప్రవచిస్తున్నట్లుగా, ఏ లయ కారుడు, లయకారిణి ఈ సృష్టికి మూలం కాదని ఈ సిద్ధాంతం ఆధారాలతో నిరూపించింది. నిర్దిష్టంగా చెప్పాలంటే, యావత్ ఖగోళమార్పులు **ద్రవ్యనిత్యత్వ నియమం** (Law of Conservation of Mass) కు లోబడే జరుగుతాయనేది ఓ నగ్న సత్యం!




*బీగల్ యాత్ర చేసిన దేశాల పటము*

నిజానికి డార్విన్ మొదట భౌగోళిక అంశాలపై దృష్టిసారించి, చివరికి జీవుల పుట్టుక గూర్చి ఆలోచించడం మొదలు పెట్టాడు. దీనికి ఆయనకు ప్రేరణ కల్గించినవి వివిధ జంతువుల శిలజాలు. తర్వాత జంతువులపై, పక్షులపై, కీటకాలపై, మొక్కలపై దృష్టిసారించి అవి బతికి బట్టగట్టే విధానంపై, సంతానాన్ని అందించి మనుగడ సాగించడంపై పరిశీలనలు మొదలుపెట్టి, ఈ జీవులన్నీ ఒకే జీవినుంచి ఉద్భవించాయని తేల్చిచెప్పాడు. ఈ పరిణామ క్రమానికి భౌతిక, రసాయనిక ప్రక్రియలతోపాటు, వాతావరణం దోహదపడడం జరిగింది. అందుకే **ప్రకృతివరణం సార్వజనీనమైన విశాల ఆలోచనా దృక్పథం!** అన్ని అంశాల్ని ఇది తడుముతూ, ఓ శాస్త్రీయ అవగాహనను, భావజాలాన్ని దృఢంగా పెంపొందిస్తుంది. ఈ దృక్కోణంతోనే ఈ ట్యాగ్‌ను ఈ కథనాలకు ఓ పతాకంగా పెట్టడం జరిగింది.

కాబట్టి, ఈ కథనంలో డార్వినిజంకు దారితీసిన పరిస్థితుల్ని చూద్దాం!

### తండ్రి మాటను కాదని ప్రకృతి ఒడిలోకి...

చాలామంది శాస్త్రజ్ఞుల్లా కాకుండా, డార్విన్‌ది ఆర్థికంగా బాగున్న ఉన్నత కుటుంబం. తాత స్వేచ్ఛా మనస్తత్వంగల వైద్యుడు, కవి! శరీర అవయవ నిర్మాణ సూత్రాలు (The Laws of Organic Life) పుస్తక రచయిత. తల్లిదండ్రులిద్దరు వైద్యులు. 18 ఫిబ్రవరి 1809న జన్మించిన డార్విన్ 8 సం॥లకే తల్లిని కోల్పోయాడు. డార్విన్‌ను అక్కలు పెంచి పోషించారు. చిన్ననాటి నుంచే శరీర నిర్మాణశాస్త్రం గూర్చి, మానసికశాస్త్రం గూర్చి డార్విన్‌కు తండ్రి బోధించేవాడు. చదువుపై శ్రద్ధ చూపని డార్విన్ పాఠశాలలో ఏడు సం॥ (1818- 1825) అయిష్టంగా గడిపాడు. చర్చి కనుసన్నల్లో సాగే విద్య (Anglican) డార్విన్‌కు ఇబ్బందికరంగా వుండేది. నాటి ఇంగ్లీష్ పబ్లిక్ స్కూళ్ళలో విజ్ఞాన శాస్త్రాన్ని అమానవీయంగా (dehumanizing) భావించేవారు. ఇతర సబ్జెక్టులకన్నా డార్విన్‌కు రసాయనశాస్త్రం పట్ల మక్కువగా వుండేది. ఇది గ్రహించిన ప్రధానోపాధ్యాయుడు డార్విన్‌ను నిత్యం నిందించగా తోటి విద్యార్థులు 'gas' అంటూ గెలి చేసేవారు.

పాఠశాలపట్ల విముఖత చూపిన డార్విన్‌ను 16వ ఏటనే ఎడన్‌బరో విశ్వవిద్యాలయంలో వైద్యవిద్యను అభ్యసించడానికి తండ్రి చేర్పించాడు. పేరుకు వైద్యవిద్యనే అయినా శాస్త్రవిజ్ఞానానికి ప్రాధాన్యత లేకపోగా, శస్త్రచికిత్సలన్నీ మత్తుమందు లేకుండా (నాటికి మత్తుమందు లేదు) జరిగేవి. రోగులు ఆ సందర్భంగా అరుపులు పెట్టడంతో డార్విన్‌కు బాధకలిగేది. ఈ విధానాన్ని మార్చాలని తలిచేవాడు. దీనికి తోడు వ్యవసాయ క్షేత్రాల్లో, రాచరిక కుటుంబాల్లో, బహిరంగ మార్కెట్లలో నల్లజాతీయుల్ని బానిసలుగా చూడడం డార్వినుకు మింగుడు పడేదికాదు. దీంతో వైద్యవిద్యను ఓ పీడకలగా భావించి రెండు సంవత్సరాలకే (1825-27) వదిలి వేసాడు. ఈ సమయంలో కూడా డార్విన్ ఆరుబయట తిరుగుతూ, ప్రకృతిని పరిశీలించేవాడు. పగలంతా రాళ్ళు వేడెక్కి రాత్రుళ్ళు చల్లబడడం ఎలా జరుగుతుందని ఆలోచించేవాడు. సముద్రపు ఒడ్డుకు వెళ్ళి రకరకాల గువ్వల్ని, గవ్వల్ని, శంఖుల్ని (shells) సేకరించి పరిశీలించేవాడు. మొక్కల రకాలను,

### బీగల్ నౌక- సరంజామా

- 74 మందికి సౌకర్యంగానే కాక, మరో 30 మంది దాకా వుండే సౌకర్యాలు.
- అన్ని రకాల పరికరాల వినియోగ సౌకర్యం (Theodolites, Compass, Chronometers, Barometers)
- ముఖ్యమైన పుస్తకాలతో ఒక గ్రంథాలయం

వాటి మధ్యన గల సంబంధాల్ని పోల్చుకునేవాడు. పక్షుల ఆహార సేకరణ విధానాన్ని, వాటి ముక్కుల నిర్మాణాన్ని నిశితంగా చూసేవాడు. ఆయా ప్రాంతాల్లో లభించే ఖనిజాల్ని సేకరించి వాటితో చిన్న చిన్న ప్రయోగాలు చేసేవాడు. కీటకాలు పక్షుల్లా ఎగిరినా, శరీర ఆకృతి తేడాల్ని పోల్చుకునే వాడు. భూమికి, భూమి పుట్టుకకు (primitive Earth), జీవుల పుట్టుకకు గల సంబంధం గూర్చి తర్కించుకునే వాడు.



*31 సంవత్సరాల డార్విన్*

అదే సమయంలో ఎడిన్‌బరో మ్యూజియంలో పనిచేసే స్వేచ్ఛను పొందిన ఓ నల్ల జాతీయుడైన **జాన్** (Edmonstone) పక్షుల నమూనాల్ని (specimen) లోపలి అవయవాల్ని తొలగించి (sttuffed), పక్షి ఆకారంతో (taxidermy) నిజమైన పక్షుల్లా ఎలా వుంచాలో డార్విన్‌కు చెప్పేవాడు. దీంతో డార్విన్‌కు పక్షులు ముక్కుల (beaks) నిర్మాణంను పోల్చుకునే అవకాశం ఏర్పడింది.

ఆశించిన విధంగా కొడుకు వైద్య విద్యను అభ్యసించక పోవడంతో, కనీసం తత్వశాస్త్రంలో నన్నా, ప్రావిణ్యున్ని చేస్తే మత బోధకుడిగా (clergy) నన్నా స్థిరపడతాడని భావించిన తండ్రి, డార్విన్‌ను కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో (1828) బిఎ చదవమని చేర్పించాడు. ఇక్కడా తత్వశాస్త్రంకన్నా ప్రకృతి దృగ్విషయాలపట్ల డార్విన్ మక్కువను పెంచుకున్నాడు. అయినా 1831లో పదవ స్థానంలో నిలిచి పట్టభద్రుడయ్యాడు. ఇక్కడే డార్విన్ ఆలోచనలకు మరింత సహకారం లభించింది.

**యాత్ర జరిగిన విధానం:**

- ముఖ్యమైన దీవుల్లో లంగర్ వేసి, చిన్న బోట్లతో అన్వేషించడం. చుట్టూ గల దీవులను సందర్శించడం.
- ప్రధాన భూభాగాల్లో గుర్రాలపై, కాలినడకన, టెంట్లు వేసుకొని, ఇల్లు కిరాయి తీసుకొని పరిశీలించడం
- ఇలా మొత్తంగా భూభాగంపై 3 సం|| 3 నెలలు గడపగా, సముద్రంపై ఒక సం|| ఆరు నెలలు గడిపారు.

**ఆలోచనలకు అంకురార్పణ :**

చదువుపై ఎంత నిరాసక్తతనో, ప్రకృతి, భౌగోళిక విషయాలపట్ల డార్విన్‌కు అంత మక్కువ. దీంతో, ఆయన ఆలోచనలకు దగ్గరగల విద్యార్థులతో, ప్రొఫెసర్లతో పరిచయాలు పెరిగాయి. తోటి స్టూడెంట్స్ డార్విన్‌కు ఖండాంతర సైన్స్ (Continental Science) గూర్చి పరిచయం చేసారు. ఆంగ్లికన్ విద్యను వ్యతిరేకించే వారితో పరిచయం ఏర్పడింది. చర్చి భావించినట్లుగా మానవ శరీర ధర్మశాస్త్రం పవిత్రమైనదేమి కాదని, మానవ శరీరం కూడా ఇతర జంతువుల నిర్మాణం లాంటిదేనని వీరంతా నమ్మేవారు. మానవ మేధస్సు మత, వేదాంత శాస్త్రాలు విశ్వసించినట్లుగా ఓ బ్రహ్మపదార్థం కాదని, ఇది కూడా ఇతర వస్తువుల్లా, అవయవాల పదార్థాల (మూలకాల) సమ్మేళనమని వారు చర్చించేవారు. ఈ చర్చలు డార్విన్ ఆలోచనలకు చాలా దగ్గరగా వుండేవి.



కెప్టెన్ రాబర్ట్ ఫిట్జ్రాయ్

ఈ సందర్భంగానే ఫ్రెంచ్ ప్రకృతి శాస్త్రవేత్త **లామార్క్** శిష్యుడు పరిణామ సిద్ధాంతవాది (evolutionist) **రాబర్ట్ ఎడ్మండ్ గ్రాంట్** (Edmond Grant) డార్విన్‌కు పరిచయ మయ్యాడు. అప్పటికే ఈయన స్పాంజీల (sponges) జీవ రసాయనిక అంశా లపై, సంబంధాలపై అవగాహన కల్గివున్నాడు. దీంతో డార్విన్ ఈయనను తన గురువుగా (mentor) భావించేవాడు. ఎడ్మండ్ వెన్నెముక లేని సముద్ర ప్రాథమిక జీవుల పెరుగుదల, సంబంధాల గూర్చి డార్విన్‌కు వివరిస్తూ, వీటి నుంచే ఇతర సంక్లిష్ట జీవులు ఉద్భవించాయని ఎడ్మండ్ స్పష్టీకరించేవాడు. ఈ విధంగా లభించిన జ్ఞానంతో సముద్రతలంపై వుండే లార్వాలపై, వాటి కాలనీల నిర్మాణంపై దృష్టిసారించిన డార్విన్, తాను గుర్తించిన అంశాల్ని విద్యార్థులతో చర్చించేవాడు. అలాగే వృక్ష పరిరక్షకుడైన **జాన్ స్టీవెన్ హెన్స్‌లో** (Steven Henslow)తో పరిచయం కాగా, 1831లో జంతు ప్రపంచంపై దూరదృష్టిగల **రెవరెండ్ ఆడమ్ సెడ్జ్‌విక్** (Adam Sedgwick) డార్విన్‌ను భూగర్భశాస్త్ర పరిశీలన నిమిత్తం విజ్ఞాన యాత్రపై వేల్స్ (Wales)కు తీసుకెళ్ళాడు.

ఇలా పాఠశాల, వైద్య విద్యల సందర్భంగా డార్విన్ కోల్పోయిన విద్యావిషయాల్ని తిరిగి కేంబ్రిడ్జిలో పొందడంతో ఎనలేని సంతోషానికి గురైయ్యాడు. ఇదే సమయంలో ఓ ప్రొఫెసర్ డార్విన్‌ను ఒక ఓడ కెప్టెన్ ఫిట్జ్రాయ్‌కు పరిచయం చేసాడు. కాకతాళీయంగా జరిగిన ఈ పరిచయం డార్విన్ జీవిత దశనే కాకుండా, జీవుల పుట్టుక రహస్యాన్ని ఛేధించడానికి దారి తీయడం యాదృశ్చికం కాదా..!

**అనుకోని అవకాశం – మలుపు తిరిగిన జీవితం!**

మందకొడిగా సాగిన విద్యా భ్యాసంతో కేంబ్రిడ్జి క్రిస్టికాలేజి ఆవరణ డార్విన్ జీవిత గమనానికి నిచ్చెనలను వేసింది. అక్కడే పరిచయం చేయబడ్డ **కెప్టెన్ ఫిట్జ్రాయ్** (Vice Admiral Robert FitzRoy), బ్రిటీషు రాయల్ నౌకకు అధిపతి. మొట్టమొదటి వాతావరణ అంచనా వేత్తగా (Metrologist)గా గుర్తింపు పొందిన ఫిట్జ్రాయ్ రాబోయే వాతావరణ సూచన (forecast) అనే పదాన్ని 1854లో మొదటిసారి పరిచయం చేసాడు. రాచరికపు నౌక హెచ్ఎంఎస్ (HMS) **బీగల్** (Beagle)కు ఈయన కెప్టెన్‌గా వున్నాడు. భూ, భౌగోళిక పరిశోధనలకోసం 1831లో చేపట్టిన సముద్రయానంకు,

ఓ ప్రకృతి శాస్త్రవేత్త వుంటే బాగుంటుందని భావించిన ఫిట్జ్రాయ్, శాస్త్రవేత్త కాకున్నా, కనీస అర్హతలేకున్నా, డార్విన్ పరిచయం కావడంతో, డార్విన్‌ను తనతో రమ్మని కోరాడు. అంతే, ఎగిరి గంతేసిన




దక్షిణ అమెరికాను అనేకసార్లు అన్వేషణ చేసిన డార్విన్

డార్విన్, తండ్రి వద్దంటున్నా యాత్రకు సిద్ధమయ్యాడు.

**సంప్రదాయ ఆలోచనలకు సమాధి కట్టిన బీగల్ యాత్ర :**

అనుకోకుండా వచ్చిన అవకాశంతో డార్విన్ బీగల్ నౌకను ఎక్కేసాడు. డార్విన్‌తో కలిసి మొత్తం 74 మంది సిబ్బందితో బీగల్ ఇంగ్లాండ్‌లోని డెవన్ పోర్టు (Devenport)లోని ప్లైమౌత్ సౌండ్ (Plymouth Sound) ప్రదేశం నుంచి 27 డిసెంబర్ 1831లో బయలు దేరింది.

HMS అనగా **His or Her Majesty's Ship** అనే రాచరికపు హుందాగల అని అర్థం. బీగల్ అనగా నేలపై వాసన చూస్తూ వేటాడే వేటకుక్క అని! మొత్తంగా ఈ నౌక, భూ, సముద్ర వేటకు అనే అర్థంతో బయలుదేరిన రెండవ యాత్ర. అంతకు ముందు 1826–30 మధ్యన దక్షిణ అమెరికాలోని పాటగొనియా (Patagonia), టియెర్రాడెల్ ఫ్యూగో (Tierradexl Fuego) ప్రాంతాల్ని చుట్టి వచ్చింది. ప్రస్తుత యాత్ర రెండు సంవత్సరాలని అనుకున్నా, అయిదు సంవత్సరాల పాటు సాగి, అక్టోబర్ 2, 1830న తిరిగి వచ్చింది. ఈ మొత్తం కాలాన్ని డార్విన్ సద్వినియోగం చేసుకొని ప్రపంచ ఆలోచన గతిని మార్చే డార్వినిజానికి మూల కారకుడయ్యాడు.

బీగల్ నౌక యాత్ర వాతావరణ, భూగోళ సంబంధిత పరిశీలనల కోసం కాబట్టి, వీరి వెంట దూరాల్ని కొలిచే సాధనమైన థియోడోలైట్‌ను, సమయాన్ని గుర్తించే కాలలేఖినిని (Chronometer), వాతావరణాన్ని కొలిచే భారామితిని (Barometer) తీసుకెళ్ళేవారు. డార్విన్ ప్రయాణించిన సందర్భంగా మాత్రం అదనంగా తుఫానులను పసిగట్టే బ్యూఫోర్ట్ లేఖినిని (Beaufort Scale) కూడా ఉపయోగించారు.

*(వచ్చే సంచికలో యాత్రా లక్ష్యాల్ని చూద్దాం!)*

**– డా॥ లచ్చయ్య గాండ్ల,**
m : 9440116162
e : drglachaiah@gmail.com

DECCAN
దక్కన్
సామాజిక, సాంస్కృతిక ఛానల్
CHANNEL



# సిరిధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

### సిరి ధాన్యాలు (Millets) ఎందుకు తినాలి?
### ఇవి మన జీవితంలో ఆరోగ్యాన్ని, ఆనందాన్ని ఎలా నింపుతాయి?

ప్రఖ్యాత శాస్త్రవేత్త, ఆరోగ్య, ఆహార నిపుణులు డాక్టర్ ఖాదర్ అవిరామ కృషి ద్వారా, మన ముందు తరాలు ఆహారంగా తిన్న ఈ అద్భుత ఆహార ధాన్యాలు – 'సిరి ధాన్యాలు' తిరిగి వెలుగులోకి వచ్చాయి. ఈనాటి ఆధునిక రోగాల నివారణ, నిర్మూలనలో కూడా ఈ 'సిరిధాన్యాలు' ఎలా కీలక పాత్ర వహిస్తాయో డాక్టర్ ఖాదర్ ప్రపంచానికి చాటి చెప్తున్నారు. ఇది మనకూ, మన ముందు తరాల వారికీ, మన భూములకూ, మన వాతావరణానికి, మన ఆరోగ్యాలకూ ఒక వరం. ప్రపంచానికే మార్గదర్శక అద్భుత ఆహారంగా తిరిగి పరిచయం అవుతున్నాయి ఈ సిరి ధాన్యాలు.

సిరి ధాన్యాలు ఎందుకు తినాలి – అన్న విషయాన్ని శాస్త్రీయంగా, క్లుప్తంగా తెలుసుకుందాం. ఈ నాటి వరి గోధుమలలో ఎన్నో మార్పులు జరిగాయి. తరతరాల సంకరం తర్వాత వరి, గోధుమ పంటల్లో పీచు పదార్థం అంటే ఫైబర్ కూడా తక్కువయి పోయింది. ఎరువులూ, పురుగు మందులూ లేని వరి అన్నం, గోధుమలూ కరువయ్యాయి. వాటికి తోడు విష పూరితమైన కలుపు మందుల వాడకం కూడా పెరిగి పోయింది.

మన ఆహారంలో ఉన్న సహజ పీచు పదార్థమే (DIETARY ఫైబర్) మన ఆహారం నుండి రక్తంలోకి గ్లూకోజ్ విడుదల జరిగే ప్రక్రియను నియంత్రిస్తుంది. ఒకే సారిగా అధిక మొత్తంలో గ్లూకోజ్‌ను విడుదల చేయాలా, లేదా చిన్న మొత్తాలలో కొద్దిగంటల పాటు విడుదల చేయాలా అనేది ఆహారపు ధాన్యంలో ఇమిడి ఉన్న పీచు పదార్థమే నిర్ణయిస్తుంది.

ప్రస్తుతం వరి, గోధుమ ఆహార పదార్థాలలో పీచు పదార్థం. 0.25 శాతం – 05%కి తగ్గిపోయింది. అందుకే ఇవి తిన్న 15 నుండి 35 నిమిషాలలో గ్లూకోజ్‌గా (చక్కెరగా – అంటే జీర్ణమైన ఆహారానికి చివరి స్థితిగా) మారిపోయి, 100 గ్రాముల ఆహారం

# ధాన్యాల్లో పోషకాలు, పీచు పదార్థం ఎంత?

(100 గ్రాముల ధాన్యాల్లో పోషకాలు, పీచు పదార్థాలు)

(డాక్టర్ ఖాదర్ వలి సమాచారం మేరకు...)

| ధాన్యం | నియాసిన్ ఎం.జి. బి1 | రిబోఫ్లావిన్ ఎం.జి. బి2 | థయామిన్ ఎం.జి. బి1 | కెరోటిన్ మైక్రోగ్రామ్స్ | ఐరన్ ఎం.జి. | పీచు గ్రా. | సుగర్ గ్రా. | కాల్షియం గ్రా. | ఫాస్పరస్ గ్రా. | ప్రొటీన్ గ్రా. | ఖనిజాలు గ్రా. |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| **సిరిధాన్యాలు** (*Positive Grains*) | | | | | | | | | | | |
| కొర్రలు | 0.7 | 0.11 | 0.59 | 32 | 6.3 | 8.0 | 60.6 | 0.03 | 0.29 | 12.3 | 3.3 |
| ఊదలు | 1.5 | 0.08 | 0.31 | 0 | 2.9 | 9.8 | 65.5 | 0.02 | 0.28 | 6.2 | 4.4 |
| అరికలు | 2.0 | 0.09 | 0.33 | 0 | 2.9 | 9.0 | 65.6 | 0.04 | 0.24 | 6.2 | 2.6 |
| సామలు | 1.5 | 0.07 | 0.30 | 0 | 2.8 | 9.8 | 65.5 | 0.02 | 0.28 | 7.7 | 1.5 |
| అండుకొర్రలు | 18.5 | 0.027 | 3.2 | 0 | 0.6 | 12.5 | 69.7 | 0.01 | 0.47 | 11.5 | 4.2 |
| **తటస్థ ధాన్యాలు** (*Neutral Grains*) | | | | | | | | | | | |
| సజ్జలు | 2.3 | 0.25 | 0.33 | 132 | 8.0 | 1.2 | 67.1 | 0.05 | 0.35 | 11.6 | 2.3 |
| రాగులు | 1.1 | 0.19 | 0.42 | 42 | 5.4 | 3.6 | 72.7 | 0.33 | 0.27 | 7.1 | 2.7 |
| వొరిగలు | 2.3 | 0.18 | 0.20 | 0 | 5.9 | 2.2 | 68.9 | 0.01 | 0.33 | 12.5 | 1.9 |
| గ్రేట్ మిల్లెట్ | 1.8 | 0.13 | 0.37 | 47 | 4.1 | 1.3 | 72.4 | 0.03 | 0.28 | 10.4 | 1.6 |
| మొక్కజొన్న | 1.4 | 0.10 | 0.42 | 90 | 2.1 | 2.7 | 66.2 | 0.01 | 0.33 | 11.1 | - |
| **నష్టదాయక ధాన్యాలు** (*Negative Grains*) | | | | | | | | | | | |
| గోధుమలు | 5.0 | 0.17 | 0.35 | 64 | 5.3 | 1.2 | 76.2 | 0.05 | 0.32 | 11.8 | 1.5 |
| వరి బియ్యం | 1.2 | 0.06 | 0.06 | 0 | 1.0 | 0.2 | 79.0 | 0.01 | 0.11 | 6.9 | 0.6 |

తింటే 70 గ్రాముల గ్లూకోజ్ (చక్కెర)గా 'ఒక్కసారిగా' రక్తంలోకి వచ్చి చేరుతోంది. ఇలా రోజుకి మూడు, నాలుగు సార్లు జరిగితే? వీటికి తోడుగా స్వీట్లు తింటే..? బిస్కెట్‌లో, బర్గర్, పిజ్జాలో, మైదాతో చేసిన నాను రొట్టెలో కూడా తోడైతే? అధిక మొత్తాలలో గ్లూకోజు ఒకేసారిగా రక్తంలోకి చేరుకొని చేటు చేస్తుంది. కొవ్వు పెంచుతుంది. చక్కెర వ్యాధి ఉన్న వాళ్ళని కష్టపెడ్తుంది. అనేక రోగాలకూ దారి తీస్తుంది.

మైదాతో చేసిన పదార్థాలు మరీ ఘోరంగా 10 నిమిషాలలో గ్లూకోజ్‌గా మారి రక్తంలో కలుస్తాయి. మైదా తయారీలో వాడే రసాయనాలు కూడా మన క్లోమ గ్రంధికి ఎంతో హానికరం.

సాధారణంగా మన దేహంలోని రక్తం (మొత్తం 4 నుండి 5 లీటర్లే)లో ఉండే గ్లూకోజ్ 6 నుండి 7 గ్రాములే. ఆహారం తిన్న తరువాత అది జీర్ణమై, చివరగా గ్లూకోజ్‌గా మారి, రక్తంలోకి గ్లూకోజ్ రావటం దేహమంతా సరఫరా అవటం మామూలే. కానీ ఒక్కసారిగా 10నిమిషాల్లో లేదా 30-40 నిమిషాలలో అధిక మొత్తంలో రావటం ఎవరి ఆరోగ్యానికీ మంచిది కాదు. పెద్దలకూ, మధుమేహం ఉన్న వారికీ, ఇతర రోగగ్రస్తులకూ (మలబద్ధకం, ఫిట్స్ మొలలు, మూలశంక, ట్రైగ్లిసరైడ్స్, అధిక రక్తపీడనం అంటే బీపీ, మూత్రపిండాల రోగులు, హృద్రోగులు వగైరా అందరికీ) మరింత చేటు.

అందుకే పీచు తక్కువగా ఉన్న లేదా పీచు అసలు లేని మైదా వంటి వాటిని దూరం పెట్టాలి. సిరి ధాన్యాలు అలవాటు చేసుకోవాలి.



## రచయిత డాక్టర్ ఖాదర్ వలి గురించి



కడప జిల్లా ప్రొద్దుటూరులో జన్మించిన డాక్టర్ ఖాదర్ వలి సిరిధాన్యాల పునరుద్ధరణకు 20 ఏళ్ళుగా శ్రమిస్తున్నారు. మైసూరులో ఎమ్మెస్సీ (ఎడ్యుకేషన్) చదివిన తర్వాత బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్‌లో స్టెరాయిడ్స్‌పై పీహెచ్‌డి చేశారు. సహ విద్యార్థిని ఉషను ప్రేమించి పెళ్లాడారు. అమెరికా వెళ్లి బీవెర్టాన్ ఓరెగాన్‌లో పర్యావరణ శాస్త్రంపై పోస్ట్ డాక్టోరల్ ఫెలోగా ఉన్నారు. ఏజెంట్, ఆరెంజ్, డయాక్సిన్లు వంటి అత్యంత విషతుల్య రసాయనాలను నిర్వీర్యం చేయటంపై పరిశోధన చేశారు. ఆహారం వాణిజ్యీరించబడుతున్న నేపథ్యంలో తాను పరాయి దేశంలో ఉద్యోగం చేయటం కన్నా స్వదేశంలో ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేయటమే జీవితానికి అర్థవంతంగా ఉంటుందని భావించి 1997లో భారత్‌కు తిరిగి వచ్చి మైసూరులో స్థిరపడ్డారు. అంతరించిపోతున్న 5 రకాల చిరుధాన్యాల పునరుద్ధరణకు కృషి చేశారు. వీటిని వాడే క్రమంలో ప్రతి ఒక్క చిరుధాన్యానికి ఉన్న ఔషధ గుణాల వల్ల భయంకరమైన జబ్బులు సైత్యం తగ్గుతున్నాయని కనుగొన్నారు. అందుకే వీటికి సిరిధాన్యాలని పేరు పెట్టారు. వీటిని సహజ పద్ధతుల్లో సాగు చేయడానికి 'కాదు కృషి' అనే విధానాన్ని ఆవిష్కరించారు. తన వద్దకు వచ్చే రోగులకు సిరిధాన్యాలు, కషాయాలతోను... మరీ అవసరమైనప్పుడు హోమియో మందులతోనూ చికిత్స అందిస్తున్నారు. వరి బియ్యం, గోధుమలు, పాలు, మాంసాహారం, వేళా పాళాలేని ఆహార విహారాలు, జన్యుమార్పిడి పంటలు, రసాయనిక ఎరువులు, పురుగుమందులు, కలుపుమందులు పర్యావరణాన్ని, ఆహారాన్నీ విషతుల్యంగా మార్చి ప్రాణాంతక వ్యాధులు అత్యంత వేగంగా ప్రబలడానికి కారణభూతమవుతున్నాయని ఆయన భావిస్తున్నారు. మధుమేహం, అధిక రక్తపోటు, ఊబకాయం, మలబద్ధకం, పైల్స్, గ్రాంగ్రీను, ట్రైగ్లిజరైడ్స్, పీసీఓడీ, అతి తక్కువ వీర్యకణాలు, చర్మవ్యాధులు, మూత్రపిండాలు, థైరాయిడ్ సంబంధిత అనారోగ్యాలతోపాటు మెదడు సంబంధమైన, రక్త సంబంధమైన జబ్బులేవీ లేకుండా సంపూర్ణ ఆరోగ్యాన్ని సిరిధాన్యాలు అందిస్తాయని రుజువైందని తెలియజెబుతున్నారు. కర్ణాటకలో ప్రజలకు డాక్టర్ ఖాదర్ ఒక ఆరాధ్యదైవం. ఆయన వస్తున్నారంటే వేలాది మంది సభలకు తరలివస్తారు. ఆయన తారసపడటం గొప్ప అదృష్టం.

ఇవి 5 నుండి 7 గంటల పాటు కొద్ది కొద్దిగా చిన్న మొత్తాలలో గ్లూకోస్ రక్తంలోకి వదులుతుంటాయి.

కొర్ర బియ్యం, అరిక బియ్యం, ఊద బియ్యం, సామె బియ్యం, అండు కొర్ర బియ్యం 8 నుండి 12 శాతం పీచు పదార్థం (ఫైబర్) కలిగినవి. పూర్తిగా సేంద్రియమైనవి. ఈ ఐదూ 'పంచ రత్న సిరి ధాన్యాలుగా' 'పాలిష్ చేయబడనివి' మరింత శ్రేష్ఠమైనవి.

వీటితో అన్నం వండుకోవచ్చు, రొట్టెలు చేసుకోవచ్చు, ఉప్మా, పొంగల్, ఇడ్లీ, దోస, బిరియాని, బిసిబేళ్లబాత్ కూడా చేసుకోవచ్చు.

**సిరిధాన్యాల విశిష్టత:**

సిరిధాన్యాల గొప్పదనం అధికంగా ఫైబర్ కలిగి ఉండటం మాత్రమే అని అనుకోవద్దు. అసలు అధికం అనే మాట ఇక్కడ సరైనది కాదు. సమతుల్యంగా, ఆహారంలోనే ఇమిడి ఉన్న సహజమైన M ఫైబర్ కలిగి ఉండటం వాటి ప్రత్యేకత. మూడు పూటలా తిన్నప్పుడు, ఆ రోజుకు మనిషికి అవసరమైన 25-30 గ్రాముల ఫైబర్ (ప్రతీ మానవుడికి రోజుకు 38 గ్రాముల ఫైబర్ కావాలి) ఈ ధాన్యాల నుండే లభిస్తుంది. తక్కిన 10 గ్రాములూ కూరగాయల నుండి, ఆకుల కూరల నుండి పొందవచ్చు.



ఒక్కొక్క సిరిధాన్యమూ కొన్ని రకాల దేహావు అవసరాలనూ, ప్రత్యేకమైన రోగనిర్మూలన శక్తినీ కలిగి ఉన్నాయి.

వరి, గోధుమలలో పీచు పదార్థం / ఫైబర్ 0.2 నుండి 1.2 వరకూ ఉన్నప్పటికీ, అది ధాన్యపు పై పొరలలోనే ఉండబట్టి పాలిష్ చేస్తే పోతోంది. కానీ సిరిధాన్యాలతో పీచుపదార్థం లేదా ఫైబర్ ధాన్యపు కేంద్రం నుండి బయటి వరకూ, పిండిపదార్థంలో పొరలు పొరలుగా అంతర్లీనమై ఉండటం వల్ల మనకు ఆరోగ్యం చేకూర్చటంలో పూర్తి దోహదం చేస్తాయి. ఇది తెలుసుకుంటే మన ఆరోగ్యాలను కాపాడుకోవటంలో సులువు మనకు తెలిసినట్లే.

ఉదాహరణకి కొర్ర బియ్యం - సమతుల్యమైన ఆహారం. 8శాతం ఫైబర్‌తో పాటు, 12శాతం ప్రోటీను కూడా కలిగి ఉంది. గర్భిణీ స్త్రీలకూ సరైన ఆహారంగా సూచించవచ్చు. కడుపులో శిశువు పెరుగుతున్నప్పుడు సహజంగా స్త్రీలలో వచ్చే మలబద్ధకాన్ని కూడా పోగొట్టే సరైన ధాన్యమిది. పిల్లల్లో ఎక్కువ జ్వరం వచ్చినపుడు మూర్ఛలు వస్తాయి. అవి శాశ్వతంగా నిలుస్తూ ఉంటాయి కొన్నేళ్లు. వాటిని పోగొట్టగలిగే లక్షణం, నరాల సంబంధమైన weakness, convulsionsలకు సరైన ఆహారం కొర్రబియ్యం. కొన్ని రకాల చర్మ రోగాలను పారదోలేందుకు, నోటి క్యాన్సర్, ఊపిరి తిత్తుల క్యాన్సర్, ఉదర క్యాన్సర్ పార్కిన్సన్, రోగం, ఆస్త్మను (అరికెలతో పాటుగా) నివారించడంలో కూడా కొర్రబియ్యం దోహదపడుతుంది.

మీకు తెలుసా పాశ్చాత్య దేశాల్లో, వారి ఆహారంలో ఫైబర్ లేదని గ్రహించి, 2-3 ఫైబర్ టాబ్లెట్‌లను నీటిలో వేసుకుని సేవిస్తూ ఉంటారు. అది శాస్త్రీయమైనది కాదు, సహజంగా ఆహారంలోనే ఫైబర్ ఇమిడి ఉండటం మాత్రమే రక్తంలో గ్లూకోజు విడుదలని సమర్థవంతంగా నియంత్రించగలదు. ఇలాగే అరికలు బియ్యం - రక్త శుద్ధికీ, ఎముకల మజ్జ మరింత సమర్థవంతంగా పనిచేసేలా చూసేందుకూ, ఆస్తమా వ్యాధి, మూత్ర పిండ, ప్రోస్టేటు, రక్త క్యాన్సర్, ప్రేగుల, థైరాయిడ్, గొంతు, క్లోమ గ్రంధుల, కాలేయపు క్యాన్సర్లు తగ్గించుకోవడానికి, అధికంగా చక్కర వ్యాధి కలిగి కాలికి దెబ్బ తాకి, గాంగ్రీను వైపు వెళ్లిన వారికి కూడా అరికలు ఎంతో మేలు చేస్తాయి. డెంగ్యూ జ్వరం, టైఫాయిడ్ జ్వరం, వైరస్ జ్వరం వగైరాల తర్వాత నీరసించిన వారి రక్త శుద్ధి చేసి చైతన్య వంతుల్ని చేస్తాయి అరికలు.

సామె బియ్యం మగ, ఆడ వారి పునరుత్పత్తి మండలంలోని వ్యాధులు బాగు చేస్తాయి. ఆడవారిలో PCOd తగ్గించుకోవచ్చు. మగ వారిలో వీర్యకణాల సంఖ్యా పెరుగుతుంది. ఇవి కాక మానవుడి లింపు మండలపు శుద్ధికి, మెదడు, గొంతు, రక్త క్యాన్సర్, థైరాయిడ్, క్లోమ గ్రంధుల క్యాన్సర్లకూ కూడా సామెలు ఎంతో పనికి వస్తాయి.

ఊద బియ్యం థైరాయిడ్, క్లోమ గ్రంధులకు మంచివి. చక్కెర వ్యాధిని పారదోలుతాయి. కాలేయం మూత్రాశయం, గాల్ బ్లాండరు శుద్ధికి కూడా ఇవి పని చేస్తాయి. కామెర్లను తగ్గించడానికి, వచ్చి తగ్గాక కూడా కాలేయానికి పుష్టి చేకూరుస్తాయి. కాలేయపు, గర్భాశయపు క్యాన్సర్‌లను తగ్గించుకోవడానికి కూడా పనిచేస్తాయి.

అండు కొర్ర బియ్యం - జీర్ణ మండలంలోని కష్టాలను తీసివేస్తాయి. మొలలూ, భగన్దరం, మూల శంక, Fissures అల్సర్లు, మెదడు, రక్త, స్తనాల, ఎముకల, ఉదర, ప్రేగుల, చర్మ సంబంధమైన క్యాన్సర్లు మొదలైన కష్టాలను పోగొట్టడంలో తమ పాత్రను అద్భుతంగా పోషిస్తాయి.

**మధుమేహానికి బానిసలు కానక్కర లేదు : ఆరోగ్యాన్ని కాపాడుకోండి!**

నేడు భారతదేశంలో 7 నుండి 10 కోట్ల ప్రజలకు Diabetes -2 సోకింది. (కొందరు నిపుణులు దీనికి రెండింతల సంఖ్యను చెప్తారు. (ప్రీ Diabeteని కూడా చేర్చి) వీరంతా నెల నెల మందులకు ఎంత ఖర్చు పెడుతున్నారో ఊహించండి.

కాల క్రమేణా మందులు దాటి ఇన్సులిన్ ఇంజక్షన్ల వైపు, ఇంకా అది దాటి కిడ్నీ సంబంధ సర్జరీలకు లక్షల రూపాయల ఖర్చు చేయాల్సి వస్తుంది.

*(తరువాయి వచ్చే సంచికలో)*

*- ప్రఖ్యాత స్వతంత్ర శాస్త్రవేత్త, ఆరోగ్య, ఆహార నిపుణులు*
*డా॥ ఖాదర్ వలి రచించిన*
*'సిరిధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం' నుంచి*



# నిర్ణయం

గోడ గడియారం ఎనిమిది గంటలు కొట్టింది. శోభ మనసులో ఆందోళనగా ఉంది. ఆ రోజు లెక్కల పరీక్ష. ఇప్పటి వరకు రాసిన పరీక్షలు బాగానే రాసింది. ఇదే చివరి పరీక్ష. మళ్ళీ ఒకసారి ముఖ్యమైన లెక్కల సూత్రాలు చూస్తూంది. ఇంకా గంట మాత్రమే ఉంది. ఈసారి శోభ చాలా పట్టుదలతో చదివింది. క్లాసులో ఇప్పటి వరకు ఎప్పుడూ మొదటి ర్యాంకు రాలేదు. కనీసం మొదటి మూడు ర్యాంకులలో ఏదో ఒకటి తనకు రావాలి. అందుకే ఈ సంవత్సరం చాలా కష్టపడి చదివింది.

శోభ క్లాసు బయట నిల్చుని ఉంది. పిల్లలంతా పుస్తకాలు పట్టుకొని లెక్కలు చూస్తున్నారు. శోభ మనసులో ఎందుకో గుబులుగా ఉంది. అరచేతుల్లో చెమటలు పడుతున్నాయి. ముఖ్యమైన సూత్రాలు మరొకసారి గుర్తుకు తెచ్చుకొనేందుకు ప్రయత్నిస్తూంది. దూరంగా ఆఫీస్ రూం నుండి సుధాబిందు టీచర్ ప్రశ్నా పత్రాలు పట్టుకొని రావటం కనిపించింది. అందరూ క్లాసులోకి వెళ్ళారు. ఆమె క్లాసులోకి వచ్చీ రావటంతోటే 'బెస్టాఫ్‌లక్ మైడియర్ స్టూడెంట్స్' అంటూ నవ్వింది. గంట మోగింది. అందరూ పుస్తకాలు తలుపు దగ్గర పెట్టి వచ్చి వారి వారి స్థానాల్లో కూర్చున్నారు. గదంతా నిశ్శబ్దంగా ఉంది. లెక్కలు సులువుగా చేసే అనిత శోభ పక్కన కూర్చుంది. టీచర్ ప్రశ్నాపత్రాలు జవాబు వ్రాసే కాగితాలు అందరికీ ఇచ్చింది. శోభ ఆతృతగా పరీక్ష పత్రం చూసింది. అన్ని లెక్కలూ కష్టంగానే అనిపించాయి. కానీ లెక్కలన్నీ తను ఇంటి దగ్గర చూసుకున్నవే! అందరూ లెక్కలు చేయడంలో మునిగిపోయారు. హాలులో, సూది కిందపడినా వినిపించేటంత నిశ్శబ్దం. లెక్కలు రానివారు అటూ ఇటూ దిక్కులు చూస్తున్నారు. సమయం గడిచిపోతూ ఉంది. శోభ దాదాపు అన్ని లెక్కలు చేసింది. కాని ఆ లెక్కలన్నీ కరెక్టేనా అని అనుమానంగా ఉంది. ఇంకా ఇరవై నిముషాల టైముంది. మళ్ళీ ఒకసారి



చూద్దామనుకుంది. పక్కనే కూర్చున్న అనిత కూడా పేపర్ మళ్ళీ ఒకసారి చూసుకుంటుంది. 'అనిత జవాబులతో తన జవాబులు పోల్చి చూసుకొంటే...' అనే ఆలోచన వచ్చింది. కాని అంతలోనే..

"నీ పక్కన కూర్చున్న వాళ్లు నీ కంటే తెలివి తక్కువ వాళ్ళు అని గుర్తుంచుకోండి" అని టీచర్ చెప్పిన మాటలు గుర్తుకొచ్చాయి. శోభ ప్రతీసారి అనిత పేపర్ చూద్దామనుకొనే సరికి ఈ మాటలు గుర్తుకొస్తున్నాయి. అదే సమయంలో అనిత పేపర్ చూసుకోవడం అయిపోయింది. "అయ్యో!" అనుకుంది శోభ విచారిస్తూ. అనిత మళ్ళీ ఒకసారి తన పేపరు చదువుకొంటూంది. ఇదే సమయం అనుకొని శోభ టీచర్ మాటలు పక్కకు నెట్టి అనిత పేపర్ వైపు చూసింది. ఆమె ఆన్సర్‌లకు, తన ఆన్సర్‌లకు తేడా ఉంది. శోభకు ఒక్క క్షణం భయమేసింది. తన లెక్కలన్నీ తప్పుగా ఉన్నాయి అనుకుంది. తొందర తొందరగా తన ఆన్సర్లు కొట్టి వేసి అనితకు వచ్చిన ఆన్సర్లు వేసింది. కాని మనసులో ఏదో తెలియని అసంతృప్తి. సమయం అయిపోతోంది.

"ఇంక పది నిమిషాలే ఉంది" అని వినిపించాయి టీచర్ మాటలు. శోభ ఒక్క నిమిషం కళ్ళు మూసుకొంది. 'ఎందుకో తన లెక్కలు సరిగ్గానే ఉన్నాయనిపిస్తూంది. తను అంత కష్టపడి చదివింది. తనపై తనకు నమ్మకం ఏర్పడింది. ఇలా ఆలోచించిన శోభ అనిత పేపర్లో చూసి వేసిన ఆన్సర్లు కొట్టి వేసి తనకొచ్చిన ఆన్సర్లు మళ్ళీ వేసింది. ఒక విధమైన ఆత్మవిశ్వాసంతో నమ్మకంతో నిర్ణయం తీసుకొని గబుక్కున లేచి టీచర్‌కు పేపర్ ఇచ్చేసి బయటికి వచ్చేసింది.

పరీక్ష సమయం అయిపోయింది. పిల్లలంతా పరీక్ష గురించి చర్చిస్తూ బయటికి వస్తున్నారు. మళ్ళీ వారం తర్వాత ఫలితాలు ప్రకటిస్తారని చెప్పారు. పిల్లలంతా ఎవరి ఇళ్ళకు వాళ్ళు వెళ్ళిపోయారు.

ఏప్రిల్ 6వ తేదీ ఉదయమే పిల్లలంతా రంగు రంగుల దుస్తుల్లో వచ్చారు. వారి ముఖాల్లో మాత్రం భయం కొట్టొచ్చినట్లు కనిపిస్తూంది. సుధాబిందు టీచర్ ప్రోగ్రెస్ కార్డ్సు తీసుకొని రావటం గమనించి అందరూ క్లాసులోకి వెళ్ళి కూర్చున్నారు.

"గుడ్‌మార్నింగ్! ఏమిటీ, అందరూ అలా నిశ్శబ్దంగా కూర్చున్నారు?" అంది. మేం ఎవరం ఏమీ మాట్లాడలేదు. టీచర్ నవ్వుతూ –

"మీరంతా పదవ తరగతిలోకి ప్రమోట్ అయ్యారు" అంది. పిల్లలంతా ఒక్కసారిగా సంతోషంతో రిలాక్స్ అయినట్లు ఫీలయ్యారు. టీచర్ ఎవరెవరు ఎలా చదువులో అభివృద్ధి చెందారో క్లుప్తంగా చెప్పింది. అలాగే ఒకసారి ప్రోగ్రెస్ రిపోర్ట్సును చూసి –

"ఎప్పుడూ ఎవరైతే క్లాసు ఫస్ట్ వస్తున్నారో, ఈసారి వారు రాలేదు. కష్టపడి చదివిన వారే ఫస్ట్ వచ్చారు" అంది.

'ఎవరు? ఎవరు? క్లాసులో గుసగుసలు మొదలయ్యాయి.

'సరోజానా? విజయా..? సంతోషా..? అనితా..? అని తమలో తాము అనుకోసాగారు.

'సైలెన్స్' అంటూ టీచర్ చెప్పడం ప్రారంభించింది.

"ఈసారి శోభ క్లాస్ ఫస్ట్ వచ్చింది. శోభకు లెక్కల్లో నూటికి నూరు మార్కులు వచ్చాయి." అంది.

శోభ తన చెవులను తానే నమ్మలేకపోయింది. సంతోషంతో చెక్కిళ్ళు ఎర్రబడ్డాయి. క్లాసులో పిల్లలంతా చప్పట్లు కొడుతున్నారు. అందరివైపు చూసి తృప్తిగా నవ్వుతూ ప్రొగ్రెస్ రిపోర్ట్ తీసుకొనేందుకు లేచింది. తన ఆత్మవిశ్వాసం, తన సరియైన నిర్ణయమే తనకు ఫస్ట్‌క్లాస్ తెచ్చిందని శోభ అనుభవపూర్వకంగా తెలుసుకుంది.

(1991 మార్చి – బాలచెలిమి) ద

## పరిశోధకులకు శుభవార్త   దక్కన్ ల్యాండ్‌కు ISSN ఆమోదం

**దక్కన్ ల్యాండ్ మాసపత్రిక** ISSN (International Standard Serial Number) **ఆమోదం పొందినదని తెలియజేయడానికి సంతోషిస్తున్నాం. మా** ISSN **2581-3188. ప్రముఖ, ఔత్సాహిక, పరిశోధకులు తమ పరిశోధనాత్మక, విశ్లేషణాత్మక రచనలను ప్రచురింప జేసి వినియోగించుకోవడం ద్వారా ప్రాచుర్యం చేసుకోవడానికి ఈ సదవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరుతున్నాం.**

**రచయితలు తమ రచనలను పంపవలసిన చిరునామా :**
**"చంద్రం"** 3-6-712/2, St.No. 12, Himayatnagar,
Hyderabad - 500 029 Telangana.
**సంప్రదించవల్సిన ఆఫీస్ ఫోన్ : 9030626288**
E-mail: desk.deccan@gmail.com
website: www.deccanland.com

- ఎడిటర్

# దక్కన్ ల్యాండ్ ఎనిమిది సంవత్సరాల ప్రస్థానం...
















తెలంగాణ ఉద్యమ కాలంలో ఆవిర్భవించిన 'దక్కన్‌ల్యాండ్' మాసపత్రిక 2020 డిసెంబర్ సంచికతో 100 నెలలు పూర్తి చేసుకుంది. ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో తెలంగాణ భావజాలాన్ని వ్యాప్తిచేసి, పునర్నిర్మాణ అవసరాన్ని చాటి చెప్పేందుకు 'దక్కన్‌ల్యాండ్' కృషి చేసింది. ఇప్పటి వరకు వెలువడిన సంచికలను 12 నెలలకు ఒక సంపుటిగా (2012, 2013, 2014, 2015, 2016, 2017, 2018, 2019, 2020) రూపొందించి పాఠకుల కోరిక మేరకు అందిస్తున్నాం. భవిష్యత్తులో వచ్చే సంచికలను కూడా ఇదేవిధంగా తీసుకువస్తామని తెలియజేస్తున్నాం. ఆసక్తికలవారు ఒక్కో సంపుటిని రూ.400/-లకు పొందవచ్చు (పార్శిల్ ఛార్జీలు అదనం). 'ఐఎస్ఎస్ఎన్' ఆమోదం పొందిన 'దక్కన్‌ల్యాండ్' మాసపత్రిక పట్ల చూపుతున్న ఆదరణకు ధన్యవాదాలు.













**సంకలనాలు పొందేందుకు మా చిరునామా:**

ఎడిటర్, 'దక్కన్‌ల్యాండ్'
3-6-712/2, స్ట్రీట్ నెం.12,
హిమాయత్‌నగర్,
హైదరాబాదు-500029, తెలంగాణ
మొబైల్: 9030626288

Email: desk.deccan@gmail.com
Website: www.deccanland.com

**ఆన్‌లైన్ ద్వారా చెల్లింపుకోసం:**

NAME : DECCAN LAND
BANK : KOTAKMAHINDRABANK
ACCOUNT NO : 7111218829
IFSC CODE : KKBK0000555
BANK CODE : 000555
MICR CODE : 500485007

DECCAN LAND, Telugu Monthly Magazine Date of Publication 1st - October - 2021,
ISSN 2581-3188 Postal Dates: 28th & 29th Every Month

RNI Regn. No. APTEL/2012/46784
Postal Regn.No.HCD/1167/2021-2023






I go to Oxford (ogs)
to learn life!

ogs
JUNIORS
- grow naturally -

KNOWLEDGE IS POWER

Oxford
Grammar School

13TH STREET, HIMAYATNAGAR, HYD.

40 Years of meritorious performance

CBSE & SSC

RECONNECTING
CHILDREN WITH NATURE

Phone: 040-27636214, Mobile: 9959612345,
email: ogshyd@gmail.com
website: www.oxfordgrammarschool.com

Edited, printed, published and owned by Manikonda Vedakumar,
Printed at Deccan Press, 1-9-1126/B, Azamabad, Hyderabad-500020, Telangana,
Published at CHANDRAM, 3-6-712/2, St.No.11, Himayatnagar, Hyderabad-500029, Telangana, Editor Manikonda Vedakumar